# అంతిమ దైవగ్రంథములో

# అర్థాలు-అపార్థాలు

(Regd.No. : 459/2011)


రచయిత్రి

**షేక్ షమీరా** (33)

(ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యురాలు)

నెల్లూరు జిల్లా.



ప్రచురించిన వారు

**ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ**

అనంతపురము జిల్లా.

త్రైత శకము-37 ప్రథమ ముద్రణ : సం॥ 2015

ప్రతులు : 1000 వెల : **80/-**


www.thraithakam.org

# ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

## ప్రచురణలు

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.
2. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
3. ఖుర్ఆన్‌లో పవిత్ర వాక్యములు.
4. అంతిమ దైవగ్రంథములో అర్థాలు–అపార్థాలు.
5. షరియత్ – జ్ఞానమా.
6. ఖుదా – అల్లాహ్.
7. చంద్రుడు–నక్షత్రము.
8. రెక్కల గుఱ్ఱము.

## -: భాగస్వామ్య గ్రంథములు :-

1. పునర్జన్మ రహస్యము.
2. ప్రవక్తలు ఎవరు?
3. కర్మపత్రము.
4. సమాధి.
5. స్వర్గము–నరకము.
6. దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
7. మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు, ఒక బోధకుడు.
8. జీహాద్ అంటే యుద్ధమా?

## గ్రంథములు లభించు చిరునామా

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
కోదాడ, నల్గొండ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505768181

**షేక్ షఫీ** (Vice President, K.I.S.S)
నొలంబూర్, చెన్నై,
తమిళనాడు రాష్ట్రం.
Cell : 0944554354

www.thraithakam.org

KHUDA ISLAMIC SPIRITUAL SOCIETY
ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ
(Regd.No. : 459/2011)

# ముఖ్య ఉద్దేశ్యములు

1. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ధర్మములను సంరక్షించుట మరియు ప్రచారము చేయుట.

2. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవజ్ఞానమునకు భంగం కలుగకుండా హిందూ, క్రైస్తవములతో సమన్వయపరుచుట.

3. పవిత్ర ఖురాన్ గ్రంథములోని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త (సం) గారి గౌరవమునకు లోటు లేకుండా చూచుట.

4. పవిత్ర ఖురాన్ గ్రంథములోని వాక్యములకు దేవుని విధానంలోని భావమును విశదీకరించి చెప్పట.

5. పవిత్ర ఖురాన్ గ్రంథములోని పవిత్రతను ఇస్లామ్‌లో మరి ఏ గ్రంథములతో సరిపోల్చకుండా చూచుట.

6. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ప్రవక్తకుగానీ, అల్లాహ్‌కుగానీ ఆటంకమును కలుగజేయు అర్థముకాని వాక్యములకు ఎవరూ ఎదురాడని వివరమును తెలుపుట.

7 పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవవాక్యముల తర్వాతనే ముస్లీమ్‌లకు హదీసు గ్రంథములోని వాక్యముల ప్రాధాన్యతయని తెలుపుట.

www.thraithashakam.org

8. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ధర్మము దైవముది, జ్ఞానము ప్రవక్తది, ఆచరణ మనుషులది. అందువలన ఇస్లామ్ మానవులందరికీ ఆచరణ యోగ్యమైనదని తెలుపుట.

9. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ధర్మములు ప్రతి మనిషికీ సంబంధించినవనీ, హదీసు గ్రంథములోని వాక్యములు ముస్లీమ్‌లకు మాత్రమే సంబంధించినవనీ తెల్పుట.

10. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవధర్మములను ముస్లీమ్‌లు మొదట తెలియవలెననీ, తర్వాత హదీసు సాంప్రదాయములను తెలియవలెననీ తెల్పుట.

11. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవదూత యొక్క వాణిని ప్రవక్త శ్రీ ముహమ్మద్ గారు (సం) తెలియజేసినదనీ, ప్రవక్త పరమపదించిన తర్వాత 121, 145, 149, 168 సంవత్సరములకు వచ్చిన హదీసు గ్రంథములు ముస్లీమ్ పండితులు తెలియజేసినవనీ, అందువలన ఇస్లామ్‌లో మొదటిస్థానము పవిత్రఖురాన్ గ్రంథముదనీ తెల్పుట.

12. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవధర్మములను తెలిస్తే శాశ్వితమైన పరలోకమునకూ, హదీసు గ్రంథములోని సాంప్రదాయములను తెలిస్తే స్వర్గలోకమునకూ పోవుదురని తెల్పుట.

# భాషాభిమానులకు ఒక చేదు గోళీమాత్ర

ఒక మనిషి పుట్టింది మొదలు మరణించేవరకూ గడుపు కాలాన్ని అతని జీవితకాలం అంటారు. ఎవరి జీవితకాలములో అయినా సుఖాలు× దుఃఖాలు, లాభాలు×నష్టాలు, జయాలు×అపజయాలు, మంచి పనులు× చెడుపనులు, ప్రపంచ సంబంధమైన విధానము× దైవసంబంధమైన విధానముతో గడిచినా, అందులో భాష అనునది ఒక భాగమై ఉన్నది. పుట్టిన ప్రతి మానవుడు తన పుట్టుకతో అందరికంటే ముందు తనకు లభించిన జ్ఞానేంద్రియాలతో వాటికి సంబంధించిన తన్మాత్రలతో సంబంధపడతాడు. వాటిలోనిది శబ్దము ఒకటి. శబ్దము ద్వారా తర్వాత తల్లి, తండ్రి, ఇతర బంధువులు, మిత్రులు, శత్రువులు తెలియబడతారు. ఇది నాది, అది నాకు కావాలి అనే భావము మొదలవుతుంది. ఇంకొంచెము ముందుకు పోతే నేను ఏదైతే చేస్తున్నానో అదే సరియైనది. నాకు సంబంధించిన మతముగానీ, వేరే ఏదైనా విషయముగానీ, 'నాకు సంబంధించినవి అన్నీ గొప్పవే' అనే భావానికొస్తాడు. ఆ భావాలలో ఒక భాగమే భాష.

ఒకరికి తెలుగుభాష గొప్ప, మరొకరికి సంస్కృతభాష గొప్ప. ఒకరికి అరబ్బీ గొప్ప, దేశములో హిందీ, ఉర్దూ, పంజాబీ, మరాఠీ, గుజరాతీ, తమిళం, కన్నడము, మళయాళము ఇలా ఎన్నో భాషలున్నా, ఏ భాషలోని వారికి ఆ భాషే గొప్ప. మన దేశములో 1,652 భాషలు ఉన్నాయట. ప్రపంచములో 7వేలకు పైగా భాషలు ఉన్నాయని ఒక అంచనా. కానీ ఏ భాషలోనైనా వెతకాల్సింది భావము. భావమును తెలుపలేని భాష ఎందుకు? భాష అనేది మనస్సులోని భావాన్ని తెలియజేయాలి. అలా చేయకపోతే అది వట్టి సముద్రపు హోరులాగా (శబ్దములాగా) అర్థము లేని అరుపు అవుతుంది.

ఇప్పుడు అందరూ గొప్పగా భావించే ఈ భాష గురించి కొంచెము తెలుసుకొందాము. ఏ భాష అయినా పలుకడానికి ముందు ధ్వని అవసరము. ధ్వని అనే మాటకు చప్పుడు, శబ్దము అని అర్థము. భాష విషయములో మాత్రము ధ్వని అంటే నోటితో పలికేది అని అర్థము. “అ” అనేది ఒక ధ్వనిని తెలిపే గుర్తు, అంటే అక్షరము, భాషను మాట్లాడే సహజ శక్తి మనుషులందరికీ ఉండవచ్చును. “పూరియు మేయ నేర” ఈ శబ్దానికి అర్థము ఏమిటో తెలుసా? పూరి అంటే మనము తినే పూరీ కాదు. పశువులు మేసే పూరి అంటే ‘గడ్డి’. ఒక భాషలో ఒక పదార్థాన్ని తెలుపుటకు పెట్టుకున్న ధ్వని గుర్తు వేరొక భాషలో ఇంకొక పదార్థాన్ని సూచిస్తుంది. ఒక పదార్థానికి వేర్వేరు భాషలలో వేర్వేరు ధ్వనుల గుర్తులు ఒకే భావాన్ని తెలుపుతాయి.

ఉదాహరణకు తెలుగులో అగ్ని అనీ, ఉర్దూలో ఆగ్ అనీ, ఇంగ్లీష్‌లో ఫైర్ అనీ, అరబ్బీలో నార్ అనీ ఇలా ఒకే పదార్థాన్ని వేర్వేరు ధ్వనుల గుర్తులు, వేర్వేరు భాషలలో పలికినా ఒకే భావాన్ని సూచిస్తాయి. భాషలు వేరైనా భావము ఒక్కటే.

ఈ ధ్వనులు మనకు రెండు విధాలుగా ఉపయోగపడుతున్నాయి. 1) మనము గుర్తుపట్టడానికి వీలయ్యేది ధ్వని ఒకటి. 2) మనము భావము గ్రహించడానికి వాడే పదము ఒకటి. ఉదాహరణకు టపాసులు పేలినప్పుడు, గ్లాసు కిందపడినప్పుడు, పక్షుల కిలకిలలు, జంతువుల అరుపులూ ఇలా ఎన్నో శబ్దాలు మనము గుర్తుపట్టడానికి వీలయ్యే ధ్వనులు. అలాగే మామిడిపండు, రోజాపువ్వు, అమ్మా నాన్న ఇలాంటి ధ్వనులు మనము భావము గ్రహించడానికి వాడే శబ్దాలు, ఈ రెండు శబ్దాలు ఒకటికావు,

www.thraithashakam.org

ఇలా శబ్దాన్ని రెండు అర్థాల్లో వాడవచ్చు. ప్రతీ ధ్వనికీ లేదా ప్రతి శబ్దానికీ అర్థాలు ఉండవు. భావము గ్రహించడానికి వీలయ్యే ధ్వనులు అంటే మాటలన్నమాట.

నోటి భాషకు వ్రాత రూపముంటుంది. ఇంకా సైగల రూపములో కూడా ఉంటుంది. మాట్లాడే భాషను "వాక్‌రూప భాష" అనీ, వ్రాసే భాషను "లిఖితరూప భాష" అనీ, సైగల భాషను "సంకేతభాష" అనీ అంటాము. కాళ్ళతో, చేతులతో, కళ్ళతో మనము చేసే సైగలూ, మనము జ్ఞాపకము పెట్టుకోవడానికి వాడే గుర్తులు మొదలైనవి అన్నీ సంకేతాలే అవుతాయి. మన ఆలోచనలు కూడా భాషలోనే సాగుతాయి. ఉదాహరణకు ఇప్పుడు నువ్వు ఓ విషయమును గురించి చెప్పాలనుకున్నప్పుడు ముందు ఆలోచిస్తాము, అంటే ఆ ఆలోచన నువ్వు మాట్లాడే భాషలోనే ఉంటుంది. ఇంకా కలలో మెలకువలో ఉన్నప్పుడు నీవు మాట్లాడే భాషగానే ఉంటుంది. ఇంకా ఈ భాష వల్ల ఎన్నో ఉపయోగాలు కూడా ఉన్నవి. భాష వల్ల కథలు, కవిత్వాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, చరిత్రలు, ఇతిహాసాలు, శాస్త్రాలు ఒకటేమిటి అనేకమైన వాటిని భాష వలననే మనము పొందుతున్నాము.

ప్రాంతాలు, పరిసరాలు మొదలైన అంశాలనుబట్టి ఆయా వ్యక్తులు, ఆయా భాషలలో అలానే మాట్లాడుకుంటారు. కొన్ని వేల ఏళ్ళనుండి వాడుకలో ఉన్న భాషను "ప్రాచీనభాష" అంటాము. మనిషి మాట్లాడడము మొదలు పెట్టినప్పటినుండి భాషలు ఆవిర్భవించాయి. ఒకే భాష ఎప్పటికీ ఒకేలాగ ఉండదు. ఆయాకాలన్ని బట్టి మారుతుంది. భాష అనేది ఒక ప్రవాహములాంటిది. భాషా వ్యవహారము నిరంతరము మారుతూ

www.thiruthaka.org

ఉంటుంది. ఇతర భాషలలోని పదాలను కొన్నింటిని తీసుకుంటుంది. తన భాషలోనివాటిని కొన్నింటిని వదలివేస్తుంది. ఒక భాష ప్రభావము చుట్టు ప్రక్కల భాషల మీద పడుతూ ఉంటుంది.

కొన్ని భాషలవాళ్ళు వాళ్ళ భావాలను తెలుపడానికి కొన్ని గుర్తులు పెట్టుకున్నారు. ఆ గుర్తులను వాడగా వాడగా వ్రాతలో అక్షరాలు ఏర్పడ్డాయి. ఆ అక్షరాల గుర్తులతో వ్రాసే విధానాన్ని "లిపి" అంటారు. కొన్ని భాషల వాళ్ళు కొందరు వ్రాసుకోవడానికి ఆ విధముగా లిపిని తయారు చేసుకోలేదు. ఇతరుల లిపిని కొందరు వాడుకోనూలేదు. కాబట్టి కొన్ని భాషలకు లిపి లేదు. కొన్నిచోట్ల ఉన్న లిపి కూడా మారుతూ వచ్చింది. ఇప్పుడు అనేక భాషల లిపుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. లిపిని మొదట బంకమట్టి బిళ్ళలమీద, ఇటుకలమీద, చెట్లమీద, బండలమీద, భూర్జపత్రాల మీద, తాటాకులమీద, రాగి రేకులమీద, ఇసుక మీద వ్రాయటము అలవాటు చేసుకున్నారు. ఇప్పుడు ముద్రణాయంత్రము రావటమువల్ల, లిఖిత భాషకు మంచిదైంది. అనేక భాషల సాహిత్యాలను బ్రతికిస్తూ ఉంది. అనేక వైజ్ఞానిక, సాంస్కృతిక, చారిత్రక, సాంఘిక, శాస్త్రాల విషయాల సంపదను తరతరాలవాళ్ళు అందుకొని కాపాడుకోవడానికి వీలు కల్పించింది. మనిషి మనిషికి మధ్య పరస్పర భావాన్ని తెలుపడానికి, సంబంధాలు ఏర్పరచడానికి ఈ భాష దోహదపడుతుంది. ఈ భాషవల్ల పాటలు, పద్యాలు, గేయాలు బుర్రకథలు, పిట్టకథలు, కవిత్వాలు ఇలా ఎన్నో వింటుంటే మనస్సుకు సంతోషము కలుగుతుంది.

కానీ కొందరు ఈ భాషలను తమ భాష దైవభాష అనీ, తమ భాషలో దైవత్వము ఉన్నదని భావించి, ఇతర భాషలపై తక్కువ భావాన్ని

కలిగి ఉంటారు. తమది ఎక్కువ వాడుకలో ఉన్న భాషయనీ, తక్కువ వాడుకలో ఉన్న భాషలపై తక్కువ భావాన్ని కలిగి ఉండడము జరుగుతున్నది. కానీ ఏ భాషకైనా భావము ముఖ్యము. భావము తెలుపలేని భాష నీకు ఏమాత్రము ఉపయోగపడదు. ఉర్దూ మాత్రమే తెలిసినవాడిముందు తెలుగులో ఎంతో సాహిత్యముతో కూడిన కవితను చదివినా, అతనికి అర్థముకాదు. అదే అతని భాషలో ఒక సాధారణ వాక్యము చెప్పినా బాగా అర్థము చేసుకుంటాడు. భావము తెలుపలేని భాషలో ఎంతో గొప్ప సమాచారము అందించినా అది ఇతరులకు ఉపయోగపడదు.

ఇప్పుడు మూడు గ్రంథాలు **(భగవద్గీత, బైబిలు, ఖుర్ఆన్)** మనముందర గల మూడు భాషలలో దేవుడు తన ఇష్టముతో పంపినవే. ఇది దేవుని మాట. పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో 14వ సూరా 4వ ఆయత్‌నందు ఇలా కలదు.

**(14-4) "మేము ఏ ప్రవక్తను పంపినా, అతడు దైవ విషయాన్ని స్పష్టముగా విడమరచి చెప్పటానికి వీలుగా, తనజాతివారి భాషలో మాట్లాడే వారినే పంపాము. ఆ పైన అల్లాహ్ తాను కోరినవారికి అపమార్గము పట్టిస్తాడు. అట్లే తాను కోరినవారికి సన్మార్గమును చూపుతాడు. ఆయన సర్వాధిక్యుడు, వివేకవంతుడు"**

ఈ వాక్యములో భావానికి విలువ ఇచ్చాడుకానీ, భాషకు దేవుడు విలువ ఇవ్వలేదు. దైవజ్ఞానము అర్థమయ్యేదానికి మీకు వచ్చిన భాషలో బోధించే ప్రవక్తను పంపుతాను అన్నాడుగానీ, ప్రవక్త చెప్పిన భాషలోనే మీరు వినమనిగానీ, చదవమనిగానీ చెప్పలేదు కదా! తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషవచ్చు భక్తునికి ఆ భాషలోనికి ఖుర్ఆన్ గ్రంథమును అనువదించే

శక్తిని ప్రసాదించి, మనకు అర్థమయ్యే భాషలో ఖుర్ఆన్ ఇచ్చాడని ఎందుకు అనుకోకూడదు? అర్థము తెలియని అరబ్బీ భాషలోనే సర్వమానవులు చదవాలని ఎక్కడ చెప్పాడు? 26వ సూరా 195వ ఆయత్‌లో ఇలా ఉంది. **(26-195) "ఇది సుస్పష్టమైన అరబ్బీ భాషలో ఉంది"** ఇంకా 20వ సూరా 113వ ఆయత్‌లో...

**(20-113) "ఓ ప్రవక్తా! ఇదే విధంగా మేము దీనిని నీపై అరబ్బీ ఖుర్ఆన్‌గా అవతరింపజేశాము. ప్రజలు భయభక్తులు కలిగి ఉండ గలందులకు లేదా వారిలో ధర్మచింతన రేకెత్తేందుకు పలు విధాలుగా ఇందులో భయబోధ చేశాము."**

**39వ సూరా 28 ఆయత్‌లో...**

**(39-28) "ఈ ఖుర్ఆన్ అరబ్బీలో ఉంది. ఇందులో ఎలాంటి వక్రతా లేదు. (దీనిద్వారా) వారు బహుశా భయభక్తుల వైఖరిని అవలంబించవచ్చును."**

ఎంతో కష్టపడి అరబ్బీ భాషలోని అక్షరములను నేర్చుకొని అరబ్బీ అక్షరములతో ఖురాన్ చదివినవారున్నారు. అయితే వారికి అక్షరములు మాత్రము (లిపి మాత్రము) తెలిసి, భాషలోని పదముల అర్థములు తెలియక పోవడము వలన, ఖురాన్ గ్రంథము చదివినప్పటికీ అందులో ధర్మచింతన రేపే సమాచారము ఏముందో తెలియదు కదా! ఎందుకంటే తను చదువు తున్నదేదో తనకే తెలియదు. అదే అరబ్బీ భాష వచ్చినవాళ్ళు అర్థము చేసుకుంటూ చదువుతుంటారు. నీకు తెలిసిన భాషలో చదువుకుని అర్థము చేసుకుంటే దేవుడు మనకిచ్చిన సందేశము ఏమిటో అర్థమవుతుంది కదా!

అర్థము చేసుకోవడము ముఖ్యముగానీ చదువుకుంటూపోవడము ముఖ్యము కాదుకదా! ఎన్నో ఆయత్‌లలో ఇది అరబ్బీ భాషలో అవతరించిందని ఉంది. అయితే ఇది అరబ్బీ భాషలో ఎందుకు అవతరించింది అని అనుకుంటే ఈ ఆయత్‌లను చూడండి.

**41వ సూరా 43వ ఆయత్‌లో...**

**(41-43) "ఓ ప్రవక్తా! నీకు పూర్వము గతించిన ప్రవక్తలతో చెప్పబడినదే నీకూ చెప్పబడుతోంది. నిశ్చయముగా నీ ప్రభువు క్షమకలవాడు, వ్యథా భరితంగా శిక్షించేవాడు కూడా."**

**41వ సూరా 44వ ఆయత్‌లో...**

**(41-44) "ఒకవేళ మేము ఈ ఖుర్‌ఆన్ (గ్రంథము)ను అరబ్బీయేతర ఖుర్‌ఆన్‌గా చేసివుంటే, 'దీని వాక్యాలు స్పష్టంగా ఎందుకు వివరించబడలేదు? (ఇదేమిటయ్యా!) ఇదేమో అరబ్బీయేతర గ్రంథమూనూ, నువ్వేమో అరబ్బీ ప్రవక్తవా!' అని వారు చెప్పివుండేవారు. (ఓ ప్రవక్తా!) నువ్వు వారికి చెప్పేయి, ఇది విశ్వసించిన వారికోసము మార్గదర్శిని, ఆరోగ్యప్రదాయిని. కానీ విశ్వసించని వారి చెవులలో మాత్రము బరువు ఉంది, పైగా ఇది వారి పాలిట అంధత్వంగా పరిణమించింది. వారు బహుదూరపు చోటు నుండి పిలువబడే జనుల్లా ఉన్నారు."**

**అరబ్బీయేతర అంటే అరబ్బీకాని భాషలో అని అర్థము.**

**వివరణ :-** మేము గనుక ఈ ఖుర్‌ఆన్ గ్రంథాన్ని అరబ్బీ భాషలో కాకుండా వేరితర భాషల్లో అవతరింపజేసివుంటే, మా మాతృభాష (అయిన అరబ్బీ)

లో ఇది ఎందుకు రాలేదు? మేము అరబ్బులం కదా! అరబ్బీ కాని భాష గ్రంథాన్ని తెచ్చి మా మీద రుద్దుతావేమిటి? అని చెప్పి ఉండేవారు. అంటే ఏ గ్రంథమైనా ఏ ప్రాంతంలో అవతరించిందో ఆ ప్రాంతపు భాషలోనే అవతరించింది. ఎందుకంటే ఆ ప్రాంత ప్రజలకు అది అర్థము చేసుకోవడానికి సులభముగా ఉంటుందని, ఇంకో సురాలో చూడండి.

**18వ సూరా 54వ ఆయత్‌లో...**

**(18-54) "మేము ఈ ఖుర్‌ఆన్‌లో ప్రజల కోసము పలుపలు విధాలుగా ఉపమానాలన్నింటినీ వివరించాము. కానీ మానవుడు అందరికన్నా ఎక్కువ తగవులమారి"**

**వివరణ :-** మనిషికి సత్యమార్గాన్ని బోధపరచటానికి మేము ఈ ఖుర్‌ఆన్ గ్రంథములో విభిన్న పద్ధతులను అవలంబించాము. ఉపదేశము, జ్ఞాపకము, ఉపమానాలు, నిదర్శనాలు, సంఘటనలు, ప్రమాణాలు, సూచనలు, ఉదాహరణలు ఇలా మొదలైన విధానాలను అనుసరించాము, ఒకే విషయాన్ని పలురీతుల్లో విశదపరచాము. కానీ మానవుడు పేచీకి పెదబాబులాంటి వాడు. మాటిమాటికీ పిడివాదానికి దిగుతాడు. అందుచేత హితోపదేశము తొందరగా అతని బుర్రకెక్కదు. మూడు దైవ గ్రంథాలు మూడు వేర్వేరు భాషలలో ఆ ప్రాంతాలవాళ్ళు అర్థము చేసుకోవడానికి వాళ్ళు ఉపయోగించే భాషలలోనే అవతరించాయి. ఆ మూడు గ్రంథాలలో మనము భాషకన్నా, భావము అర్థము చేసుకోవడములో ప్రాముఖ్యతను ఇవ్వాలి. చెఱకు నుండి రసాన్ని ఆస్వాదించి పిప్పిని వదలునట్లు గ్రంథాల లోని భావాన్ని గ్రహించి భాషను వదలువారు పరిశుద్ధ పాఠకులు.

కొన్ని భాషలు కొన్ని ప్రాంతాలకు పరిమితమవుతాయి. అట్లే కొన్ని భాషలు రాష్ట్రాలకు, దేశాలకు పరిమితమవుతాయి. అలాగే ప్రపంచం మొత్తానికి ప్రాముఖ్యత పొందిన భాషలు ఉన్నాయి. అలాగని ప్రపంచము మొత్తము వాడుకలో ఉన్న భాషని దైవభాష అంటామా? అది దేవునికి ఇష్టమైంది కావున అది ప్రపంచవ్యాప్తంగా ప్రచారములో ఉంది అని అంటే అది తప్పు. ఎందుకంటే దేవుడు నువ్వు మాట్లాడే భాషను చూడడము లేదు. నువ్వు పొందే భావాన్ని బట్టి నీకు శిక్ష విధిస్తాడు. ఎవరి భాషలోని కవులు ఆ భాషను ఎంతో గొప్పగా పొగడడము జరిగినది. అదే విధముగా మనకు తెలిసిన తెలుగు భాషనూ పొగడడము జరిగింది. **"దేశభాషలందు తెలుగులెస్స", "తేనెలొలుకు తెలుగు మిన్న", "తెలుగుకు ఆణిముత్యాల్లాంటి గుండ్రని లిపి ఉన్నది"** అని కొందరు అంటారు. ఈ విధముగానే ప్రతి భాషనూ ఎవరికి వాళ్ళు పొగడడము జరిగినది. ఇంగ్లీష్ భాషలోని పాటను ఒక హిందీ తెలిసిన వ్యక్తి వింటే, 'ఇది ఏదో స్వరాలు సరిగ్గా పలకడం రాని అరుపులా ఉంది' అని అంటాడు. తన భాషలోని పాటను 'ఎంత మధురంగా ఉంది' అని అంటాడు. ఎందుకంటే ఇంగ్లీష్ భాష అతనికి అర్థము కాలేదు కనుక, అదే పాట ఒక ఇంగ్లీష్ వ్యక్తికి చాలా ఇంపుగా, వినసొంపుగా ఉంటుంది. అంతేకాని ఏ భాష గొప్పకాదు. మనకు అర్థము కావాలంటే ఒక చిన్న కథ చెప్పుకుందాము.

మనకు ప్రొద్దున్నే పలకరించే నేస్తము సూర్యుడు. సూర్యుడి కిరణాలతోనే భూమిపై వెలుగువస్తుంది. సూర్యుడే లేకపోతే సర్వజీవరాశుల జీవనము అస్తవ్యస్తము అవుతుంది. ఇలా చెప్పుకుంటూపోతే సూర్యుని గురించి ఎంతో వివరణ ఉంటుంది. మొత్తముమీద సూర్యుడు గొప్పవాడు అని అనుకుంటే, ఎంతటి వేడిని ప్రసరించే సూర్యకిరణాలను సైతము

www.thraithsakam.org

ఒక్కోసారి దట్టమైన మేఘము అడ్డుకొని భూమిని చల్లబరుస్తుంది. భగభగ మండే సూర్యుని కాంతి కిరణాలను అడ్డుకొన్న మేఘము సూర్యునికంటే గొప్పది అనుకుంటే, ఆ మేఘాన్ని సైతము నెట్టే గాలి గొప్పది కదా! సరే గాలి గొప్పది అనుకుంటే, ఆ గాలి ఎంతనెట్టినా పడని పర్వతము గొప్పది కదా! పర్వతము ఎంత పెద్దదయినా దాన్ని రంధ్రాలు రంధ్రాలుగా తోడివేసే ఎలుక గొప్పది కదా! ఇలా ఈ ప్రపంచములో ఒకదాన్ని మించినది ఒకటి ఎన్ని ఉన్నా, అన్నిటినీమించి అన్నిటికంటే పెద్ద 'దేవుడు' ఒక్కడే గొప్పవాడు (అల్లాహు అక్బర్).

'ఏ భాష గొప్ప' అని భాషా భేదాలు పెంచుకోవడముకంటే, 'దేవునిపట్ల మనలో ఎంత భావము పెంపొందించుకున్నాము' అని చూచుకోవడము మంచిది. ఖుర్ఆన్ అరబ్బీలో అవతరించింది కనుక, అది అరబ్బులకే అని అనుటకు అవకాశము లేకుండా 14వ సూరా 52వ ఆయత్‌లో ఇలా ఉంది.

**(14-52) "ఈ ఖుర్ఆన్ సమస్త మానవుల కొరకు ఒక సందేశము, తద్వారా వారిని హెచ్చరించటానికి, అల్లాహ్ ఒక్కడే ఆరాధ్యదైవమని వారు గ్రహించటానికి, ఇంకా విజ్ఞులు గ్రహించగలగటానికి (ఇది పంపబడింది)"**

**మరో సూరాలో 54వ సూరా 17వ ఆయత్...**

**(54-17) "నిశ్చయముగా మేము ఖుర్ఆన్‌ను అర్థము చేసుకోవటానికి, జ్ఞాపకము ఉంచుకోవటానికి సులభతరము చేశాము. మరి (దీనిద్వారా) హితబోధను గ్రహించేవారెవరైనా ఉన్నారా?"**

ఈ విధముగా ఉన్నాయి. సమస్త మానవులు అరబ్బీ నేర్చుకొని అరబ్బీ భాషలోనే అర్థము తెలుసుకుంటే, దేవుడు ఎవరో గ్రహిస్తారు అని ఏ సూరాలో అయినా, ఏ ఆయత్‌లో అయినా ఉందా? ఖుర్‌ఆన్ అరబ్బీలో అవతరించింది కాబట్టి, అరబ్బీలోనే చదవాలని ఏ ఆయత్‌లోనూ లేనప్పుడు, మీరు **ఖురాన్‌ని అరబ్బీలోనే చదవాలి అని ఎందుకు ఒకభాషకే దేవున్ని పరిమితి చేస్తున్నారు?** ఎందరో అరబ్బీ భాషను చాలా కష్టపడి ఒత్తులు, పొల్లులు పోకుండా చదవాలని తమ శాయశక్తులా కంఠస్థము చేయడానికే అంకితమవుతున్నారు, అయితే అనువాదాల్లో వచ్చిన ఖుర్‌ఆన్‌ను చదివి అందులోని భావమును అర్థము చేసుకోవడానికి ప్రయత్నించడములేదు. ఎన్నో ఆయత్‌లలో దేవుడు ఆలోచించండి, మీరు సులభముగా గ్రహించ డానికే మేము ఎన్నో ఉపమానాలు, నిదర్శనాలు, సంఘటనలు, ఉపదేశాలు ఇలా ఎన్నో రూపములలో మీకు చెప్పుతున్నాను అని చెప్పివుంటే, **భావాన్ని వదలి భాషను పట్టుకొని ఎందుకు ఊగులాడుతున్నారు?** వేరే భాష నేర్చుకోవాలి, చదవాలి అన్నది తప్పుకాదు, కానీ అర్థము చేసుకోవాలన్నదే ముఖ్యము, నేర్చుకుని చదివి అర్థము చేసుకుంటే మంచిది. అలా కాకుండా నేర్చుకొని కంఠస్థము చేసుకుంటూ కూర్చుంటే మన బ్రతుకులు కంఠస్థముతోనే ఖతము అయిపోతాయికానీ అర్థము చేసు కోవడములో కాదు. దాని భావము అర్థము చేసుకోకపోతే ఆచరించడము ఎలా? "ఖుర్‌ఆన్" అంటే పఠించడము అని అర్థము. పఠించమంటే ఆ భాష అర్థమయితే పఠించినా పర్వాలేదు. ఎందుకంటే చదువుతుంటే అది అర్థము అవుతూ ఉంటుంది. అది అరబ్బీ భాషను నేర్చినవాళ్ళకు దానిలోని భావము అర్థమవుతుంది. కానీ భాషలోని భావము అర్థముకాకుండా పఠిస్తూ కూర్చొంటే దేవుడు మనకు ఈ ఖురాన్ సందేశము నుంచి ఏం

చెబుతున్నాడు? అని అర్థముకాదు. అర్థము లేని పని వ్యర్థము, అర్థమైతేనే ఆచరించగలము. ఆచరిస్తేనే దేవున్ని చేరగలము. మూడు దైవగ్రంథాలు మూడు భాషలలో అవతరించడము ఆ భాషల యొక్క గొప్పదనము కాదు. అందరికంటే గొప్ప అయిన ఆ దేవుని సమాచారము తెలుపడము వల్ల ఆ భాషలకు గొప్పదనము సంతరించుకుంది. ఉదాహరణకు ముల్లున్న గులాబీ మొక్కకు గులాబీ పూయడము వల్ల ఆ మొక్కకు గొప్పదనము వచ్చింది. పువ్వే పూయకపోతే ఆ మొక్కకు ఎటువంటి గొప్పదనము లేదు.

ఇదే సమాచారము 62వ సూరాలో 5వ ఆయత్‌లో **(62-5) "తౌరాత్ గ్రంథము ప్రకారము ఆచరించాలని ఆదేశించబడినప్పటికీ, దానికి అనుగుణముగా ఆచరించనివారి ఉపమానము ఎన్నో గ్రంథాలు (వీపుపై) మోపబడిన గాడిదలాంటిది. అల్లాహ్ వాక్యాలను ధిక్కరించిన వారి దృష్టాంతము చాలా చెడ్డది. దుర్మార్గజనులకు అల్లాహ్ సన్మార్గము చూపడు."** ఆచరణ లోపించిన యూదులను ఇక్కడ పుస్తకాలు మోసే గాడిదతో పోల్చడము జరిగింది. తన వీపుపై మోయబడిన పుస్తకాలలో ఏం ఉందో గాడిదకు తెలియదు. చివరకు తాను మోస్తున్నది పుస్తకాలో, చెత్తా చెదారమో కూడా దానికి తెలియదు. ఈ యూదుల వ్యవహారము కూడా అలాగే ఉంది. వారు "తౌరాత్ గ్రంథాన్నైతే మోస్తూ ఉన్నారు. ఆ గ్రంథాన్ని తాము చదివినట్లు, కంఠస్థము చేసుకున్నట్లు కూడా లోకానికి నమ్మబలుకుతారు. కానీ దాన్ని అర్థము చేసుకోవడముగానీ, దానికను గుణంగా ఆచరించడము గానీ చేయరు" అని ఉంది. ఈ ఉపమానము యూదులకు కదా! ముస్లీమ్‌లకు ఎలా వర్తిస్తుంది? అని అంటే దేవుడు

పంపిన మూడు గ్రంథాలలో సర్వ మానవులకు అనివుంటే నీవు మానవునివే కదా! నీకు ఎలా వర్తించదు?

ఇదే విధముగా ఖురాన్‌ని రోజూ పఠిస్తారు. నమాజ్ చదువుతారు కానీ ఇతర దర్గాలకూ అన్యదేవతారాధన చేస్తారు. ఎందుకంటే తను పఠిస్తున్నదేదో అర్థము అతనికే తెలియదు. జకాత్ చెల్లిస్తారు కానీ ధర్మాచరణ లేదు. అసలు ధర్మము అంటే ఏమిటో తెలిస్తే కదా ఆచరించగలరు. ఆచరించాలంటే తను రోజూ పఠించేదేదో ముందు అర్థము కావాలి కదా! మతాలు ఎన్నయినా దేవుడు ఒక్కడే. అదే విధముగా భాషలు ఎన్నయినా భావము ఒక్కటే. భావము ఒక్కటే అయినా భాషలు అనేకము. ప్రతి ఒక్కరూ భాషాభిమానాన్ని వదలి, భావాభిమానాన్ని కలిగి ఉండాలి. భాషకు మూలమైన శబ్దము పుట్టడానికి కంఠంలో తగు రీతిలో అవయవాలను ఏర్పరిచిన వాడు దేవుడే. ఒక్కో భాషకు ఒక్కొక్క రకమైన కంఠము లేదుకదా! ఎన్ని రకాల భాషలను పలికించినా కంఠము ఒక్కటే. కంఠములో స్వరము పుట్టడానికి కావలసిన శక్తి దేవునిదే. దేవునికి తెలియకుండా ఏ భాష పుట్టలేదు. అన్ని భాషలలోనూ ధ్వనులను పుట్టించిన వాడు దేవుడే. అన్ని భాషలను కంఠస్వరము నుండి పలికించినవాడు దేవుడే. దేవునికి తెలియని, దేవునికి రాని భాషంటూ ఏదీలేదు, అన్ని భాషలు దేవునివే. ఈ మాటను దేవుడు పవిత్ర ఖుర్ఆన్‌లో చెప్పించాడు.

**50వ సూరా 16వ ఆయత్‌లో...**

**(50-16) "మేమే మానవున్ని సృష్టించాము మరియు అతని మనస్సులో మెదిలే ఊహలను కూడా మేము ఎరుగుదుము. మరియు మేము అతని కంఠరక్తనాళముకంటే కూడా అతి దగ్గరగా ఉన్నాము."**

**30వ సూరా 22వ ఆయత్‌లో...**

**(30-22) "భూమ్యాకాశాల సృష్టి, మీ భాషల్లో, రంగుల్లో ఉన్న వైవిధ్యము కూడా ఆయన (శక్తి) సూచనలలోనివే, జ్ఞాన సంపన్నుల కోసము ఇందులో పలు సూచనలున్నాయి."**

దేవునికి భాషా ప్రియులకన్నా భావప్రియులే మిన్న. ఖుర్‌ఆన్ గ్రంథము అరబ్బులపై అవతరించింది కాబట్టి దేవుడు అరబ్బీ భాషలోనే చెప్పించాడు. అంతేకాని అది దైవభాషకాదు, ఎందుకంటే ఆ రోజుల్లో ఖురాన్‌ని విశ్వసించనివారు, మిగతా విశ్వాసులు ఖుర్‌ఆన్ గ్రంథమును పఠిస్తుంటే ఎంతో ఇంపుగా వినేవారు. దాని శైలికి మంత్రముగ్ధులు అయ్యేవారు. కానీ దానిని విశ్వసించేవారు కాదు. ఎందుకంటే వాళ్ళు భాషా ప్రియులు మాత్రమే, భావ ప్రియులు కాదు. ఒక మతములో కుల, వర్గ, వర్ణ, తెగలు ఉన్నట్లే ఒక భాషను తెలిపే అక్షరాలలో జాతి, వర్గ, తెగలు ఉన్నవి. మతాలు ఎన్ని అయినా దేవుడు ఒక్కడే. భాషలో స్వరాలు ఎన్నయినా తెలిపేవి భావాలనే, భావాలు ఎన్ని అయినా గ్రహించే బుద్ధి ఒక్కటే.

సర్వమానవులకు బుద్ధిని ప్రసాదించిన దేవుడు ఒక్కడే. ఇది దేవుని మాట. 14వ సూరా 52వ ఆయత్‌లో...

**(14-52) "సర్వమానవులకు ఇదొక సందేశము. వారిని హెచ్చరించాలనీ, యథార్థముగా కేవలము దేవుడు ఒక్కడే అని వారు తెలుసుకోవాలనీ, బుద్ధి ఉన్నవారు గ్రహించాలనీ ఇది పంపబడినది."**

సర్వమానవులకు సంబంధించిన గ్రంథాన్ని ఏ భాషలోనైనా భావము గ్రహించవచ్చు. అరబ్బీ భాష వచ్చివుంటే తప్ప, అరబ్బీ భాషను

కంఠస్థము చేయాల్సిన అవసరములేదు. ఎందుకంటే దేవుడు ఎన్నో ఆయత్‌లలో భావము జాగ్రత్తగా గ్రహించండి అని హెచ్చరికలు చేశాడేగానీ, భాషను జాగ్రత్తగా కంఠస్థము చేయండి, మీకు మోక్షము ప్రసాదిస్తాను అని ఎక్కడా చెప్పలేదు. భావాన్ని ముఖ్యంగా తీసుకుని భాషను కించపరచాలన్న ఉద్దేశ్యము ఏమాత్రము కాదు. భాషలో మంచి, చెడులు ఉండవు, భావాలలోనే మంచి, చెడులు ఉంటాయి. భాషను ఎవ్వరైనా నేర్చుకొని చదువగలరు, భావము అర్థము చేసుకోవడములోనే చాలా జాగ్రత్త వహించాలి. ఎందుకంటే ఈ భావాలలోని తేడాలతోనే ముస్లీమ్‌లలో 72 తెగలు ఇప్పటికే తయారైనవి. భాషా భేదమువల్ల ఏ తెగ ఇస్లామ్ సమాజములో తయారు కాలేదు. దేవుడు ఇచ్చిన మూడు గ్రంథాలలోని ఒక గ్రంథము గురించే ఇప్పుడు మనము చర్చించుకుంటున్నాము.

అంతేకాకుండా అరబ్బులు పూర్వపు చారిత్రక సంఘటనలను కూడా పద్యరూపంలో కంఠస్థము చేసి వారి మనస్సులలో భద్రపరచుకునే వారు. అరబ్బులు వ్రాత పూర్వకంగా ఏ చరిత్రనూ భద్రపరచలేదు. ఖుర్‌ఆన్ గ్రంథమే అరబ్బుల యొక్క తొలి పుస్తకము. వాళ్ళకు కంఠస్థము చేసే అలవాటు ఉండబట్టి ఖుర్‌ఆన్ గ్రంథమును కూడా బాగా కంఠస్థము చేసేవారు. ఎందుకంటే అది చదువుతుంటే వాళ్ళకు బాగా అర్థము అవుతుండేది. ఎందుకంటే అది వారి భాషే కావున. అరబ్బులకు భాషాభిమానము చాలా ఎక్కువ, కానీ భావాన్ని గ్రహించినవాడికే దేవుని సందేశము అర్థము అవుతుంది. ఆ రోజులలో అరబ్బీ భాష వచ్చిన అరబ్బులు కూడా చాలామంది ఖుర్‌ఆన్‌ని విశ్వసించలేదు. ఎందుకంటే వాళ్ళు భావాన్ని సరిగ్గా అర్థము చేసుకోలేదు కాబట్టి. అరబ్బుల చరిత్ర గురించి తెలిసి ఉంటే ఇటువంటి భాషాభేద సందేహాలు మనకు రావు. భాషకూ భావానికీ కొన్ని తేడాలను చూడండి.

| భాష | భావం |
|---|---|
| 1) భాషను జ్ఞాని అయినా అజ్ఞాని అయినా నేర్చుకొనగలడు. | 1. దేవున్ని సరైన భావంగల జ్ఞాని మాత్రమే తెలుసుకొనగలడు. |
| 2) భాష ఒకడిని పండితుని చేస్తుంది. | 2. భావం ఒకడిని భక్తున్ని చేస్తుంది. |
| 3) భాషలో పాండిత్యము సంపాదించిన పండితుడు డబ్బును సంపాదించవచ్చు. | 3. సరైన భావం గ్రహించినవాడు మోక్షానికి అర్హుడవుతాడు. |
| 4) భాష స్థూలమైనది. | 4. భావం సూక్ష్మమైనది. |
| 5) దేవుడు స్థూలమైనవాడు కాదు. | 5. దేవుడు సూక్ష్మమైనవాడు. (తెలియనివాడు) |
| 6) భాషలో మంచి, చెడు ఉండవు. | 6) భావాలలో మంచి చెడులుంటాయి. |
| 7) భాషా పాండిత్యము నీకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెడుతుంది. | 7. భావం నిన్ను నువ్వు పరలోకాధిపతియైన దేవునికి సమర్పించుకునే విధముగా మలుచుతుంది. |
| 8) భాష చేత దేవుడు నీకు తెలియబడడు. | 8) భాషకందనివాడిని (దేవున్ని) భావంతో గ్రహించవచ్చు. |
| 9) సంస్కారవంతుడైనా, సంస్కారహీనుడైనా భాషను నేర్చుకొనగలడు. | 9. సంస్కారవంతుడే సరైన భావాన్ని పొందగలడు. |

ఖుర్‌ఆన్ గ్రంథము సర్వమానవాళికోసం అవతరించినది, కేవలము

www.thraithashakam.org

విద్వాంసులకోసము కాదు. ఖురాన్‌ని ప్రతిరోజు అర్థమయ్యే భాషలో చదువుదాం, అర్థము చేసుకొందాము, ఆచరిద్దాము. ఖుర్ఆన్‌లో దైవ సందేశము ఏమిటో తెలుసుకుందాము.

# ధర్మము అంటే ఏమిటి?

మనము ఈ జీవితములో ఎప్పుడో ఒకప్పుడు "ధర్మం" అనే పదం వినిఉంటాము. దైవధర్మమనీ, ప్రకృతి ధర్మమనీ, మతధర్మమనీ అంటూ వుంటాము. అయితే అసలు ధర్మం అంటే ఏమిటి? దాని యొక్క విలువ ఏమిటి? అది ఎందుకు పనికి వస్తుంది? దానివల్ల లాభమేమిటి? అని ఒక్క నిమిషం కూడా ఎవ్వరూ ఆలోచించడం లేదు. ప్రతి మనిషి ప్రొద్దున లేచినది మొదలు రాత్రి నిద్రపోయేవరకు తన జీవిత తాపత్రయం తోనే గడుపుతున్నాడు. కానీ ధర్మం గురించి తెలుసుకోవాలంటే చాలా సులభంగా తలచి, తాను ఏ మతంలో ఉన్నాడో ఆ మత పెద్దలను అడిగి మతధర్మం గురించి, దైవధర్మం గురించి, ప్రకృతి పరిశోధకులను అడిగి ప్రకృతి గురించి తెలుసుకొనవచ్చు అని అనుకుంటున్నాడు. మనం పుట్టినప్పటినుండి ఈ ప్రకృతిలోనే జీవనాన్ని సాగిస్తున్నాం. కనుక ఎంతోకొంత నేర్చుకొనకనే సహజంగానే ప్రకృతి గురించి తెలుస్తుంది. కాని దేవుడు ఎవరి కంటికీ కనపడడు. కావున అడిగి తెలుసుకొనవలెను. దేవుని గురించి తెలియాలంటే ముందు దేవుని ధర్మం ఏదో తెలియవలెను. దేవుని ధర్మం తెలియాలంటే ఎవరిని అడుగవలెను? ఒక్కొక్కరు ఒక్కో విధంగా తమ భావాలకు తగ్గ అర్థాలను చెప్పుకుంటూ పోతున్నారు. ఇంతకీ ఈ ధర్మం ఏ రూపంలో ఉంటుంది? ఈ ధర్మానికి మనకు ఏమిటి సంబంధం? ఈ ధర్మం గురించి

తెలుసుకోకపోతే నోట్లోకి ముద్ద దిగదా! ఈ ధర్మానికి దేవునికి ఏమిటి ముడి? ఈ ధర్మం గురించి తెలుసుకోకపోతే మనం బ్రతకలేమా? ఈ ధర్మం లేకపోతే మనుగడ ముందుకు సాగదా? దేవుని ధర్మాలు ఎవరికి అవసరం? "మాకు పగటి మాటలు పనికి చేటు, రాత్రి మాటలు నిద్రకు చేటు. కష్టపడితే కానీ నోట్లోకి ఐదువేళ్ళు పోవు. ఇలాంటి పరిస్థితిలో ధర్మం అనే పదం యొక్క వివరణ మాకు ఏమి అవసరం? ఏ పనిపాట లేనివాళ్ళు కూర్చొని చదివి మాలాంటి వారికి ఒక్క రూపాయికూడా ఖర్చుకాకుండా చెప్తారు కదా! మనకు పనులు లేనప్పుడు కొంచెము సమయము కేటాయిస్తే చాలు కదా!" అని కొందరు భావిస్తూ ఉంటారు. మనుషులలో పేదవాడు మొదలుకొని ధనికుడు వరకూ, పండితుడు మొదలుకొని పామరునివరకూ, అజ్ఞానిని మొదలుకొని బాబాల వరకూ, అనేక రకముల మనుషులు భూమిమీద కలరు. భూమిమీద గల ఇన్ని రకముల మనుషులలో ధర్మములను తెలిసినవారు, ఎందరున్నారని ప్రశ్నించు కొని చూచినట్లయితే, సాధారణ మనుషులు "మాకు ధర్మము అంటే ఏమిటో తెలియదు" అని ఒప్పుకొనినా, పండితులు, బాబాలు మొదలగువారు మాకు ధర్మము తెలియును, ధర్మముప్రకారమే ప్రవర్తించుచున్నామని చెప్పుచున్నారు. వారు చెప్పుమాట నిజమేనని మనము ఒప్పుకొనినా, దేవుడు మాత్రము ఒప్పుకోడు. ఎందుకనగా! మన లెక్కలో చెప్పబడిన ధర్మమువేరు, దేవుని లెక్కలో చెప్పబడిన ధర్మము వేరు. వారికి తోచినదే ధర్మమనుకొనుట వలన, మేము ధర్మము తెలిసిన వారము అని ధీమాలో ఉన్నారు. మనుషులు ఎవరికి తోచినది వారు ధర్మమనుకోవడము వలన, మనుషుల లెక్కలో ధర్మము శాస్త్రబద్ధముగా లేకుండాపోయి ఊహాజనితమైపోయింది. ఏ విధముగా అంటే...

www.thraithashakam.org

1) ఒక కూలివాడు :- తన యజమాని ఏదైనా పని చెప్పినప్పుడు చెప్పిన పనిని తను సోమరితనాన్ని ప్రదర్శించకుండా ఇచ్చిన ప్రతిఫలానికి తగ్గ కష్టము చేయడమే తను ధర్మాన్ని నిర్వర్తిస్తున్నట్టు అని అంటాడు.

2) ఒక కొడుకు :- తనను పుట్టించి, పెంచి, పోషించిన తల్లిదండ్రులకు ముసలితనంలో అండగా ఉండడమే తను ధర్మాన్ని నిర్వర్తిస్తున్నట్టు అని అంటాడు.

3) ఒక భర్త :- నా భార్య, పిల్లలను పోషించడమే నా ధర్మము అంటాడు.

4) ఒక భార్య :- తన భర్త చెప్పినట్టు నడుచుకోవడమే నా ధర్మము అంటుంది.

5) ఒక ధనికుడు :- తను తన దగ్గరున్న సంపాదనలో కొంచెము ఇతరులకు దానము చేస్తే ధర్మము చేసినట్టు అంటాడు.

6) ఒక బిచ్చగాడు :- తను డబ్బులను అడుక్కోవడాన్ని ధర్మము చేయండమ్మా అని అడుక్కోవడమే ధర్మం అంటాడు.

7) ఒక వ్యాపారి :- తన దగ్గరికి కొనడానికి వచ్చిన వస్తువులను సరైన తూకంలో తూచి ఇవ్వడాన్ని ధర్మముగా తూస్తున్నాను అని అంటాడు.

8) ఒక పెద్దాయన :- ఇతరులు ఏ పని చేస్తే మనకు బాధ కలుగుతుందో, ఆ పనిని మనము ఇతరుల విషయములో చేయకూడదు అదే ధర్మము అంటాడు.

9) ఒక ఊరి పెద్ద :- ఎవరి మధ్యనైనా తగాదా, గొడవలు, మనస్పర్థలు వస్తే వాళ్ళకి తన మన భేదము లేకుండా న్యాయము చెప్పడమే ధర్మము చెప్పినట్టు అని అంటాడు. అడిగేవారు 'న్యాయం చెప్పండి' అని అడగక 'ధర్మము చెప్పండి' అని అంటారు.

10) ఒక మతపెద్ద :- తమ మతములో ఉన్న ఆచారాలు, సాంప్రదాయముల మీద నడవడమే మన మత ధర్మము అంటాడు.

ఇదే విషయము గురించి ఒక గురువును, అడిగితే ఇలా జవాబు చెప్పడము జరిగింది.

## 1) ధర్మము అంటే ఏమిటి?

1. ఒక పదార్థము యొక్క స్వభావమును తెల్పునది దాని ధర్మమగును.
2. అది ఆ పదార్థమునకు సహజముగా వచ్చి ఉండవలెను.
3. ఒక పదార్థములో శాశ్వతముగా మారకుండా వుండు స్వభావమును ధర్మము అంటాము.
4. ఒక వస్తువు లేక పదార్థములో శాసనముగా శాశ్వతముగా ఉండు స్వభావమును ధర్మము అనవచ్చు. అయితే ఆ ధర్మము తన జాతి మొత్తము నకు వర్తించునదై ఉండును.

వేరువేరు పదార్థములకు వేరువేరు ధర్మములుండును. ఒక పదార్థమును చూచిన తర్వాత దాని ధర్మమును తెలుసుకోవచ్చును. ఒకమారు ఒక పదార్థమునకున్న ధర్మమును తెలిసిన తర్వాత దాని ధర్మమును గుర్తుపెట్టుకొని, ఎంతకాలము తర్వాతనైనా దాని ధర్మము ప్రకారము ఆ పదార్థమును గుర్తుపట్టవచ్చును. ఒకమారు ఒక వస్తువు ధర్మము తెలియనిదే, తర్వాత ఆ వస్తువును గుర్తుపట్టే దానికి వీలుండదు. ఒక వస్తువు లేక పదార్థములో శాసనముగా శాశ్వతముగా సహజముగా ఉండు స్వభావము ధర్మము అయినప్పుడు అటువంటి ధర్మము శాస్త్రబద్ధమైన దని కూడా చెప్పవచ్చును. ఒక వస్తువులోని ధర్మము ఎప్పటికీ మారనిదై

ఇలాగే ఉండునని శాసన రూపముగా ఉండుట వలన దానిని శాస్త్రీయత కల్గినదని చెప్పవచ్చును, ధర్మము ఎప్పటికీ మారునది కాదు. మారిన దానిని ధర్మము అనకుండా అధర్మము అనాలి. దేనినైనా ధర్మముకాని దానిని అధర్మము అంటాము. ఒక్కొక్క పదార్థమునకు ఒక్కొక్క ధర్మముండినప్పుడు విశ్వములోని అన్నిటికీ వాటివాటి ధర్మములు వేరువేరుగా ఉన్నాయని తెలియుచున్నది. ఈ పద్ధతి ప్రకారము కనిపించు పదార్థములకు గానీ, వస్తువులకుగానీ, శరీరములకుగానీ అన్నిటికీ అన్ని ధర్మములున్నాయి. అట్లే కనిపించని వాటికి కూడా ధర్మములున్నవి. కనిపించే జీవరాసులూ, పదార్థములూ ఉన్నట్లే, విశ్వములో కనిపించనివి కోట్లాది కోట్లు ఉన్నాయి. కనిపించేవన్నీ మనకు తెలియకున్నా అన్నిటినీ లేవని చెప్పుటకు వీలులేదు. అలాగే కనిపించని వాటిలో అన్నిటికంటే పెద్ద (బ్రహ్మ) దేవుడు ఒక్కడు మాత్రమే. అందరికీ అన్నిటికీ ఉన్నట్లే దేవునికి కూడా ధర్మము కలదు.

అందరికీ కనిపించే నిమ్మపండుకు ఒక ధర్మమున్నది. అలాగే చింతపండుకు ఒక ధర్మమున్నది. వాటికున్న, శాశ్విత శాసన స్వభావమును ధర్మము అంటామని చెప్పుకున్నాము కదా! దానిప్రకారము నిమ్మపండుకు పుల్లగా ఉండడము ధర్మము. అలాగే చింతపండుకు కూడా పుల్లగా ఉండడమే ధర్మము. రెండూ పండ్లే అయినా, చింతపండుకు, నిమ్మపండుకు పులుపే ధర్మమైనా, నిమ్మపండు, చింతపండు కొద్దిపాటి తేడాతో వేరువేరు ధర్మములు కలిగివున్నవి.. అందువల్ల వాటి రుచులు కూడా కొద్దిపాటి తేడాతో వేరు, వేరుగా ఉన్నవి. నిమ్మపండుకు పులుపు ధర్మమైనప్పుడు దాని ధర్మమును తెలిసినవాడు నిమ్మపండు పులుపును గురించి తెలిసి వుండును.

విశ్వములో ఒక వస్తువు యొక్క ధర్మము తెలిస్తే, ఆ వస్తువు యొక్క స్వభావమంతా తెలిసిపోవును. అలాగే ఒక వస్తువు యొక్క స్వభావము తెలిస్తే దాని ధర్మము కూడా తెలిసిపోవును.

ఉదాహరణకు నిమ్మపండును చూచి దాని స్వభావమును పూర్తిగా చూడకుండా దాని రుచిని కూడా చూడకుండా నిమ్మపండు చేదుగా ఉంటుంది అనుకోవడము అధర్మము అగును. చేదు నిమ్మపండు యొక్క ధర్మము కాదు. కావున చేదు అనుమాట నిమ్మపండు ఎడల అధర్మమగును. అలాగే నిమ్మపండును చూడకనే, నిమ్మపండు ఆకారమును, రంగును, చూడకనే, పులుపును రుచి చూచి ఇది నిమ్మపండు రుచి అనుకొనినా అది అధర్మమగును. నిమ్మపండును చూచి దానికున్న ధర్మమును తెలియుట ఒక మార్గమైతే, ధర్మమునుబట్టి నిమ్మపండును తెలియుట మరొక మార్గమగును. కనిపించే వస్తువు యొక్క స్వభావమైన ధర్మమును సులభముగా కనిపెట్టవచ్చు. వస్తువు తెలియనప్పుడు ముందుగా చూచిన వారు తెలిపిన వస్తువుకున్న ధర్మమును బట్టి వస్తువును గుర్తించవచ్చును. దీనినిబట్టి వస్తువు లేకుండా దాని ధర్మమును తెలియలేము. అట్లే ధర్మము తెలియకుండా వస్తువును తెలియలేము.

ఇప్పుడు అసలు విషయానికి వస్తాము. కనిపించే వస్తువులను చూచి వాటి ధర్మములను తెలియవచ్చును. అలాగే కనిపించని సూక్ష్మ వస్తువుల ధర్మములనుబట్టి కనిపించని దానిని గ్రహించవచ్చును. కనిపించే వస్తువుల ధర్మ విషయములలో ఎవరూ పొరపాటుపడరు. తెలియవలసిన వస్తువు కనిపిస్తున్నది. కాబట్టి దాని ధర్మమును తెలియుటలో పొరపాటు పడుటకు అవకాశమేలేదు. ఇకపోతే కనిపించని దేనినైనా తెలియాలాంటే

ముందు దాని ధర్మము తెలిసివుండాలి. దాని ధర్మము తెలియకపోతే, కనిపించనిది ఏదైనా తెలియబడదు. ఒకవేళ కనిపించని తెల్లని వస్తువు యొక్క ధర్మము తెలియక, కనిపించని నల్లని వేరొక వస్తువు యొక్క ధర్మమును తెలిసి, తెల్లని వస్తువును నల్లని వస్తువుగా పోల్చుకుంటే తెల్లని వస్తువు తెలియనట్లే కదా! అందువలన ఒక వస్తువు యొక్క ధర్మముగా వేరొక వస్తువు యొక్క ధర్మమును పెట్టుకుంటే అది మొదటి వస్తువుకు అధర్మమగును. అధర్మము వలన మొదటి వస్తువు యొక్క రూపురేఖలు ఏమాత్రము తెలియకుండా పోవును. కనిపించే వాటి విషయములోకంటే కనిపించని వాటి విషయములో మనకు తెలిసినవి ధర్మములో, అధర్మములో జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరమున్నది. అట్లు పరిశీలించక ధర్మముల స్థానములో అధర్మములను పెట్టుకొంటే తెలియవలసినవి తెలియకుండా పోవును.

విశ్వములో కనిపించనివి ఎన్నో కోట్లు కలవు. వాటన్నిటిలో అతి పెద్ద దానిని దేవుడు అనవచ్చును. దేవుడు కనిపించేవాడు కాదు. కావున దేవున్ని గురించి తెలియాలంటే, దేవుని యొక్క ధర్మములను ఆధారము చేసుకొని దేవున్ని తెలియవచ్చును. "దేని ధర్మమునుబట్టి దానిని తెలియవచ్చును" అను సూత్రము ప్రకారము, దేవుని ధర్మములనుబట్టి దేవుడెట్లున్నాడో ఆయన ఏమి పని చేయుచున్నాడో, ఆయన ఎక్కడ నివసిస్తున్నాడో తెలియవచ్చును.

అంతేకానీ ఒకరు దానము చేసి ధర్మము చేశాను అని అనుకుంటున్నాడు. ఒకరు న్యాయము చెప్పి, ధర్మము చెప్పాను అని అనుకుంటున్నాడు. ఒకరు నీతిని పాటిస్తూ ధర్మంపై నడిచాను అని

అనుకుంటున్నాడు. ఒకరు ప్రపంచ సంబంధ విషయాలను దేవుని విషయాలుగా బోధిస్తున్నారు. ఒకరు బిక్షాన్ని అడుక్కుంటూ 'ధర్మాన్ని చేయండి' అని అంటున్నారు. ఈ విధముగా అందరూ తమతమ ఉద్దేశాలను కల్గియున్నారు.

ప్రపంచ సంబంధమైన ఏదైనా ఒక విద్యను నేర్వాలంటే దానికి సంబంధించిన చిన్నచిన్న పనులు, మెలకువలు, విధానాలు మొదలైనవి అన్నీ నేర్చినప్పుడు ఆ విద్యను సంపూర్ణముగా నేర్వవచ్చును. అదే విధముగా దైవ సంబంధమైన విద్యను నేర్వాలంటే కొన్ని పదాలకు భావాలు తెలిసి ఉండాలి. ఉదాహరణకు ధర్మము, శాసనము, శాస్త్రము, సిద్ధాంతము, నీతి, అవినీతి, న్యాయము, అన్యాయము, జ్ఞానము, దానము, దయ, కరుణ, మంచి, చెడు, అధర్మము ఇలా ఎన్నో భావాలు తెలిసి ఉండాలి లేకపోతే ధర్మాన్ని నీతిగా, న్యాయముగా, ఇంకా ఎన్నో విధాలుగా భావాలు మారిపోతాయి.

ప్రపంచ సంబంధమైన ఏదైనా ముఖ్యమైన పనిని మనము ఇతరుల మీద నమ్మకముతో వదలివేయలేము కదా! ఈ ప్రపంచాన్నే సృష్టించి నడుపుతున్న దేవుని గురించి తెలుసుకోవాలంటే వేరే వాళ్ళ మీద ఆధారపడడము, ఎంత సమంజసమో ఆలోచించుకోండి.

## 2) ఈ ధర్మము ఏ రూపములో ఉంటుంది?

ధర్మము శాసనముల (ఆజ్ఞ) రూపములో ఉంటుంది. శాసనము లతో కూడుకొన్నది శాస్త్రము అని చెప్పవచ్చును. ఈ శాస్త్రము సిద్ధాంతము లుగా, గ్రంథరూపములో వ్రాయబడినవి. అలా సిద్ధాంతరూపములో ఉన్న గ్రంథమును **"ధర్మశాస్త్రము"** అంటాము.

## 3) ధర్మము వల్ల కలిగే లాభమేమి?

ఈ ధర్మశాస్త్రము వలన ఒకపూట ఆహారముగానీ, ఒక్క రూపాయి ఆదాయముగానీ ఉండదు. ధర్మమనగా దేవున్ని తెలుసుకొను శాసనముతో కూడుకొన్నది. అందువలన ధర్మమునకూ దేవునికీ సంబంధమున్నది. ధర్మము తెలియనిది మోక్షము రాదు. పువ్వుకి వాసనకు సంబంధమున్నట్లు దేవునికి, ధర్మమునకు సంబంధమున్నది. వాసననుబట్టి పువ్వును తెలియునట్లు, ధర్మమునుబట్టి దేవున్ని తెలియవచ్చును. ధర్మము వల్ల ఏమి లాభము అంటే, ప్రపంచ సంబంధమైన లాభమేమీకలగదుకానీ, దేవుని సంబంధమైన లాభము వస్తుంది. దేవుని ధర్మములు తెలుసుకొనుట వలన దేవుని గురించి తెలుసుకొనవచ్చును. మోక్షము పొందవచ్చును. ప్రపంచ సంబంధమైన డబ్బు వలన నీకు శాంతి, తృప్తి లభించదు, దేవుని సంబంధ మోక్షము వలన శాంతి కలుగుతుంది. ఆయన "శాంతిప్రదాత."

## 4) ధర్మానికి, దేవునికి ఏమిటి ముడి? ధర్మాలు ఎవరు నిర్ణయించారు?

ఒక పదార్థములో శాసనముగా, శాశ్వతముగా, సహజముగా ఉండు స్వభావము ధర్మము అయినపుడు, సృష్టించిన సృష్టికర్తే ప్రతి పదార్థమునకు ధర్మము నిర్ణయించి పెట్టినాడు. ఒక పదార్థాన్ని చూచి అయినా దాని ధర్మము తెలుసుకోవచ్చును లేక ధర్మము తెలిసినా పదార్థాన్ని గుర్తుపట్టవచ్చు. దేవుడు కనిపించే "పదార్థము" కాదు కదా! కాబట్టి దేవుని ధర్మములు దేవునికే తెలుసు. దేవుని ధర్మము దేవుడు తెలుపనిదే ఏ మానవ మాత్రునికీ తెలియదు. ఇది దైవగ్రంథములోని మాట. సృష్టింపబడిన పదార్థాల గురించి పరిశోధించి లేక అందిన ఊహద్వారా

ప్రయోగాలు చేసి, మానవుడు ప్రపంచ సంబంధమైన శాస్త్రాలను తెలుసుకో వచ్చును. కానీ సృష్టికర్త ఎవరి ఊహకు అందనివాడు, ఏ జ్ఞానేంద్రియముల ద్వారానైనా శోధించి తెలుసుకొనలేము కనుక దేవుని గురించిన శాస్త్రము దేవుడే చెప్పును. కానీ దేవుడు ఎవ్వరితోనూ మాట్లాడడు, తన దూత ద్వారా చెప్పించును.

## 5) దేవుని ధర్మాలు ఎవరికి అవసరము?

జగతిలో జీవరాసుల యొక్క జాతుల సంఖ్య మొత్తము 84 లక్షలని చెప్పుట కలదు. 84 లక్షల రకములని ఒక మొత్తమును చెప్పుటకు ఈ కాలములో ఎవరి దగ్గర సరియైన వివరణ లేదు. మిగతా జీవరాసులను తన అదుపులో పెట్టుకొను స్థోమత ఒక్క మానవజాతికే కలదు. తలలోని బుద్ధి విధానము ఎంతో గొప్పగానున్న మానవజాతి అత్యున్నత జాతిగా లెక్కించబడుచున్నది. మిగతా పశు, పక్షి, క్రిమి, కీటక, వృక్ష, లతాదులన్నీ మానవుని తెలివికంటే తక్కువ తెలివికల్గియున్నవనుటలో సందేహములేదు. జంతువులు, పక్షులు మొదలగు జీవరాసులన్నీ ఆహారము సంపాదించు కోవడము, తినడము, నిద్రించడము, సంభోగ సుఖమును అనుభవించడము తప్ప మిగతా ప్రపంచ జ్ఞానము వాటికి లేదు. మానవునికి తినడము, నిద్రించడము, సంతానము పొందడమేకాక అనేకమైన విపరీతమైన ప్రపంచ జ్ఞానము తెలియును. ఎక్కువ తెలివి ఉన్న మానవుని చేతిలో ఎంతో బలముకల్గి తెలివిలేని సింహములు కూడా ఓడిపోయి వశమైపోవుచున్నవి. దీనికంతటికీ కారణము మానవుని ప్రపంచపరమైన బుద్ధి విశేషతని చెప్పవచ్చును. ప్రపంచరీత్యా బుద్ధిలో ఎంతో అత్యున్నత జాతియైన మానవజాతి, ప్రపంచ జ్ఞానములో అగ్రస్థానములో నిలిచిన మానవజాతి,

www.thraithashakam.org

ఎంతో గొప్ప పరిశోధనలు చేసి యాంత్రికముగా కంప్యూటర్లను, రోబోట్‌లను, భౌతికముగా జీన్స్‌ను, ఆయుధపరముగా క్షిపణులను, అణుబాంబులను కనిపెట్టిన మానవజాతి, ఒకే ఒక దేవుని జ్ఞానములో పూర్తిగా వెనకబడి ఉన్నది. జ్ఞానములు రెండు రకములు గలవు ఒకటి ప్రపంచ జ్ఞానము, రెండవది దేవుని జ్ఞానము.

1. సృష్ఠింపబడిన వాటి గురించి తెలుసుకోవడము. 2. సృష్ఠించిన సృష్ఠికర్త గురించి తెలుసుకోవడము. జంతువులకు, పక్షులకు "ఆశ" అను గుణము ఉన్నా అది బ్రతుకుతెరువు కోసమే ఉపయోగపడుతుంది. కానీ మానవుడు విపరీతమైన ఆశకులోనై దు:ఖానికి గురికావలసి వస్తుంది. జగతిలో విచక్షణా జ్ఞానము లేని ఏ జీవరాశికీ ధర్మశాస్త్రము అను దానితో పనిలేదు. పూర్తి విశ్వములో విచక్షణ కల్గినవాడు మనిషి ఒక్కడే. అందువలన మనిషి అయిన ప్రతి వానికీ ధర్మశాస్త్రమంటే ఏమిటో తెలిసి ఉండాలి, దేవుని ధర్మాలు సర్వమానవులకూ అవసరము.

## 6) ధర్మము ఎందుకు పనికి వస్తుంది?

ఒక పదార్థము యొక్క శాసనముగా, శాశ్వతముగా, సహజముగా ఉండు స్వభావమును ఆ పదార్థము యొక్క ధర్మము అని అన్నప్పుడు, ఒక పదార్థాన్ని చూచినప్పుడు దాని ధర్మము తెలుసుకొనవచ్చు. అలాగే దాని ధర్మము తెలిసినప్పుడు పదార్థాన్నైనా గుర్తుపట్టవచ్చు, ఉదాహరణకు మల్లెపువ్వు మంచి సువాసన ఇస్తుంది అని ఒక ధర్మము తెలిసినప్పుడు, సన్నజాజి సువాసనను చూచి ఇది మల్లెపువ్వు అనుకోవడము మల్లెపువ్వుకు అధర్మమగును. అదే విధముగా దేవుని ధర్మములలో ఒకటైన ధర్మమును తీసుకొని చూద్దాము. **"ఆయన సర్వమునకు మూలాధారము"** ఇది

ఒక ధర్మమైనప్పుడు ఒక చెట్టును మనము పూజించుచున్నామనుకోండి, చెట్లవల్ల మనకు ఎన్నో ఉపయోగాలున్నవి. అవి కార్బన్‌డైయాక్సైడ్‌ని పీల్చుకొని ఆక్సిజన్‌ని వదులుతాయి. వాటివల్ల వర్షాలుపడుతాయి. అవి వదిలే ఆక్సిజన్ మనకు ప్రాణవాయువుగా ఉపయోగపడుతుంది. ఇలా ఎన్నో ఉపయోగాలు చెట్లవల్ల మానవజాతి పొందుతుంది. కానీ చెట్టుకు మూలాధారమేది వేళ్ళు, ఆ వేళ్ళకు మూలాధారము ఎవరు భూమి, భూమి ఏ ఆధారముతో ఆకాశములో తిరుగుతుంది. అలా శూన్యములో భూమికి ఆధారమైనవాడే దేవుడు, కాబట్టి సర్వసృష్టికి మూలాధారము దేవుడేకాని చెట్టుకాదు. చెట్లవల్ల ఉపయోగాలున్నవి కానీ ఆ చెట్లను దేవుడే సృష్టించాడు. మనకు దేవుని ధర్మాలలో ఒకటైన ధర్మము తెలుసుకోవడము వలన 'చెట్టు దేవుడు కాదు' అనే సమాచారము తెలిసింది. దేవుడిని చెట్టు అనుకుంటే అది దేవుని ధర్మాలలో ఒక ధర్మానికి అధర్మమగును. అధర్మాలవల్ల దేవుడు తెలియబడడు. సన్నజాజిని తీసుకొని మల్లెపువ్వు అనుకొంటే మల్లెపువ్వు ఏదో నీకు తెలియదు కదా! అలాగే నీవు బ్రతకడానికి కావలసిన ఆక్సిజన్ (ప్రాణవాయువు) వదలుతున్న చెట్లే నీకు మూలాధారము అనుకొంటే, ఆ చెట్టుకు మూలాధారమైన దేవుడు నీకు తెలియబడడు. దేవున్ని తెలియాలంటే ముందు ఆయన ధర్మాలు నీకు తెలియబడాలి. దేవున్ని తెలుసుకొనే దానికి ధర్మము పనికి వస్తుంది.

## 7) దేవుని ధర్మాలకు మనకు సంబంధము ఏమిటి?

ఒక వస్తువు లేక పదార్థము జీవమున్నదికానీ, జీవములేనిదికానీ దానికున్న సూక్ష్మసహజత్వమును "ధర్మము" అంటాము. ఆ సహజత్వము మొదట దైవత్వము నుండి లభించినదై ఉండును. ఒక పదార్థమునకున్న

www.thraithashakam.org

సహజత్వమును దానికున్న ధర్మము అనగలము. ఇక్కడ మీరు నన్ను ఒక ప్రశ్న అడుగవచ్చును. అది ఏమనగా! ఒక మనిషి చిన్నతనమునుండి మిక్కిలి కోపముగలవాడై ఉన్నాడు. పెద్దవాడైనా అతను కోపిష్టిగానే ఉన్నాడు. అతనికి చిన్నతనము నుండి కోపము సహజముగా ఉన్నది కదా! ఆ మనిషికి కోపము ధర్మమేయగునా? దానికి మా సమాధానము మనుష్య జాతికంతయూ ఏదైతే సహజముగా ఉన్నదో అదే ధర్మమగును. ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క ధర్ముముండదు. ఇక్కడ ఒక్కడే కోపిష్ఠి కావున అది ధర్మము కాదు. ఉదాహరణకు ఒక జాతి మొక్కలోని ఆకులో తేలు విషమును హరించు సహజత్వమున్నది. ఆ జాతి మొక్కల ప్రతి ఆకులోనూ అదే సహజత్వమున్నది. ఇక్కడ ఆ మొక్కకున్న సహజత్వమే దాని ధర్మమగును. అట్లుకాక ఒక మొక్కలో ఆ శక్తి ఉండి, అదేజాతి వేరే మొక్కలకు ఆ శక్తి లేకపోతే అది ధర్మమనబడదు. ఒక మనిషికి ఉన్నది ధర్మము కాదు. అందరికీ ఉన్నదే ధర్మమగును. ధర్మము అనునది పుట్టుకతో వచ్చునది. అందువలన దానిని సహజత్వము అన్నాము 'జ' అనగా పుట్టుట అని అర్థము. సహచరుడు అనగా వెంట తిరుగువాడని అర్థము. అట్లే "సహజ" అనగా వెంట పుట్టునదని అర్థము. దీనిప్రకారము సహజత్వము అనగా పుట్టుకతో వచ్చినదని అర్థము. ఒక జాతికి ఒకే విధముగా పుట్టుకతో వచ్చినదేదో అదే ధర్మమగును. ఇప్పుడు ధర్మమంటే ఏమిటి అన్న విషయము కొంత అవగాహనయైనదనుకుందాము. ఇప్పుడు ఈ ధర్మాన్ని దేవుడు రెండుగా విభజించాడు.

**1) స్వధర్మము 2) పరధర్మము.**

1. దేవుడు 2. ప్రకృతి. దేవుడు ప్రకృతిని 5 భాగాలు చేశాడు.

www.thraithashakam.org

అవి 1. ఆకాశము, 2. గాలి, 3. అగ్ని, 4. నీరు, 5. భూమి ఈ ప్రకృతిని ఆధారము చేసుకొని సర్వజీవరాశుల శరీరములు తయారు చేశాడు. తర్వాత తన ఆత్మను ఊదాడు. ఈ విధముగా 1. దేవుని ధర్మము 2. ప్రకృతి ధర్మము రెండుగలవు. దేవునివైపు ఆత్మ, నీవు ఉండగా ప్రకృతివైపు సర్వజీవరాశుల శరీరాలు, గుణములు, ఇంద్రియాలు ఉన్నవి. కనుక నీకు దేవునివైపు ఉన్న ధర్మములే స్వధర్మము, ప్రకృతివైపు ఉన్న ధర్మాలు పరధర్మము అవుతుంది. నీ శరీరము ప్రకృతి సంబంధముగా ఉన్నది. నీవు దేవుని సంబంధించి ఉన్నావు. దేవుని ధర్మములు ఏవో అవి నీ స్వధర్మము, శరీర ధర్మములు ఏవో అవి పరధర్మములు. 'స్వ' అనగా నా అని 'పర' అనగా నాకంటే వేరైనది అని అర్థము. స్వ, పర ధర్మములనగా నీ ధర్మము స్వధర్మమనీ, ప్రకృతి ధర్మము పరధర్మమనీ తెలియాలి. నీ శరీరానికి పరధర్మము నీకు పరధర్మముకాదు. ఎందుకంటే నీకు ఏది ధర్మమో, అది నీ శరీరానికి పరధర్మము అగును. నీవువేరు, నీ శరీరము వేరు. నీవు దైవసంబంధీకుడివి, నీ శరీరము ప్రకృతి సంబంధించినది. దేవుని ధర్మములు నీకు సంబంధించినవి, ప్రకృతి ధర్మములు నీ శరీరానికి సంబంధించినవి.

## 8) ధర్మము గురించి తెలుసుకోకపోతే నోటిలో ముద్ద దిగదా?

ధర్మశాస్త్రము మనిషికి ఆహరమిస్తుందా, ఆదాయమునిస్తుందా? ఏమాత్రము ఆదాయము లేని దానిని గురించి మనిషికేమి అవసరమని కొందరడగవచ్చును. దానికి జవాబు ఇలా గలదు. చూస్తే ధర్మశాస్త్రము వలన ఒకపూట ఆహారముగానీ, ఒక రూపాయి ఆదాయముగానీ ఉండదు. అట్లని కూటికీ, కూరకూ పనికి రాని ధర్మములతో మనకేమి

www.thraithashakam.org

పని? అని ఎవరూ అనుకొనుటకు వీలులేదు. ఎందుకనగా! ధర్మము నేరుగా మనిషితోనే సంబంధపడి యున్నది, ధర్మము అనునది మనిషి జీవితములో ఒక భాగమైయున్నది. అయినా ఆ విషయము అందరికీ తెలియదు. ఒక మనిషి ధర్మమును తెలిసి జీవిస్తే, దానిని సక్రమమైన జీవితము అనవచ్చును. అట్లుకాకుండా ధర్మమంటే ఏమిటో తెలియక, ఏమాత్రము ధర్మములేని జీవితమును గడిపితే దానిని లోపభూయిష్టమైన జీవితము అంటాము. అతనిది సక్రమమైన జీవితము కాదని చెప్పవచ్చును. "కూటికొరకు కోటి విద్యలు" అన్నట్లు ఏ విద్య నేర్చినా నోటిలో ముద్ద దిగేందుకే, ఆ దిగే ముద్దేదో కాస్త రుచిగా దిగాలని మరో కోటివిద్యలైనా నేరుస్తారు. ఆ రుచికరమైన ముద్దకోసము సంపాదించే సంపాదనలో కనిపించే ఫలితము ధన, కనక, వస్తు, వాహన మొదలగు రూపములో ఉంటే కనిపించని ఫలితము పాప,పుణ్యముల రూపంలో వుంటుంది. మళ్ళీ ఆ ఫలితము నీవే అనుభవించాలి. నీవు చేసే పని ఏదైనా ధర్మయుక్తముగా చేస్తే నీకు మోక్షము వస్తుంది. అధర్మయుక్తంగా చేస్తే జన్మలు వస్తాయి వాటితో నరకము వస్తుంది. ఏ పని చేసినా దేవుని ధర్మాలు తెలిసి ధర్మయుక్తంగా చేయాలి.

## 9) ధర్మము గురించి తెలుసుకోకపోతే బ్రతకలేమా?

మనిషి జీవితములో ధర్మము అనునది వాహనమునకు లైటు లాంటిది. చీకటిలో ప్రయాణించు వాహనమునకు (కారుకు) లైటు ఎంత అవసరమో ధర్మము కూడా మనిషికి అంతే అవసరము. వాహనమునకు ఉన్న లైటు వాహనమును నడపలేదు, నడిచే దానికి శక్తినీ ఇవ్వదు. వాహనము లైటు లేకున్నా నడువగలదు. వాహనము ఎంత ఖరీదైనా లైటు లేకపోతే చీకటిలో దారి తెలియక సక్రమమైన మార్గములో నడువక

దారితప్పి నడుచును. అట్లు నడుచుట చేత ప్రయాణము ఒడుదుడుకులతో కూడుకొన్నదై గుంతలు, మిట్టలతో కుదుపులకు గురియగుచూ నడవవలసి వచ్చును. ఎక్కడైనా పెద్ద గుంతకానీ, పెద్దరాయి గానీ ఎదురైతే ప్రమాదము జరిగి అంతటితో వాహనము యొక్క ప్రయాణము ఆగిపోగలదు. అదే విధముగా మనిషి ఎంత ధనికుడైనా జీవితముపైకి బాగానే గడుపుచుండును. అయితే **ధర్మము లేని మనిషిలో శాంతి ఉండదు.** అతని జీవితము అసంతృప్తి, ఆవేదనలను ఒడుదుడుకులతో సాగుచుండును. ఎప్పుడైనా జీవితములో పెద్ద సంఘటనలు ఎదురైతే ధర్మము తెలియని మనిషి దానికి తట్టుకోలేడు. జీవించుటకంటే మరణించుట మంచిదనుకొనును. ఎప్పుడో ఒకప్పుడు దారిలేక వాహనము నిలిచిపోయినట్లు ధర్మములేని మనిషి ఎప్పుడో ఒకప్పుడు జీవిత గమ్యమును చేరలేక, దారి తెలియని అగమ్యగోచర స్థితిలో జీవితమునే చాలించును. నేడు చాలామంది తమ ధర్మమును తెలియని స్థితిలో బ్రతుకుచూ, తనకు అన్నీ సక్రమముగా ఉన్నాయని అనుకొనుచుండును. పగలు లైటు లేకున్నా ప్రయాణించు వాహనమునకు, చీకటిలో రాత్రిపూట తప్పనిసరిగా లైటు అవసరమని అనుకోరు. పగలు లైటు తనలో ఒక భాగమని వాహనమునకు తెలియనట్లు, మనిషికి కూడా ధర్మము తన జీవితములో ఒక భాగమని తెలియని స్థితిలో చాలామంది బ్రతుకుచున్నారు. జీవితములో మార్గదర్శకమైన లైటులాంటిది ధర్మము.

## 10) ధర్మము యొక్క విలువ ఏమిటి?

మాకు డబ్బుతో పనిగానీ, ధర్మములతో పనిలేదు, డబ్బులేకపోతే బ్రతకలేము గానీ, ధర్మము లేకపోతే బ్రతకలేమా? అని ప్రశ్నిస్తే గజ్జికుక్క మాంసములేని ఎముకను కొరుకుచూ ఆహా! ఎంత రుచిగాయున్నదని

అనుకొన్నట్లు, కర్మ మనిషి ధర్మములేని జీవితమును గడపుచూ ఆహా! జీవితము ఎంత బాగుంది! అనుకొంటున్నాడు. కుక్క తాను కొరుకుచున్న ఎముక ఏమాత్రము సారము లేనిదని తెలియనట్లు, మనిషికి తాను గడుపుచున్న జీవితము ఏమాత్రము సారము లేనిదనీ, నిరర్థకమైనదనీ తెలియకున్నాడు.

మాంసము లేని ఎముకను కొరుకు కుక్కకు, ఎముక పొడుచుకొని తన నోటిలో గాయమై రక్తము వస్తుంటే, తన రక్తమునే తాను రుచి చూచుచూ అదంతయూ ఎముకలోని రుచే అనుకొని, మాంసముగల ఎముకను తిను కుక్కను చూచి, తన ఎముకను అదెక్కడ లాగుకొనునోయని ప్రక్కకు మళ్ళుకొని చాటుకుపోయినట్లు, ధర్మములేని జీవితమును గడుపు వారు ధర్మమున్నవాడు, ధర్మమును తెలిసినవాడు ఎదురైతే వాడు తనను ఎక్కడ చెడగొట్టునోయని తప్పించుకొని తిరుగుదురు.

దీనికంతటికీ కారణము ధర్మము అంటే ఏమిటనిగానీ, ధర్మము యొక్క విలువ ఏమిటనిగానీ తెలియకపోవడమేనని అర్థమగుచున్నది. కళ్ళు ఉన్నవాడికి కళ్ళులేనివాడికి ఎంత భేదముందో ధర్మము తెలిసిన వాడికీ ధర్మము తెలియనివాడికీ అంత భేదముంది.

## 11) ధర్మము అనేది లేకపోతే మనుగడ ముందుకు సాగదా?

దేవుడు దేని ఆధారము లేకుండా ప్రకృతిని సృష్ఠించాడు. తర్వాత ప్రకృతిని ఆధారము చేసుకొని జగతిని సృష్టించాడు. 'జ' అంటే పుట్టునది అని 'గతి' అంటే చావునదని, పుట్టుక చావులుగలదని అని తెలియునట్లు జగతి అన్నారు. అతను సృష్ఠించిన ప్రతి ఒక్క దానికి ధర్మమును నిర్ధారించాడు. అది వాటికి సహజముగా ఉంటుంది. భూమియొక్క

ధర్మాలు భూమికి, అయస్కాంత ధర్మాలు అయస్కాంతానికి, పువ్వు యొక్క ధర్మము పువ్వుకు, శరీరము యొక్క ధర్మాలు శరీరాలకు, ఇలా వేటి ధర్మాన్ని వాటికి నిర్ధారించాడు. అయితే తన ధర్మానికి విరుద్ధముగా సృష్టియొక్క ధర్మాలు ఉంచాడు. ఈ విధానమంతా తను చేసినదే సృష్ఠిముందుకు సాగడానికి ఈ విధానాన్ని ఏర్పరిచాడు. ఏదైతే ప్రకృతి ధర్మమో, దానికి వ్యతిరేకంగా ఉన్నది దైవధర్మము. ఎందుకంటే దేవుణ్ణి పోలినది ఏదీ లేదు. ఈ విధానాన్ని ఏర్పరచకపోతే సృష్ఠి ముందుకు సాగదు. సృష్టించ బడిన ప్రతి ఒక్కటి తమకున్న ధర్మాలను తను వద్దనుకోలేదు.

## 12) దేవుని గూర్చిన ధర్మాలు ఎవరు చెప్పారు?

దేవుని ధర్మాలు ఎవరికీ తెలియవు. దేవుని ధర్మాలు దేవునికే తెలుసు. ఎందుకంటే దేవుడు ఇంద్రియములకు అందనివాడు, పరిశోధించినా తెలుసుకోలేము. పరిశోధించితే ప్రకృతి తెలియబడును, దానికి విరుద్ధముగా పరిశోధించినా దేవుడు తెలియబడడు. దేవుడు ఎవరితోనూ మాట్లాడడు. తన దూతను పంపి తన ధర్మాలను తెలియజేస్తాడు. అలా తెలిపినవి ధర్మశాస్త్రాల రూపములో మనముందున్నవి. అవి 1) తౌరాత్ 2) ఇంజీల్ 3) ఖుర్ఆన్ దేవుని ధర్మములు తెలియాలంటే ఈ మూడు గ్రంథములు వెతకవలెను. మనము వెతకవలసిన పని సులభముగా ఏ కష్టము లేకుండా ఈ గ్రంథాలను అధ్యయనము చేసినవారు చెప్తారుగా అని ప్రశ్నించవచ్చు, వాళ్ళు అన్నము తింటే నీకు ఆకలి తీరుతుందా! ఖుర్ఆన్‌ని లేక ఏ ఇతర గ్రంథమైన పఠిస్తూ కూర్చోవాలా లేక పఠిస్తూ, పరిశోధిస్తూ, పాటించాలా ఏ గ్రంథములోనైనా పరిశోధించండి, లేక ఆలోచించండి అని వ్రాసివుంది కానీ పఠిస్తూ కూర్చొండి అని ఎక్కడా

www.thraithashakam.org

చెప్పలేదు. పఠించమంటే చదివితేనే కదా, అందులోని భావాన్ని అర్థము చేసుకుని ఆలోచించగలము, ఆలోచించితేనే ఆచరించగలము. చదివినది ఆలోచించి అర్థము చేసుకొని ఆచరించాలి, ఒకరి భరోసామీద వదలడానికి ఇది ప్రపంచానికి సంబంధించిన విషయము కాదు. దేవునికి సంబంధించిన సమాచారము జాగ్రత్త! అని ఒక గురువు గారు సెలవిచ్చారు.

ఇంతవరకు మనము ఒక్కొక్కరము ఒక్కొక్క భావముతో ధర్మమంటే ఏమిటో చెప్పుకోవడం జరిగింది. కొందరు నీతి, న్యాయాలను ధర్మములు అని అనుకోవడము జరిగింది. కొందరు దానములు చేసి ధర్మాలు చేశాను అని అనుకోవడము జరిగింది. కొందరు వాళ్ళు ప్రవర్తించే ప్రవర్తన సరిగ్గా ఉంటే "ధర్మంమీద నడుస్తున్నాము" అని అనుకోవడము జరిగింది. కానీ ఒక్క గురువు మాత్రము వీళ్ళు చెప్పే భావనకు పూర్తి విరుద్ధముగా సమాధానము చెప్పడము జరిగినది. మరి ఇంకొంత సమాచారము ఈ ధర్మము గురించి ఆ గురువుగారినే అడిగి తెలుసుకుందాము.

**ప్రశ్న :-** గురువుగారు! మీరు "ధర్మము శాసనాల, సిద్ధాంతాల రూపములో ఉంటుంది" అని అన్నారు కదా! శాసనాలు, సిద్ధాంతాలు అంటే ఏమిటి?

**జవాబు :-** శాసనములతో కూడుకొన్నది శాస్త్రము అని చెప్పవచ్చును. శాసనము అనగా తూ.చా. తప్పకుండా నెరవేర్చబడునదని అర్థము. చెప్పినది లేక వ్రాసినది ఏదైనా తప్పక జరుగు దానిని **"శాసనము"** అని అంటాము మరియు 'శాస్త్రము' అని కూడా అంటాము. చెప్పిన దానిని శాసనము అనీ, వ్రాసిన దానిని శాస్త్రము అనీ అనుట జరుగుచున్నది. వ్రాసినది శాస్త్రము కావాలంటే, వ్రాయకముందే తాను పరిశోధన చేసి పరిశోధకుడై కనుగొనినదై ఉండాలి. అలాగే చెప్పినది శాసనము కావాలంటే

చెప్పకముందే తాను అధికారము కల్గినవాడై నెరవేరునట్లు చెప్పినదై ఉండాలి. కానీ ఇక్కడ గమనించదగిన విషయమొకటున్నది. ఇటు పరిశోధన లేకుండా, అటు అధికారము లేకుండా చెప్పినది జరుగు విధానము ఒకటి కలదు. దానినే 'శాపము' అంటున్నాము. శాస్త్రము, శాసనము రెండూ వేరువేరుగా ఉండినా, శాసనముతో కూడుకొన్నది శాస్త్రమనీ చెప్పినట్లే, శాస్త్రముతో కూడుకొన్నది శాసనమని కూడా చెప్పవచ్చును. పరిశోధనకానీ, అధికారముగానీ లేని శాపము, శాస్త్రము, శాసనముతో సమానమైనదే. అందువలన శాపము, శాసనము, శాస్త్రము మూడూ సమాన పదములని చెప్పవచ్చును. శాస్త్రములు ఆరు (6) కలవు. 1) గణితశాస్త్రము 2) ఖగోళశాస్త్రము 3) రసాయనశాస్త్రము 4) భౌతిక శాస్త్రము 5) జ్యోతిష్యశాస్త్రము 6) బ్రహ్మవిద్యాశాస్త్రము. ఆరుశాస్త్రములలో పెద్దదయిన బ్రహ్మవిద్యా శాస్త్రమును స్వయముగా దేవుడే సృష్ఠికి మొదట సంపూర్ణముగా చెప్పగా, మిగతా ఐదు శాస్త్రములు మనిషి చేత చెప్పబడు చున్నవి.

'సిద్ధాంతము' అను పదములో రెండు శబ్దములు ఇమిడి ఉన్నవి. వాటిని విడదీసి చూస్తే సిద్ధ+అంతము అని రెండు భాగముల శబ్దములు తెలియుచున్నవి. అంతము అనగా చివర అని అర్థము కలదు, సిద్ధ అనగా లభించునది అని అర్థము. సిద్ధాంతము అనగా చివర లభించునదని అర్థము. ఒక పనిని చేస్తే చివర దాని ఫలితము లభించును. ఒక లెక్కను (గణితములో) చేస్తే దానికి చివరిలో జవాబు దొరుకును. ఈ విధముగా ఒక పనిలోని చివరి ఫలితమునుగానీ, ఒక గణిత లెక్కలోని జవాబునుగానీ, పద్ధతి ప్రకారము సిద్ధాంతము అని అనవచ్చును. తప్పనిసరిగా చివరిలో

ఫలితమును చూపునది సిద్ధాంతము అయినప్పుడు, సిద్ధాంతము ఏ కార్యములోనైనా ఉండవచ్చును. శాస్త్రము ఒక పనియొక్క పూర్తి వివరమును తెలుపును. శాస్త్రము తెల్పిన వివరము ప్రకారము దానిని చేసినప్పుడు, శాస్త్రము చెప్పిన ఫలితము కనిపించినప్పుడు దానిని శాస్త్రీయత అంటాము. భూమిమీద గల ఆరు శాస్త్రములలో ఎన్నో సిద్ధాంతములు గలవు. శాస్త్రమున్నప్పుడు దానికి శాస్త్రీయత ఉన్నట్లు, సిద్ధాంతమున్నప్పుడు సిద్ధి (ఫలితము) తప్పనిసరిగా ఉంటుంది. ఒక శాస్త్రములో ఎన్ని సిద్ధాంతము లైనా ఉండవచ్చును. గణిత, ఖగోళ, రసాయనిక, భౌతికశాస్త్రము అను నాలుగు శాస్త్రములలో మన శాస్త్రవేత్తలు ఎన్నో సిద్ధాంతములను కనుగొన్నారు. ఖగోళశాస్త్రములో సూర్యుని చుట్టు భూమి తిరుగుతున్నదనీ, సూర్యుడు ఒక గోళమనీ, భూమి కూడా ఒక గోళమని 'గెలీలియో' తన సిద్ధాంతమును తెలుపగా అది శాస్త్రీయమైపోయినది. అలాగే గణిత శాస్త్రములో ఎన్నో సూత్రములు గలవు. ఆ సూత్రములనే ఆ శాస్త్రములోని సిద్ధాంతములనవచ్చును. ఒక శాస్త్రములోని సిద్ధాంతములన్నియూ వేరువేరు మనుషులచేత, వేరువేరు దేశములయందు కనుగొనబడినవని చెప్పవచ్చును. ఇంతవరకు మనము చెప్పుకొన్న నాలుగు శాస్త్రములు ఎంతోమంది శాస్త్రజ్ఞుల చేత కనుగొనబడిన సిద్ధాంతముల (సూత్రముల) వలన అభివృద్ధి అయినవి, ఇంకా అవుతూ ఉంటాయి. కానీ ఐదవదైన జ్యోతిష్యశాస్త్రము నామమాత్రము మిగిలివున్నది. జ్యోతిష్యము శాస్త్రమే అయినా కొందరు దానిని శాస్త్రమే కాదనీ, వట్టి మూఢనమ్మకమనీ చెప్పే స్థితికి వచ్చారు. మనుషులు చెప్పగలిగిన జ్యోతిష్యశాస్త్రములోని సిద్ధాంతములను ఎవరూ కృషి చేసి చెప్పలేని దానివలన భూమిమీద జ్యోతిష్యశాస్త్రము అభివృద్ధి కాలేదు. అంతమాత్రమున ఒక శాస్త్రమునే లేదనడము పూర్తి పొరపాటగును.

www.thraithashakam.org

జ్యోతిష్యములో కూడా కొన్ని సూత్రములను కొందరు కనుగొని చెప్పినా, అవి ఎవరికీ తెలియకుండా పోయినవి. కొందరు తమకు జ్యోతిష్యములోని సూత్రములు ఏమాత్రము తెలియకున్నా, వారికి ఇష్టమొచ్చినట్లు నమ్మించి చెప్పుట వలన, చివరికది ఫలితమును ఇవ్వకపోవడము వలన, జ్యోతిష్యము అసత్యము అని అందరూ నమ్మడము జరిగినది.

ఇక చివరిదైన ఆరవశాస్త్రము భూమిమీద అన్ని శాస్త్రములకంటే ముందు పుట్టిన శాస్త్రము. అయితే బ్రహ్మవిద్యా శాస్త్రము సంపూర్ణముగా తెలుపబడినది. అది తెలియని మనుషులు కొందరు, తాము కొంత ప్రయత్నము చేసి, తమకు తెలిసిన సూత్రములను చెప్పగలిగారు. అయితే వారు చెప్పిన సూత్రములన్నిటిలో శాస్త్రీయత లేనందువలన అవి అన్నియూ దేవుడు చెప్పిన జ్ఞానము ముందర ప్రాణములేనివై, బలము లేనివై పోయాయి. దేవుడు చెప్పిన జ్ఞానమును చూచిన తర్వాత మనుషులు చెప్పిన జ్ఞానము ఎవరికీ రుచించదు. వేరువేరు శాస్త్రములకు, వేరువేరు సిద్ధాంతములను వేరువేరు మనుషులు చెప్పియుందురు. కానీ బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రములో దేవుడే తెల్పిన సిద్ధాంతములు ఉండును. **దేవుని జ్ఞానము దేవునికి తప్ప మరి ఏ ఇతర మానవునికీ తెలియదు.** కానీ దేవుడు ప్రత్యక్షముగా ఎవరితోనూ మాట్లాడడు. కానీ తన దూతను పంపి జ్ఞానమును చెప్పించును (తన ధర్మములను తెల్పును.) ప్రపంచమునకు సంబంధించిన శాస్త్రములు నాలుగు (4) కాగా, ఇటు ప్రపంచమునకు, అటు దేవునికి సంబంధించిన శాస్త్రము జ్యోతిష్యము ఒకటి కాగా, దేవునికి సంబంధించిన శాస్త్రము బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము ఒకటి కలదు. అదే ధర్మశాస్త్రము.

www.thraithashakam.org

ఇప్పుడు ప్రపంచ సంబంధ శాస్త్రాలకు, దేవునికి సంబంధించిన శాస్త్రమునకు కొన్ని తేడాలను వివరించుకుందాము.

| ప్రపంచ సంబంధ శాస్త్రాలు | దేవునికి సంబంధించిన శాస్త్రము |
|---|---|
| 1. ఇవి వేరువేరు ప్రాంతాలలో వేరువేరు మనుషుల చేత తెలుపబడినవి. | 1. దీనిని దేవుడే తెలిపినాడు. |
| 2. ఒకమారు ఒక మనిషి తెలిపిన సిద్ధాంతమును కొంతకాలానికి వేరే మనిషి ఆ సిద్ధాంతము తప్పు అని వేరొక సిద్ధాంతమును తెల్పవచ్చు. | 2. ఒకమారు తెలిపినది ఇక శాశ్వితముగా, శాసనముగా ఎప్పటికీ ఏ దూత చెప్పినా ఏ ప్రవక్త చెప్పినా ఒకేలాగా ఉండును. |
| 3. మార్పులు రావచ్చును. | 3. ఎప్పటికీ మార్పురాదు. |
| 4. మానవులకు సాధ్యమౌతుంది. | 4. ఏ మానవ మాత్రునికీ ఇది తెల్పేటందుకు సాధ్యము కాదు. |
| 5. ఒకరు కనుగొనిన సిద్ధాంతాల ఫలితాలను ఎవ్వరైనా అనుభవించవచ్చు. | 5. ఏ వ్యక్తి అయితే ఈ సిద్ధాంతాలను అనుసరిస్తాడో అతనే ఫలితాన్ని అనుభవిస్తాడు. |
| 6. వీటిని మానవుడే కాపాడుకోవాల్సి వస్తుంది. | 6. దీనిని దేవుడే కాపాడుతాడు. |
| 7. వీటి పర్యవసానము విపరీతాలు, వైపరీత్యాలకు దారి తీయవచ్చు. | 7. దీని పర్యవసానము శాంతి, మోక్షము లభిస్తుంది. |

www.thraithashakam.org

| | |
|---|---|
| 8. ఇంకా అసంపూర్ణమైనటువంటివి. | 8. సృష్టి మొదటే సంపూర్ణం అయినది. |
| 9. వీటి ఫలితాల ద్వారా సుఖః దుఖాఃలు అనుభవించ వచ్చును. ఉదా॥ వేసవి కాలములో ఫ్రిజ్‌లు, ఏసీలు, రైళ్ళు, విమానాలు ఇలా ఎన్నో, అణుబాంబులు, తుపాకీలు, మందులు. | 9. దీనిద్వారా తృప్తి, ఆనందము లభిస్తుంది. |

అయితే దేవుడు ఒకమారు తెల్పిన ధర్మాలు కొంత కాలానికి అధర్మాలుగా మారిపోతాయి. అంటే దేవుడు పంపిన గ్రంథములలో భావ కాలుష్యము ఏర్పడుతుంది.

ఉదాహరణకు మన చిన్నప్పుడు స్కూళ్ళలో టీచర్‌గారు ముందు బల్లపై కూర్చొన్న పిల్లవాడికి ఒక పదము చెవిలో చిన్నగా చెప్పి, ఈ పదము ఒకరికొకరు చెవులలో మెల్లగా చెప్పుకోండి అని చెప్పి, ఆఖరు బల్లపై కూర్చొన్న చివరి పిల్లవాడిని ఆ పదము ఏమిటో చెప్పమంటారు. ఈ ఆటపేరు "ఆకాశరామన్న". ఈ ఆటను టీచర్లు తమ బడిలోని పిల్లలకు నేర్పుతుంటారు. ఈ ఆటలో మొదట టీచర్ పిల్లవాడి చెవిలో చెప్పిన పదానికీ, ఆఖరున పిల్లవాడు చెప్పిన పదానికీ అసలు పొంతనే ఉండదు. టీచర్ **'చదువు'** అనే పదాన్ని చెప్పితే **'చనువు'** అనే పదము ఆఖరి పిల్లవాడు చెబుతాడు. దీని నుండి టీచర్ పిల్లవాడికి చెప్పే నీతి ఏమిటంటే, చెప్పుడు

www.thraithashakam.org

మాటలు వినవద్దు. ఒకరి నోటినుండి వెలువడిన మాట చెప్పుకోగా, చెప్పుకోగా కొంతమార్పు అనేది ఏర్పడుతుంది, అది సహజము.

ఈ విధముగానే దేవుడు సృష్ఠి మొదటిలోనే తన జ్ఞానమును సంపూర్ణముగా చెప్పినా అది ఒకరికొకరు చెప్పుకోగా, చెప్పుకోగా తరాలు మారేకొద్దీ ధర్మాల స్థానములో అధర్మాలు ఆక్రమించుకుంటాయి. ఇప్పుడు మీరు నన్ను ఒక ప్రశ్న అడుగవచ్చును. అదేమనగా అప్పటిలో లిపులు లేవు గనుక ఒకరికొకరు చెప్పుకోవడము వల్ల చదువు, చనువుగా కాల క్రమేపీ మారిపోయినది. కానీ ఇప్పుడు మనకు భాషను తెలిపే లిపులు వున్నవి లిపులను ముద్రించే ముద్రణాయంత్రములు కూడా ఉన్నవి. ఒక భాషను లిపులలో భద్రపరచి తరతరాలకు అదే లిపిని అందిస్తుంటే ఇప్పుడు చదువు, చనువుగా మారదు కదా! చదువు అనే పదాన్ని చదువుగానే ముద్రిస్తున్నాము కదా! మీరు చెప్పే పదాలు పలుకుటలో జరిగే మార్పు ఇప్పుడు లేదు కదా! ఇప్పుడు ఉన్న గ్రంథాలలో భావ కాలుష్యము ఎట్లా ఏర్పడుతుంది? అని అడుగవచ్చును.

దానికి మా సమాధానము ఈ విధముగా ఉంది చూడండి. మనము ప్రతిరోజు వినే పదాలలో **'హృదయము'** అనే పదము కూడా ఒకటి కలదు. ఇప్పుడు ఈ పదము ఎలా భావ కాలుష్యానికి గురి అయిందో చూద్దాము. హృదయము అంటే తెలియనివారుండరు. ఈ హృదయము మీద పాటలు కూడావున్నవి, వాటిలో ఒకపాట 'గజిని' సినిమాలోని "హృదయం ఎక్కడున్నది, హృదయం ఎక్కడున్నది నీ చుట్టూనే తిరుగు తున్నది" అని హీరో తన ఎడమ రొమ్ము భాగముపై చేయివేసి పాడడము జరిగింది.

www.thraithashakam.org

ఇంకోపాట "ఊహలు గుసగుసలాడే నా హృదయము ఊగిసలాడే" ఇంకా "నా హృదయములో నిదురించే చెలీ, వయారివై మయూరివై నటనమాడినావే" ఇలా ఎన్నో పాటలు ఉన్నవి. వాటన్నింటిలోనూ 'హృదయం' అంటే 'గుండె' అని అనుకోవడము జరిగింది. అట్లే మన పవిత్ర గ్రంథాలలో ఒక గ్రంథమైన ఖుర్‌ఆన్‌లో కూడా ఈ పదము భావ కాలుష్యానికి ఎలా గురైందో చూద్దాము.

## పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథములోని ఈ సూరాలు చూడండి.

**16వ సూరా 108వ ఆయత్‌లో...**

**(16-108) "వారి హృదయాలపై, వారి చెవులపై, వారి కళ్ళపై అల్లాహ్ ముద్రవేశాడు. విస్మరణకు (పరధ్యానానికి) గురైనవారంటే వీరే."**

**26వ సూరా, 200వ ఆయత్‌లో...**

**(26-200) "మేము పాపాత్ముల హృదయాలలో ఇలాగే ఈ తిరస్కార భావాన్ని జొప్పించాము."**

**26వ సూరా 194వ ఆయత్‌లో...**

**(26-194) "(ఓ ముహమ్మద్-సఅసం!) నువ్వు హెచ్చరించే వారిలోని వాడవు కావటానికి ఇది నీ హృదయం పై అవతరించింది"**

**15వ సూరా 47వ ఆయత్‌లో...**

**(15-47) "వారి హృదయాలలో ఏ కాస్త కోపము, ద్వేషము మిగిలివున్నా దానిని మేము తొలగిస్తాము. వారంతా అన్నదమ్ములై ఎదురెదురుగా ఆసనాలపై కూర్చొని ఉంటారు."**

**47వ సూరా 29వ ఆయత్‌లో...**

**(47-29) "హృదయాలలో రోగమున్నవారు, అల్లాహ్ తమ (అంతర్యాలలోని) కాపట్యాన్ని బహిర్గతము చేయడని అనుకుంటు న్నారా?"** ఇలా హృదయం గురించి పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథములో ఇంకా ఎన్నో సూరాలలోని ఆయత్‌లలో ఉన్నాయి. మరొక సూరాలో కూడా చూడండి.

**94వ సూరాలో, 1,2వ ఆయత్‌లలో..**

**(94-1,2) "(ఓ ముహమ్మద్-స!) ఏమిటి! మేము నీ హృదయాన్ని నీ కోసము విప్పలేదా?" "ఇంకా నీ మీద నుంచి నీ భారాన్ని కూడా మేము దించేశాము"**

**ఈ ఆయత్ వివరణ :-** హృదయాన్ని విప్పారజేయటము వీటిలో మొదటిది. దీని ఆంతర్యము ఏమిటంటే, మేము నీ హృదయాన్ని జ్యోతిర్మయంజేశాము. నీకు హృదయ విశాలతను ప్రసాదించాము. తత్కారణముగా సత్యవాక్కు నీకు శీఘ్రముగా అవగతమవుతుంది. అది నీ పాలిట ఫలవంతమవుతుంది.

హృదయాన్ని విప్పారజేసే ఈ ప్రక్రియలో "రొమ్మును చీల్చడము" కూడా అంతర్లీనమైవుంది. ప్రామాణిక ఆధారము ప్రకారము రెండుసార్లు అంతిమ దైవప్రవక్త (సఅసం) వారి రొమ్ము చీల్చబడింది. ఒకసారి బాల్యములో ఈ పని జరిగింది. ఆయన నాల్గవయేటలో ఉండగా దైవ దూత హజ్రత్ జిబ్రయేల్ (అలైహివస్సలాం) వచ్చి ఆయన రొమ్మును చీల్చి అందులోని పైశాచిక భాగాన్ని తీసివేశారు. (ఈ పైశాచిక ప్రవృత్తి ప్రతి మనిషిలో దాగి ఉంటుంది) తరువాత ఆ రొమ్మును కడిగి, దాన్ని మూసి వేశారు. (సహీహ్ ముస్లీం-కితాబుల్ ఈమాన్) రెండవసారి మేరాజ్

(గగనయాత్ర) సందర్భంగా ఈ పని జరిగింది. ఈసారి ఆయన (స అసం) రొమ్మును చీల్చి హృదయాన్ని బయటికి తీసి, దాన్ని జమ్‌జమ్ జలంతో కడిగి, యథాస్థానంలో ఉంచటము జరిగింది. దాన్ని విశ్వాసముతో, యుక్తితో నింపటము జరిగింది (సహీహ్ బుఖారీ ముస్లీమ్ మేరాజ్ అధ్యాయాలు, నమాజు ప్రకరణం). మరొకచోట ఇలా ఉంది, మనిషి లోపలి అవయవాలలో హృదయం అత్యంత సున్నితమైంది, విషయావ గాహనకు, గ్రాహ్యశక్తికి కేంద్రము అది. 1400 సంవత్సరముల క్రిందట వచ్చిన ఖుర్ఆన్ వివరణ మనుషుల హృదయం గురించి ఈ విధముగా చెప్పితే.

ఇంకా దీనికంటే ముందు కొన్ని వేలసంవత్సరముల ముందు పుట్టిన రామాయణంలో కూడా హనుమంతుడు ఒక సందర్భములో తన రొమ్మును చీల్చి సీతా, రాములను తన గుండెలో చూపించాడని కూడా చెప్పగా విన్నాము. అయితే ఎవరు తమకు తగ్గ భావాలను హృదయం గురించి చెప్పుకుంటూ పోతే ఎలా? శాస్త్రబద్ధత అవసరము కదా! ఇపుడు మీరు నన్ను ఒక ప్రశ్న అడుగవచ్చు అదేమిటంటే, ఇప్పుడు శాస్త్రబద్ధతతో మనకేమి పని? ఈ శాస్త్రాలు, గీస్త్రాలు, చనికలబండలు మనకేమి అవసరం? వాళ్ళు చెప్పుతున్నారు మేము వింటున్నాము సరిపోదా! ఇంకేమి కావాలి?

దానికి జవాబు ఏమనగా! ఒక విషయమును సమర్థించుటకు శాస్త్రము ఎంత అవసరమో, అట్లే ఒక విషయమును ఖండించుటకు శాస్త్రము అంతే అవసరము, ఈ సూత్రము మీకు అర్థము కావాలంటే ఒక ఉదాహరణ చెపుతాను వినండి.

తిక్కలపాళెం అనే ఒక ఊరిలో మందమతి, కాలమతి, వేదమతి అనే ముగ్గురు యువతులు ఆ ఊరిలో నివసించుచుండేవారు. వారిలో ఒక రోజు ఒక సమస్య మొదలైయింది. అదేమిటంటే మన శరీరములో గుండె ఎక్కడ ఉంటుంది? అని ప్రశ్న వచ్చింది. కానీ వాళ్ళకు గుండెను గురించి ఒక సూత్రము తెలుసు, అదేమిటంటే గుండె చప్పుడు చేస్తుంది. ఈ సూత్రాన్ని పట్టుకొని ఒక్కొక్కరు ఒక్కో భావము తెలుపను మొదలు పెట్టారు. వేదమతి మాత్రము "గుండె వీపులో ఉంటుంది ఎందుకంటే, నాకు ఉబ్బసము వచ్చినప్పుడు డాక్టర్‌గారు వీపు వెనుక భాగములో స్టెతస్కోప్‌తో పరీక్షించారు" అని చెప్పింది. కాలమతి మాత్రము "కడుపులో గుండె ఉంటుది ఎందుకంటే అప్పుడప్పుడు గుడగుడ అని చప్పుడు వస్తుంది" అని చెప్పింది. ఇక మందమతి ఇలా చెప్పింది "అప్పుడప్పుడు అపానవాయువు వచ్చేటప్పుడు కూడా శబ్దము అవుతుంది కాబట్టి గుండె అక్కడే ఉంది" ఇది ఆ ముగ్గురి వాదన. అయినా ఈ సమస్యను వాళ్ళు ఊరకే వదిలేయకుండా వాదులాడుకొని, ఆ ఊరి పెద్ద అయిన తీర్పులయ్య దగ్గరకు వెళ్ళారు. అప్పుడు ఆయన "మీ సమస్య తీరాలంటే మనం గుండెకు సంబంధించిన భౌతికశాస్త్రంతో సమస్యను పరిష్కరించుకోవచ్చు" అని చెప్పాడు. అప్పుడు వాళ్ళ సమస్యకు పరిష్కారము దొరికింది. అదేమిటంటే గుండె మన శరీరములో ఎడమ భాగాన రొమ్ములో ఉంటుందనీ, అది ఎవరి పిడికిలి సైజులో అంత ఆకారములో వారి గుండె ఉంటుందనీ, దానికి నాలుగు గదులు ఉంటాయనీ, అది మన శరీరములో రక్తాన్ని ప్రసరింపజేస్తుందనీ, ఇంకా అది 'లబ్‌డబ్' అని చప్పుడు చేస్తుందనీ, ఇలా ఎన్నో సూత్రాలు తెలిసాయి. ఇప్పుడు మీకు అర్థమయింది అనుకుంటాను శాస్త్రము మనకు ఎంత అవసరమో. కాబట్టి, ఎవరికి

తగ్గట్టు వాళ్ళు ఒక్కోరకంగా చెప్పుకోవడము వల్ల ఉన్న సత్యమేదో తెలియకుండా పోతుంది. మన మధ్య ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఒక విషయాన్ని సమర్థించడానికి మనకు శాస్త్రము ఎంత అవసరమో, ఒక విషయాన్ని ఖండించడానికి కూడా శాస్త్రము అంతే అవసరము.

అయితే భౌతికశాస్త్రము ప్రకారము హదీసుల్లో చెప్పిన వివరణ కరెక్ట్ కదా! అని అనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే మనము చెప్పుకున్న కథలో వాళ్ళకు వచ్చిన సమస్య ప్రపంచ పరమైనది కానీ, మన సమస్య ఖుర్ఆన్ గ్రంథములోనిది అంటే బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రములోనిది. ప్రపంచపరమైన ఏ సమస్య అయినా అది ప్రపంచ సంబంధ శాస్త్రాలతో పరిష్కరించుకోవాలి. అంతేకానీ దేవునికి సంబంధించిన శాస్త్రముతో పరిష్కరించుకోకూడదు. దేవునికి సంబంధించిన శాస్త్రములో ఏవైనా సమస్యలు తలెత్తితే, అది ప్రపంచ పరమైన శాస్త్రముతో పరిష్కరించు కోకూడదు. ఇది అర్థము కావాలంటే ఒక ఉదాహరణ చూడండి.

మన కాళ్ళు, చేతుల వేళ్ళకు గోళ్ళు ఉంటాయి. ఈ గోళ్ళు పెరిగినప్పుడు మనము వీటిని తొలగించడానికి బ్లేడ్ లేక కట్టర్ ఉప యోగిస్తాము. అంతేకానీ చేతివేలి నుండి గోరును తొలగించడమే కదా, మనకు కావలసింది అని ఱంపాన్ని వాడము కదా! అలాగే చెక్కను కోయడానికి బ్లేడును వాడము కదా! రెండు పరికరాలూ తొలగించడానికి ఉపయోగపడేవే, కానీ ఒక పరికరము ఉపయోగపడేచోట ఇంకో పరికరము వాడడము ఎంత తెలివి తక్కువపనో అలాగే ప్రపంచ సంబంధ శాస్త్రాలు నాలుగు ఒక పరికరంకాగా, బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము ఒక పరికరంగా యున్నాయి. రెండూ అజ్ఞానమును తొలగించే పరికరాలే కానీ, ఒకటి

www.thraithashakam.org

ప్రపంచ సంబంధమైన అజ్ఞానమును ఒక పరికరము తొలగించగా, దైవ సంబంధమైన అజ్ఞానము తొలగించే పరికరము మరొకటిగా ఉన్నది. అదే బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము. కాబట్టి జ్ఞానములు రెండు రకాలు.

**1. ప్రపంచ సంబంధ జ్ఞానము.**

**2. దేవుని సంబంధ జ్ఞానము.**

ఇప్పుడు మనము చర్చించుకుంటున్న పదము "హృదయము" ఖుర్ఆన్ గ్రంథములోని ఈ పదము ఎలా భావ కాలుష్యానికి గురైందో మనము తెలుసుకోవాలంటే ఇతర రెండు గ్రంథాలను వెతకవలెను. అప్పుడు మన సమస్యకు పరిష్కారము దొరుకుతుంది.

ప్రథమ దైవగ్రంథమైన భగవద్గీత (తౌరాత్)లో అక్షర పరబ్రహ్మ యోగము అను అధ్యాయములో 12, 13వ శ్లోకములలో ఇలావుంది.

**"సర్వ ద్వారములను నియమించి, మనస్సును హృది మధ్యలో నిలిపి, ప్రాణవాయువును పై ముఖముగా నిలుచునట్లు చేసి స్థిర యోగత్వము పొంది, 'ఓం' అను అక్షరమునే స్మరించుకొంటు, శరీరమును వదలిపోవు వాడు పరమైన నన్ను పొందును"**

**వివరము :-** శరీరమునకు విషయ ప్రవేశ ద్వారములు ఐదు కలవు. ఐదు జ్ఞానేంద్రియముల ద్వారా విషయములు లోపలికి ప్రవేశిస్తున్నవి. యోగి అయిన వాడు ఐదు జ్ఞానేంద్రియములను మనస్సు ద్వారా నియమించి, వాటివలన ఏ విషయము ప్రవేశించకుండా చేసుకొనును. అట్లు విషయ ప్రవేశము లేకుండా చేసుకొన్నవాడు, తన మనస్సును హృది మధ్య భాగములో నిలుపుకొనుచున్నాడు. హృదయమనగా గుండె అని

చాలామంది అనుకోవడము జరుగుచున్నది. వాస్తవముగా **"హృది"** అంటే గుండెకాదు. **బ్రహ్మనాడిలో గల ఏడు కేంద్రములలో చివరిదైన, పెద్దదైన నాడీకేంద్రము ఏదో అదే హృదయమనబడును. ఏడవ కేంద్రముగానున్నది తల భాగములో మెదడు. మెదడునే హృదయమనగలము.** హృది మధ్య భాగములో మనస్సునుంచవలెననగా! భ్రూమధ్య స్థానమునకు సమతలములో మెదడునందు మధ్యగల గ్రంథిరాజమనబడు పిట్యూటరి గ్రంథివద్ద మనస్సునుంచవలెనని అర్థము.

ప్రథమ దైవగ్రంథమైన (తౌరాత్) భగవద్గీతలో దేవుడు చెప్పిన సూత్రము ప్రకారము హృదయం అంటే గుండెకాదు మెదడు. ఈ సూత్రము ప్రకారము ఇప్పుడు ఖుర్ఆన్‌లో చెప్పిన హృదయం అనే పదమునకు పట్టిన కాలుష్యము తొలగిపోతుంది. హృదయము అని ఉన్నచోట మెదడు అనే భావాన్ని కలిగి ఇప్పుడు ఆయత్‌లు చదివి చూడండి. హృదయము అనేచోట గుండె అనే భావాన్ని తొలగించి చూడండి.

**26వ సూరా 200వ ఆయత్ :** వివరణ – దేవుడే పాపాత్ముల **హృదయములో** తిరస్కార భావాన్ని జొప్పించాడు. ఒక్కసారి ప్రశాంతముగా కళ్ళు ముసుకొని చూడండి. భావము మెదడునుంచి పుడుతుందో, గుండెనుండి పుడుతుందో మీరే గమనించండి.

**16వ సూరా 108 ఆయత్‌లో : హృదయముపై**, చెవులపై, కళ్ళపై ముద్ర వేశాడు అంటే వాళ్ళు మూడు గ్రంథాలను పఠిస్తున్నా, చెవులతోవింటున్నా దాని భావము వారి మెదడుకి అర్థము కాలేదనికదా! మనకు ఏ విషయమైనా అర్థము కావాలంటే తలల్లోనుంచి అర్థము చేసుకుంటామా? గుండెలోనుంచి అర్థము చేసుకుంటామా?

ఒక విషయమును గురించి ఎవరికన్నా చెబితే, అది వాళ్ళకు అర్థముకాకపోతే, నీకు బుర్రలేదా అని అంటామా! గుండె లేదా అని అంటామా! బుర్ర అంటే తలకదా! మీరే ఆలోచించండి.

**26వ సూరా 194వ ఆయత్‌లో :** ఇది నీ **హృదయంపై** అవతరించింది. అంటే ఇక్కడ అర్థము ప్రవక్తకు చదువులేదు కాబట్టి అతనికి బాగా గుర్తు ఉండాలి. ఈ ఖుర్‌ఆన్ సమాచారము అందరికీ చేరవేయాలి. కావున అతనికి బాగా గుర్తు ఉండేలా చేయాలి. మనకు ఏమైన విషయము గుర్తు ఉండాలి అంటే మెదడులో గుర్తు ఉంటుందా? గుండెలో గుర్తు ఉంటుందా? ఏదైనా మరచిపోతే తలను గీరుకుంటాము కానీ గుండెను కాదు కదా! ప్రవక్తకు చదువు వచ్చివుంటే జిబ్రయేల్ చెప్పేది బాగా గుర్తుపెట్టుకునే అవసరము లేకుండా, ఏదో ఒకదాని మీద వ్రాసుకుని వచ్చి అక్కడి ప్రజలకు చెప్పేవారు. చదివి వినిపించేవారు, ఆయనకు వ్రాయటము రాదు కనుక, ఆయన బాగా గుర్తుపెట్టుకోవడానికి ఈ ఖుర్‌ఆన్ అతని **హృదయం (మెదడు)** పై అవతరించింది, అందరినీ హెచ్చరించడానికి.

**15వ సూరా 47వ ఆయత్‌లో :-** "వారి **హృదయాలలో** ఏ కాస్త కోపము, ద్వేషం మిగిలివున్నా దానిని మేము తొలగిస్తాము" ఈ ఆయత్ వివరణలో కూడా హదీసుల్లో ఈ విధంగా ఉంది. ఒక మనిషిలో అసూయ, ద్వేషము, పిసినారి తనము, కోపము ఇలాంటి గుణాలు ఎక్కువవున్నవారి గుండెలో ఒక నల్లని మచ్చపుడుతుందనీ, ఆ పైశాచిక చేష్టలన్నీ ఎక్కువయ్యే సరికి వారి గుండె అంతా నల్లగా మారుతుందనీ అంటారు. కానీ కోపము, ద్వేషము గుండెలో లేవు. గుండె స్థూలమైనది. గుణములు సూక్ష్మమైనవి. గుణాలు మన తలలో ఉంటాయి. అవి వరుసగా ఇలా ఉన్నవి.

www.thraithakam.org

1) ఆశ×దానము 2) కోపము× దయ 3) లోభము×ఔదార్యము 4) మోహము×వైరాగ్యము 5) గర్వము× వినయము 6) అసూయ×ప్రేమ ఆరు మంచి గుణములు, ఆరు చెడు గుణములుకాగా, గుణము కాని గుణాలు కూడా నాలుగు ఉన్నవి అవి 1) ధైర్యము 2) భయము 3) శ్రద్ధ 4) సిగ్గు. ఈ గుణాలన్నీ గుణచక్రములో మన తలలోనే ఉన్నవి, గుండెలోకాదు. కానీ చాలామంది గుండెకీ ప్రేమకీ లింకుందనీ, నా గుండె నిండా ప్రేమ ఉంది అనీ అంటుంటారు. ఈ మాటలు శాస్త్రానికి నిలువని మాటలు, ఏ గుణమైనా నీకు తలలోనే ప్రేరేపించబడుతుంది కానీ, సూక్ష్మమైన గుణప్రేరేపణలు స్థూలమైన శరీరముపై పడుతున్నవి. అది ఎలా అంటే మనము ఎత్తైన ప్రదేశాలపై నిలబడినప్పుడు కళ్ళు తిరగడము, భయముతో గుండె ఎక్కువసార్లు కొట్టుకోవడము జరుగుతుంది. దీన్ని గమనించినవారు భయము గుండెలో పుడుతుంది అని అపోహకు గురి అవుతుంటారు. మిగతా గుణాలు కూడా మన ముఖములో హావభావాలను బట్టి గుర్తించవచ్చు. భయమైనా, ప్రేమైనా, ఏ గుణమైనా మన తలలోనే పుడుతుంది. సినిమాలోని హీరోలు **హృదయము** పాట వచ్చినప్పుడు తల పట్టుకుంటే బాగోదని గుండె పట్టుకోవడము జరుగుతుంది. ఉదాహరణకు మీరు ఏదైనా **హృదయము** పాట వచ్చినప్పుడు తలను పట్టుకొని ఒకసారి పాడి చూడండి ఎలా ఉంటుందో! స్థూలమైన గుండెకి నాలుగు గదులు ఉంటాయి, కానీ సూక్ష్మమైన 12 గుణాలు తలలోనే ఉన్నవి.

**47వ సూరా 29వ ఆయత్‌లో :- "హృదయాలలో రోగమున్నవారు, అల్లాహ్ తమ (అంతర్యాల్లోని) కాపట్యాన్ని బహిర్గతము చేయడని అనుకుంటున్నారా?"** హృదయాలలో రోగం అంటే మనము సంపాదించుకున్న కర్మ మన తలలో నిక్షిప్తమై ఉన్నది. గుణాల ప్రేరేపణ వలనే మనకు కర్మ సంభవిస్తున్నది.

www.thraithashakam.org

ఈ గుణాల ప్రేరేపణ వలన మన పనులు మంచివిగా, చెడ్డవిగా బహిర్గతము అవుతుంటాయి. ప్రతి ఒక్కరి హృదయాలలోని ఆంతర్యాలను ఎరిగినవాడు దేవుడు ఒక్కడే. ఏదైనా చెడు జరిగినప్పుడు ఇది నా కర్మ, నా తలవ్రాత అని అందరూ తమ చేతులను తలనే చూపిస్తారు, గుండెను ఎవరూ చూపించరు. పరిశుద్ధమైన ఔషధాన్ని సేవించినచో శరీర రోగము వదలి పోవునట్లు, పరిశుద్ధ జ్ఞానశక్తిని పొందిన జీవున్ని కర్మరోగము వదలి పోతుంది.

**94వ సూరా 2వ ఆయత్‌లో :-** "ఇంకా నీ మీది నుంచి నీ భారాన్ని కూడా మేము దించేశాము." ఇక్కడ 'భారము' అంటే 'గుణాల భారము' అని అర్థము. ప్రతి మానవునికీ ఈ గుణాలు మోయలేని భారంగా వర్తిస్తుంటాయి. విషయ ఆలోచనలతో ఈ గుణాల ప్రేరేపణ మోయలేని భారంగా పరిణమిస్తాయి. ఏం చేయాలి, ఎలా చేయాలి? ఏమౌతుంది? ఎలా జరుగుతుంది? ఇలా ఎన్నో విషయాల యొక్క విషము మన మదిని తొలచివేస్తుంది, కానీ పరిశుద్ధమైన జ్ఞానము అందిన తర్వాత మనిషి మదిలో నుండి ఆ భారము తొలగించ బడుతుంది. ఆ పరిశుద్ధ జ్ఞానము జిబ్రయేల్ వారు ప్రవక్తకు అందించారు. ఆ జ్ఞానము ప్రపంచ జ్ఞానము కాదు, దేవుని జ్ఞానము. జిబ్రయేల్‌వారు ప్రపంచ జ్ఞానం అందించే వారై ఉంటే ఏనాడో ప్రవక్త వారికి చదవడము, రాయడము నేర్పుండేవారు. భారము అంటే తలలోని గుణాల భారము అని అర్థము.

ఈ విధంగా హృదయము అంటే గుండె అని భావ కాలుష్యము ఏర్పడింది. చదువు అను పదము చనువు అనే పదంగా మారి ఒకరకమైన భావ కాలుష్యానికి గురి అయినట్లు, దైవజ్ఞానమునకు ప్రపంచ జ్ఞానము

యొక్క భావము తీసుకొని దైవజ్ఞానము భావ కాలుష్యానికి గురి అయింది. ఈ విధంగానే మన గ్రంథాలలో భావ కాలుష్యము ఏర్పడుతుంది. దైవజ్ఞానమను పేరుతో మనిషి ఇష్టమొచ్చినట్లు తన భావములను చెప్పుకోకుండా నిలిపివేయుటకు చెక్‌పోస్టు (తనిఖీకేంద్రము) లాంటిది శాస్త్రము.

**ప్రశ్న :-** మీరు చెప్పే ఈ సిద్ధాంతాలు ఖుర్‌ఆన్ గ్రంథములో ఉన్నాయంటారా?

**జవాబు :-** అవును ఉన్నాయి. పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథములో 3వ సూరా 67వ ఆయత్‌లో **(3-67) "ఇబ్రాహీము యూదుడూ కాడు మరియు క్రైస్తవుడూ కాడు! కానీ అతను హనీఫ్ (ఏకదైవ సిద్ధాంతముపై ఉన్నవాడు) ముస్లిమ్ (అల్లాకు విధేయుడు) మరియు అతడు ఏమాత్రము ముష్రిక్ (అల్లాకు సాటి కల్పించే వాడు) కాడు."**

**ప్రశ్న :-** సృష్ఠి ప్రారంభ సమయములోనే దైవజ్ఞానము సంపూర్ణముగా చెప్పబడింది అన్నారు కదా! దానికి ఆధారమేమైనా ఉందా!

**జవాబు :-** ఉంది. బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము ప్రకారము **ప్రథమ దైవగ్రంథము భగవద్గీత (తౌరాత్)లో జ్ఞానయోగము 1, 2 శ్లోకములలో ఇలా కలదు.**

"ఇది అవ్యయమైన జ్ఞానము, మొదట దీనిని సూర్యునికి చెప్పి యుంటిని, సూర్యుడు మనువుకు చెప్పెను, తర్వాత మనువు ఇక్ష్వాకుడను రాజుకు చెప్పెను" "ఒకరినుండి ఒకరికి పరంపరగా తెలుసుూపోయి రాజులు,

ఋషులు తెలుసుకొనిరి. ఎంతోకాలము ఈ విధముగా జరుగగా, చివరకు యోగముల జ్ఞానము తెలియకుండాపోయినది."

ఇదే సమాచారము పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో 10వ సూరా 19వ ఆయత్‌లో **(10-19) "మొదట్లో జనులంతా ఒకే సంఘముగా ఉండే వారు. కానీ తరువాత వారు విభేదించుకున్నారు. నీ ప్రభువు తరుపు నుంచి ముందుగానే ఒక విషయము ఖరారు కాకుండా ఉన్నట్లయితే, వారు విభేదించుకునే విషయము ఎప్పుడో తేల్చివెయ్యబడేది."**

బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము సంపూర్ణముగా చెప్పబడినది. అయితే కాలక్రమేపీ దైవజ్ఞానము ఉన్న స్థానములో ధర్మములు అధర్మములుగా మారినప్పుడు మళ్ళీ ముందు చెప్పిన జ్ఞానమే మళ్ళీ చెప్పవలసి ఉంటుంది. సత్యము బయటపడటము ఆలస్యము కావచ్చునేమోగానీ, దానిని భూస్థాపితము చేయడం ఎవరికీ సాధ్యము కాదు. ఏదో ఒక రోజు అది బయటపడుతుంది. సత్యము బయటపడేదాకా అది నకిలీ సరుకులా అమ్ముడుపోతుంది. కానీ ఏ నాటికైనా అది బయటపడడము తథ్యం. ఇదే సమాచారము **ప్రథమ దైవగ్రంథము (తౌరాత్) లో జ్ఞానయోగము అను అధ్యాయము 3వ శ్లోకములో...**

ఓ అర్జునా! "ఉత్తమమైనది, చాలా రహస్యమైనది, పురాతనమైనది అయిన యోగవిద్యను ఇపుడు నీవు నాకు భక్తుడవు, ప్రియుడవు కావున చెప్పుచున్నాను" అని కృష్ణుడు చెపుతున్నాడు.

సృష్టి ఆదిలో చెప్పిన జ్ఞానమునే ఇపుడు చెప్పుచున్నానని 5000 సంవత్సరములప్పుడు చెప్పగా అదే సమాచారము మధ్య దైవగ్రంథమైన

www.thraithaka.org

**(ఇంజీల్) బైబిల్‌లో మత్తయి సువార్త 5వ అధ్యాయము 17వ వాక్యములో ఇలా కలదు.**

**"ధర్మశాస్త్రమునయినను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకేగానీ కొట్టివేయుటకు నేను రాలేదు"**

ధర్మశాస్త్రము (బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము) ను కొట్టివేయడానికి నేను రాలేదు అని చెప్పడానికే వచ్చాను అని ఈసా వారు చెబుతున్నారు.

**పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో ఇలా వుంది.**

సృష్టి మొదట చెప్పబడిన సమాచారాన్నే మళ్ళీమళ్ళీ అదే చెప్పడం జరుగుతుంది. దానికి అనుసంధానమైన సమాచారమే గుర్తు చేయ బడుతుంది. **16వ సూరా 44వ ఆయత్‌లో..**

**(16-44) "మేము వారిని స్పష్టమైన నిదర్శనాలతోనూ గ్రంథాల తోనూ పంపివున్నాము. అలాగే ప్రజలవద్దకు పంపబడిన దానిని నువ్వు వారికి స్పష్టంగా విడమరచి చెప్పేందుకు తద్వారా వారు యోచన చేసేందుకుగాను మేము నీపై ఈ జ్ఞాపికను (గ్రంథమును) అవతరింప జేశాము."**

13వ సూరా 7వ ఆయత్‌లో **(13-17) "వాస్తవానికి నీవు కేవలము హెచ్చరిక చేసేవాడవు మాత్రమే! మరియు ప్రతి జాతికి ఒక మార్గ దర్శకుడు వచ్చి ఉన్నాడు."**

గుర్తు చేయడము అంటే చెప్పిన సమాచారము మరచిపోయినప్పుడే మళ్ళీ అదే సమాచారము గుర్తు చేయడము జరుగుతుంది. ముందు

www.thraithashakam.org

వచ్చిన రెండు గ్రంథములలోని సమాచారము మరచిపోతేనే, అంతిమ దైవ గ్రంథమైన ఖుర్‌ఆన్‌లో గుర్తు చేయడం జరిగింది.

**ప్రశ్న :-** ఒకవేళ మీరు చెప్పినట్టు తౌరాత్, ఇంజీల్, ఖుర్‌ఆన్‌లో ఒకే సమాచారము ఉన్నప్పటికీ పైన చెప్పబడిన రెండు గ్రంథాలలో దేవుడు చెప్పిన సమాచారముతో పాటు ప్రపంచ సంబంధ సమాచారము కూడా వాళ్ళు కలుపుకోవడము జరిగింది కదా! పైగా ఖుర్‌ఆన్ ఒరిజినల్ ప్రతులు ఇంకా భద్రంగా అల్లా కాపాడుతున్నాడు కదా! పైన చెప్పిన రెండు గ్రంథాల ఒరిజినల్స్ లేవుకదా! కాబట్టే ముందువచ్చిన రెండు గ్రంథాలతో మనకేమి అవసరము. ఒరిజినల్స్ భద్రంగా ఉండే ఖుర్‌ఆన్ చదివితే చాలదా! ఇది మేము అడిగే మాటకాదు ఖుర్‌ఆన్ గ్రంథములో కూడా ఉంది చూడండి.

15వ సూరా 9వ ఆయత్‌లో **(15-9) "మేమే ఈ ఖుర్‌ఆన్‌ను అవతరింప జేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము"** చూచారా దేవుడే ఖుర్‌ఆన్ గ్రంథమును కాపాడుతాను అని చెప్పినప్పుడు సత్యాన్ని కలగూర గంపలాగా మార్చుకొన్న తౌరాత్, ఇంజీల్ ఇంకా మనకెందుకు? ఖురాన్ చాలదా!

29వ సూరా, 51వ ఆయత్‌లో **(29-51) "మేము నీపై గ్రంథాన్ని అవతరిపంజేశాము అది వారికి చదివి వినిపించబడుతోంది. విశ్వసించే వారి కొరకు ఇందులో కారుణ్యమూ ఉంది. హితబోధ కూడా ఉంది. ఏమిటి? ఇది వారికి సరిపోదా!"**

ఇప్పటినుండి నుండి ప్రళయం వరకూ ఖుర్‌ఆన్ చాలు వేరే గ్రంథంతో మనకు అవసరము లేదు, ఖుర్‌ఆన్ మూలగ్రంథము ఇప్పటికీ భద్రంగా ఉంది. వేరే గ్రంథాల మూలాలే లేవు. అనువాదాలు మాత్రమే

ఉన్నాయి. అది కూడా కాకుండా ఇది అంతిమ దైవగ్రంథము ప్రవక్త కూడా ఆఖరీ ప్రవక్త, ఇక వేరే ఏ గ్రంథమూ రాదు, ప్రవక్త రాడు.

**జవాబు :-** నీవు స్థూలమైన దృష్ఠితోనే అంతా చూస్తున్నావు కానీ దేవుడు సూక్ష్మమైనవాడు కావున మనము స్థూలమైన వాటికంటే సూక్ష్మమైన వాటికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. అప్పుడే దేవుని గురించి కొంతైనా తెలుసు కోగలము. ఖుర్ఆన్ స్థూలమైన గ్రంథము మ్యూజియములో భద్రంగా ఉండే ఆ గ్రంథములోని ఆయత్‌ల వివరణ సూక్ష్మము కదా! అంటే గ్రంథములోని స్థూలమైన భాష అక్కడ భద్రంగా ఉంది. భావము ఎక్కడ భద్రంగా ఉంది? అందుకే నీకు ముందుగా **'చదువు-చనువు'** గా మారిన విషయము గురించి చెప్పాను. పూర్వపు గ్రంథాల యొక్క మూలాలు లేకుండా పోబట్టి చదువును స్థూలముగా చనువుగా వ్రాసుకోవడము వల్ల భావ కాలుష్యము ఏర్పడితే గ్రంథ మూలాలు భద్రంగా ఉన్న చదువును సూక్ష్మంగా చనువు అనుకోవడం వల్ల భావకాలుష్యానికి గురైతుంది కదా! ఉదాహరణకు **హృదయమును** గుండె అనుకోవడం వల్ల భావ కాలుష్యము ఏర్పడింది కదా! పై రెండు గ్రంథాలలో భాష కాలుష్యము, భావ కాలుష్యము అవడానికి వీలున్నట్లు ఖుర్ఆన్ గ్రంథములో భాష పదిలంగా ఉన్నా భావ కాలుష్యం ఏర్పడవచ్చును కదా! నీవు అనుకొన్నట్లు గ్రంథాలలో లిపులు భద్రముగా ఉంటేనే భావ కాలుష్యము ఏర్పడదు అనుకోవడము నీ అవివేకం.

ఇంకా చెప్పాలంటే ఈ ఆయత్ చూడండి. 3వ సూరా, 105వ ఆయత్‌లో **(3-105) "తమ వద్దకు స్పష్టమైన నిదర్శనాలు వచ్చేసిన తరువాత కూడా వర్గాలుగా విడిపోయి, విభేదించుకున్న వారి మాదిరిగా మీరు తయారవకండి. మహాశిక్ష ఉన్నది ఇటువంటి వారికోసమే"**

ఇక్కడ చెప్పేదేమంటే ఖుర్‌ఆన్‌కంటే ముందు అవతరించిన గ్రంథాలలోని భావము ఒక్కొక్కరికి ఒక్కొక్కరకంగా అర్థము అవ్వబట్టి వారు వేరేవేరే వర్గాలుగా చీలిపోయారు. మీరు కూడా అలా చీలిపోకండి. అయితే **6వ సూరా, 59వ ఆయత్‌ని** చూడండి.

**(6-59) "అగోచరాల తాళంచెవ్వులు (ఖజానాలు) అల్లాహ్ వద్దనే ఉన్నాయి. అల్లాహ్‌కు తప్ప ఇతరులెవరికీ వాటి గురించి తెలీదు. భూమి లోనూ, సముద్రాలలోనూ ఉన్న వస్తువులన్నింటి గురించి ఆయనకు తెలుసు. రాలే ఆకు కూడా ఆయనకు తెలియకుండా ఉండదు. నేలలోని చీకటి పొరలలో పడే ఏ గింజ అయినా పచ్చిది, ఎండినది ఏది పడినా స్పష్టమైన గ్రంథములో నమోదైవుంది."**

దేవుడికి ప్రతి విషయము తెలుసు అని ఈ ఆయత్‌లో ఉంటే ఖుర్‌ఆన్‌కంటే ముందు అవతరించిన గ్రంథాలలోని సత్యాన్ని వాళ్ళు అసత్యాలతో కలుపుకొని కలగూరగంపలా చేసుకొని వర్గాలుగా చీలిపోయి నది దేవునికి తెలియదా! సృష్టి మొదటనే దేవుని ధర్మలు సంపూర్ణముగా చెప్పబడినవి అవి కాలక్రమేపీ అధర్మములుగా మారుతూ వచ్చాయి. దేవుడు మళ్ళీ తన ధర్మములను తెలియజేస్తూ వచ్చాడు. ఈ విధానము దేవుడే ఏర్పరచిపెట్టాడు కావాలంటే...

10వ సూరా 19వ ఆయత్‌లో చూడండి **(10-19) "మొదట్లో జనులంతా ఒకే సంఘంగా ఉండేవారు. తరువాత వారు విభేదించు కున్నారు. నీ ప్రభువు తరుపునుంచి ముందుగానే ఒక విషయము ఖరారు కాకుండా ఉన్నట్లయితే, వారు విభేధించుకునే విషయము ఎప్పుడో తేల్చివేయబడేది."**

ఈ ఆయత్ వివరణ సగము మాత్రమే అక్కడ వివరించడం జరిగింది. మిగతా సగము వివరణ ఇప్పుడు చూడండి. నీ ప్రభువు తరపున వచ్చిన నిర్ణయము ఏమిటంటే ధర్మాలు కాలక్రమేపీ అధర్మాలుగా మారుతూవస్తాయి. ఈ నిర్ణయము దేవుడే చేసి పెట్టినది. అలా దేవుడే నిర్ణయించకపోతే ఏనాడో వాళ్ళ విషయము తేల్చివేయబడేది. మంచి అయినా, చెడు అయినా దేవుడు ముందే నిర్ణయించి పెట్టితేనే జరిగేది అది అంతా ఒక స్పష్టమైన గ్రంథములో నమోదై ఉంది.

ఇకపోతే ఖుర్ఆన్ గ్రంథములో 30 ప్రవక్తల లోపే పేర్లున్నవి. మొత్తము 1,24,000 మంది ప్రవక్తలు అని ఒక వినికిడి. కాని శాస్త్రపరంగా ఇంతమంది ప్రవక్తలు ఉన్నారు అని ఎక్కడా శాస్త్రబద్ధత లేదు, ఒకవేళ ఉండినా వాళ్ళకి దేవుడు ఇచ్చిన గ్రంథాలు మన దగ్గర ఇప్పుడు లేవు. ఉన్నవి మూడు గ్రంథాలు మాత్రమే. ఈ మూడు గ్రంథాలు ఉన్నా ప్రజలు కూడా ఒకరి గ్రంథాలను ఒకరు ఒప్పుకోవడము లేదు. ఈ మూడు గ్రంథాలనే ఒకరికొకరు ఒప్పుకోకపోతే 1,24,000 మంది ప్రవక్తలకు పంపిన గ్రంథాలను వాళ్లు వాడిన భాషలను ఒప్పుకుంటారా? 1,24,000 మంది ప్రవక్తలు ప్రపంచములో ఎక్కడైనా పుట్టివుండవచ్చు కదా! లేకపోతే గ్రంథ భేదము, భాషాభేదము, భావభేదము ఉన్నట్లు దేశభేదాలు కూడా ఉండి మొత్తము ప్రవక్తలు అరబ్‌కంట్రీస్‌లోనే పుట్టారా? బేధాభిప్రాయాలన్నీ మానవుడివే దేవుడివి కాదు, ఈ ఆయత్‌లను చూడండి.

**4వ సూరా 150, 151, 152 ఆయత్‌లు...**

**(4-150) "ఎవరయితే అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను తిరస్కరిస్తారో, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తల మధ్య భేదభావము**

**పాటించదలుస్తున్నారో ఇంకా "మేము కొంతమంది ప్రవక్తలను విశ్వసిస్తాము, మరి కొంతమందిని విశ్వసించము" అని చెప్పుతూ, రెండింటికీ మధ్య ఓ సరికొత్త మార్గాన్ని తీయదలుస్తున్నారో"**

**(4-151) "వీళ్ళే అసలైన అవిశ్వాసులు, ఇలాంటి అవిశ్వాసుల కొరకు మేము అవమానకరమైన శిక్షను సిద్ధము చేసి ఉంచాము"**

**(4-152) "(దీనికి భిన్నంగా) ఎవరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలందరినీ విశ్వసించి, వారిలో ఎవరి మధ్యా తేడా చూపకుండా ఉంటారో వారికి అల్లాహ్ వారి పూర్తి పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు. అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా కరుణించేవాడు."**

పైన చెప్పిన విధంగా వచ్చిన ప్రవక్తలలో **కృష్ణమూస** ఒకరు ఎందుకు కాకూడదు. ఇంకా ఈ ఆయత్‌లను చూడండి. 3వ సూరా 84వ ఆయత్‌లో (3-84) **"(ఓ ప్రవక్తా!) వారితో అను, మేము అల్లాహ్‌ను మాపై అవతరింప చేయుబడిన దానిని విశ్వసించాము. ఇంకా ఇబ్రాహీమ్, ఇస్మాయిల్, ఇసిహాఖ్, యాకూబ్‌లపై మరియు ఆయన సంతానము పై అవతరింప జేయుబడిన జ్ఞానమును కూడా విశ్వసించాము. ఇంకా మూసా, ఈసా మరియు ఇతర ప్రవక్తల మీద వారి ప్రభువు తరఫున (అల్లానుండి) వచ్చిన జ్ఞానమును కూడా విశ్వసించాము. మేము వారి మధ్య ఎలాంటి భేద భావమును కనబరచము. మేము దేవునికే విధేయులమైయున్నాము."**

మరియొకచోట 2వ సూరా, 136వ ఆయత్‌లో కూడా ఇదే సమాచారమువుంది చూడండి. **(2-136) "మేము అల్లాహ్‌ను మరియు**

**ఆయన మా కొరకు అవతరింపజేసిన జ్ఞాన సందేశాలను, ఇబ్రాహీమ్, ఇస్మాయిల్, ఇసిహాఖ్, యాకూబ్ మరియు అతని సంతానమునకు ఇవ్వబడిన జ్ఞానమును, ఇంకా మూసా, ఈసా మరియు ఇతర ప్రవక్త లందరి తరపున వచ్చిన సందేశాలను విశ్వసిస్తాము. వారిలో ఏ ఒక్కరిపట్ల విభేదము చూపము. మేము దేవునికి విధేయులమై ఉంటాము."**

ఈ రెండు ఆయత్‌లలో ఒకే విధముగా అందరూ "మేము విశ్వసిస్తున్నాము" అనుచున్నారు కాబట్టి దానిప్రకారము మనము కూడా "విశ్వసిస్తాము" అని అంటే సరిపోతుంది కదా!యని కొందరనుకోవచ్చును. ఇక్కడ చెప్పిన ప్రవక్తలు ఏమి చెప్పారో మనకు తెలియదు, వారి గ్రంథాలు మనవద్దలేవు. అందరూ చెప్పేదానిని విని 'మేము కూడా విశ్వసించాము' అని నోటితో అంటే పోతుంది కదా! దానితో మనము కూడా ముస్లీమ్‌లు అనిపించుకుంటాము కదా! అని అనుకోవచ్చును. అయితే ప్రవక్తలందరూ మనకు తెలియకపోయినా, వారి ద్వారా వచ్చిన జ్ఞానము ఏమిటో తెలియక పోయినా ప్రత్యేకించి చెప్పిన ఇద్దరు ప్రవక్తలు మూసా, ఈసా మనకు తెలుసు. ఇతర ప్రవక్తల గ్రంథములు మనవద్ద లేకపోయినా మూసా, ఈసా ద్వారా దేవుడు అవతరిపంచేసిన జ్ఞానము గ్రంథరూపములో ఉన్నది. మూసా ద్వారా వచ్చిన తౌరాత్ గ్రంథము, ఈసా ద్వారా వచ్చిన ఇంజీలు గ్రంథము రెండూ నేడు మనముందరే ఉన్నాయి. దేవుని జ్ఞానము తౌరాత్, ఇంజీలు గ్రంథముల ద్వారా సాక్ష్యముగా మనముందర నేడు నిలిచియున్నది.

పైన మీరు అడిగిన ప్రశ్నలో దేవుడు ఖుర్ఆన్ గ్రంథమును అవతరింపజేసిన తర్వాత ముందు చెప్పబడిన గ్రంథముల జ్ఞానముతో

ఏమి పని? వాటిని వదలి చివరిలో వచ్చిన ఖుర్‌ఆన్ గ్రంథమును ఒక్క దానిని అనుసరిస్తే సరిపోతుంది కదా!యని చెప్పుచూ, మీరు రెండు ఆయత్‌లను కూడా జోడించి చెప్పారు. 15వ సూరా 9వ ఆయత్ మరియు 29వ సూరా 51వ ఆయత్‌ను చూపి ఇది చాలదా! అని ఆయత్‌లో ఉన్న మాటను నొక్కి చెప్పుచూ, ఖుర్‌ఆన్ గ్రంథము ఒకటి చాలదా! అని వివరమును చెప్పి, ఇంతవరకు ఎవరు ఏ మతములోయున్నా, ఎవరు ఏ గ్రంథమును అనుసరించుచున్నా, దానిని వదలి ఖుర్‌ఆన్ గ్రంథమును అనుసరించమనీ, ఇస్లామ్ మతములో చేరమని చెప్పడము జరిగినది. "ఇప్పటినుండి ప్రళయము వరకు ఖుర్‌ఆన్ గ్రంథము చాలు, వేరే గ్రంథముతో అవసరము లేదు. ఇదియే అంతిమ గ్రంథము, ప్రవక్త కూడా ఆఖరీ ప్రవక్త. ఇక వేరే గ్రంథముగానీ, వేరే ప్రవక్తగానీ రాడు" అని చెప్పుచూ, "ఒరిజినల్ ప్రతులు లేని గ్రంథములయిన తౌరాతు, ఇంజీలుతో పనిలేదు ఒరిజినల్ ప్రతియున్న ఖుర్‌ఆన్ చదివితే చాలదా? కాబట్టి ముందు వచ్చిన రెండు గ్రంథములయిన తౌరాతు, ఇంజీలుతో మనకేమి అవసరము?" అని ప్రశ్నించారు. దానికి మా సమాధానము ఏమనగా!

ఖుర్‌ఆన్ గ్రంథములోయున్న 15వ సూరా 9వ ఆయత్ మరియు 29వ సూరా 51వ ఆయత్‌లో చెప్పిన వాక్యములు సత్యమే అని మేము కూడా ఒప్పుకొంటున్నాము. అయితే అక్కడ చెప్పిన వాక్యములు మీకు ఒక విధముగా అర్థమయినవి, మాకు మరొక విధముగా అర్థమయినవి. మీకు ఒక ఇస్లామ్ మతమే సరియైనదనీ, ఖుర్‌ఆన్ గ్రంథమే అవసరమైనదనీ ఈ రెండు మినహా ముందు వచ్చిన జ్ఞానముగానీ, ముందు వచ్చిన గ్రంథములుగానీ అవసరములేదని అర్థమయినది. దానితో మీరు మతమును గురించి చెప్పుచూ ముందు గ్రంథములయిన తౌరాతు,

ఇంజీలును ఆధారము చేసుకొన్న హిందూ, క్రైస్తవమతములవారు వారి మతమును వీడి ఇస్లామ్ మతములోనికి రమ్మని చెప్పడమూ, అట్లే ఆ రెండు గ్రంథములను వదలి ఖుర్ఆన్ గ్రంథమును ఒక్కదానినే ఆశ్రయించమని కొందరు చెప్పడమును చూస్తే జ్ఞానమును వదలి మతమును ప్రోత్సహించుచున్నట్లు తెలియుచున్నది. అయితే ఖుర్ఆన్ గ్రంథములో ఎక్కడగానీ మత ప్రసక్తే లేదు. అటువంటి దైవ గ్రంథములోనికి మతమును చొప్పించడము పెద్ద పాపమగును. 29వ సూరా 51వ ఆయత్‌లో **"ఈ ఖుర్ఆన్ గ్రంథములోని జ్ఞానము చాలదా!"** అని అన్నప్పుడు 'దీని తర్వాత వచ్చు గ్రంథములతో పనిలేదు' అని అర్థము గానీ, 'దీనికంటే ముందువచ్చిన గ్రంథములతో పనిలేదు' అని అర్థము కాదు. ఇప్పుడు వచ్చిన ప్రవక్త 'ఆఖరీ ప్రవక్త' అని చెప్పడములో తర్వాత వచ్చు ప్రవక్తలతో మీకు అవసరములేదని భావముగానీ, ముందు వచ్చిన ప్రవక్తల మాటలను వినవద్దు అని చెప్పినట్లు కాదు. ఖుర్ఆన్ గ్రంథములో చెప్పిన వాక్యమును తప్పుగా అర్థము చేసుకొంటే అది మనిషి తప్పే అగునుగానీ గ్రంథము తప్పుకాదు.

గ్రంథములో దేవుడు చెప్పిన విషయమును మనిషి ఎలా తప్పుగా అర్థము చేసుకొంటున్నాడో ఇప్పుడొక ఉదాహరణను చూస్తాము. ఒక గురువుగారి దగ్గరకు ఇద్దరు శిష్యురాండ్రు వచ్చెడివారు. వారు ఆడవారయిన దానివలన తమకు ఇంటిలో పనిలేనప్పుడు, తీరిక సమయములో మాత్రము వచ్చి జ్ఞానమును తెలుసుకొని పోయెడివారు. వేరువేరు సమయములలో వారు రావడము పోవడము జరిగెడిది. జ్ఞానము చెప్పే గురువు మాత్రము ఎవరు ఎప్పుడు వచ్చినా జ్ఞానము చెప్పి పంపెడివాడు. గురువు హిందూ మతస్థుడయిన దానివలన వారి మతానుసారము వచ్చిన శిష్యులందరూ

గురువుకు పాదనమస్కారము చేసి పోయెడివారు. అయితే ఆ గురువుకు ఆ పద్ధతి నచ్చేది కాదు. ఆయన మత సాంప్రదాయమునకు విలువ ఇవ్వక దైవజ్ఞానమునకు విలువ ఇచ్చెడివాడు. అందువలన మనిషి అయిన తనకు ఏ శిష్యుడుగానీ, శిష్యురాలుగానీ మ్రొక్కకూడదనీ, అందరూ దేవున్నే మ్రొక్కవలెననీ చెప్పెడివాడు. ఆ విషయము అక్కడికి వచ్చిన వారందరికీ తెలియునట్లు 'ఇక్కడ పాదనమస్కారము నిషేధము' అని వ్రాసి పెట్టారు. అక్కడికి వచ్చిన ఆడ శిష్యులకు ఆ విషయము సరిగా తెలియని దానివలన గురువుగారితో పాదనమస్కారము చేసుకుంటామని అడిగారు. అప్పుడు గురువు 'పాదనమస్కారము వద్దు' అన్నట్లు తన చేయిని ముందుకు చాపారు. అప్పుడు ముందువచ్చిన శిష్యురాలు గురువుగారు తన చేయిని ముద్దు పెట్టుకోమని చెప్పాడని అనుకొని అలా చేయడము వద్దనుకొని "వద్దు స్వామీ!" అని అక్కడి నుండి పోయింది. తర్వాత వచ్చిన మరొక శిష్యురాలు కూడా తాను పాద నమస్కారము చేసుకుంటానని అడిగింది. అప్పుడు ముందు వచ్చిన శిష్యురాలుకు చూపినట్లే గురువు తన చేయిని ముందుకు పెట్టాడు. అప్పుడు ఆ రెండవ శిష్యురాలు గురువుగారి చేయిని తనకళ్ళకు అద్దుకొని నమస్కరించి పోయింది.

రెండవ రోజు ఇద్దరు ఆడ శిష్యులు వచ్చినప్పుడు గురువుగారు మొదటి శిష్యురాలును చూచి "నీవు నమస్కారము చేసుకొంటానని అడిగావు. కాళ్ళకు నమస్కరించకూడదు అని నేను నా చేయికి నమస్కరించుకోమని ముందుకు పెట్టాను. అప్పుడు చేయికి నమస్కారము చేయకుండా పోయావు. ఎందుకు అలా పోయావు?" అని అడిగాడు. అప్పుడు ఆమె "మీరు చేయి చూపినది చేయికి ముద్దు పెట్టడానికి అనుకొని, గురువుకు ముద్దు పెట్ట కూడదను భావముతో పోయాను" అని చెప్పినది. దానికి వెంటనే ప్రక్కనే

యున్న రెండవ శిష్యురాలు "నీవు అలా ఎందుకు అనుకొన్నావు? గురువుగారు కాళ్ళకు వద్దు చేయికి నమస్కరించమని చెప్పాడని ఎందుకు అనుకోలేదు? గురువుగారి చేయికి నేను నమస్కరించిపోయాను కదా!" అని అడిగింది. అప్పుడు ఆమె తాను విషయమును అపార్థము చేసుకొన్నానని తెలిసి తన తప్పును ఒప్పుకొన్నది. అలాగే నేడు దైవగ్రంథములోని దైవ జ్ఞానమును మనిషి అర్థము చేసుకోలేక అపార్థము చేసుకొంటున్నాడు. దేవుడు ఒకటి చెప్పితే మనిషి మరొకటి అనుకొంటున్నాడు. దేవుడు చెప్పిన జ్ఞానము చాలా అరుదుగా కొందరికి మాత్రమే అర్థమగుచున్నది. మిగతా అందరికీ అపార్థమగుచున్నది.

ఈ విధానము ప్రకారము ఖుర్‌ఆన్ గ్రంథములో సూరా 6, ఆయత్ 91లో చెప్పినమాట ఎవరికీ అర్థము కాలేదనీ, అది అపార్థమే అయినదని చెప్పుటకు నిదర్శనము గలదు. ఈ ఆయత్‌లో **"మూసా తెచ్చిన తౌరాతు గ్రంథమును వేరువేరు భాగములుగా విభజించి చూపుచున్నారు"** అని గలదు. అయితే ఆ మాటను ఎందరు అర్థము చేసుకోగలిగారు? అని ప్రశ్నిస్తే, అందరూ అపార్థమే చేసుకొన్నారుగానీ అర్థము చేసుకోలేదని చెప్పవచ్చును. అర్థము చేసుకొనివుంటే ఒకే తౌరాతు గ్రంథమే నేడు భగవద్గీత, బైబిలు, ఖుర్‌ఆన్ గ్రంథములుగా విభజించుకొన్నామని తెలిసెడిది. అది తెలియక అపార్థమయిన దానివలన భగవద్గీత, బైబిలు, ఖుర్‌ఆన్ మూడు ఒకే దైవగ్రంథమని తెలియకుండా పోయింది. ఒకే తౌరాతునుండి వచ్చిన గ్రంథములు కావున వాటికి ప్రథమ, మధ్యమ, అంతిమ దైవగ్రంథములని పేరుపెట్టడము జరిగినదని కూడా తెలియలేకపోయారు. ఒకే తౌరాతు గ్రంథములోని జ్ఞానమును మూడు భాగాలుగా విభజించుకొని మూడు పేర్లతో పిలుస్తున్నామనీ, ఆ గ్రంథముల ఆధారముతోనే మనుషులు

మతములను సృష్టించుకొన్నారనీ, అన్ని మతముల సారము ఒకే జ్ఞానమనీ మనిషి నేటికీ తెలియలేకపోవుచున్నాడు.

దైవగ్రంథము ఎలా చీలిపోయిందో తెలియాలంటే గతములోనికి పోయి చూడవలసియున్నది. అలా చూడగలిగితే ఇలా కలదు. సృష్ఠినంతటినీ తయారు చేసిన దైవము తనను తెలియు జ్ఞానమును కూడా తానే మొదట సృష్ట్యాదిలోనే చెప్పాడు. ఆ దినములలో అది దైవజ్ఞానముగానే పిలువబడినది గానీ గ్రంథరూపములోనికి రాలేదు. అందువలన దానికి పేరుకూడా లేదు. మొదట దేవుని జ్ఞానము వహీ ద్వారా తెలియబడినది. వహీ అనగా వాణి లేక శబ్దము అని చెప్పవచ్చును. ఆ శబ్దము ఆకాశభూతము నుండి వచ్చినది, కావున దేవుడు తన జ్ఞానమును ఆకాశములోని ఆత్మద్వారా చెప్పించాడని తెలిసిపోయినది. అలా చెప్పిన జ్ఞానము ఒకరినుండి మరొకరికి శబ్ద రూపమయిన మాటలతోనే ప్రపంచ వ్యాప్తముగా తెలిసిపోయినది. ఆ విధముగా అందరికీ తెలియబడిన జ్ఞానము మూడు యుగములు గడచిపోగా, తెలిసినవారు లేకుండా కొందరుపోగా, కొందరు మాయమత్తులో మరచిపోగా, చివరికి ఎవరికీ తెలియని స్థితి ఏర్పడి, దేవుని స్థానములో దేవతలను (జిన్నులను) దేవుని ఆరాధన స్థానములో అనేక పూజలు వచ్చిచేరి అసలయిన జ్ఞానము, అసలయిన దేవుడు తెలియకుండా పోయాడు. అప్పుడు దేవుడు మరొక విధానముచేత తన జ్ఞానమును మనుషులకు చెప్పడము జరిగినది. రెండవ మారు తన దూతద్వారా జ్ఞానమును చెప్పించాడు. దూత అనగా కనిపించే మనిషిగా వచ్చినవాడుయున్నా మనిషికానివాడు అని అర్థము. ద్వాపర యుగము చివరిలో లేక కలియుగము మొదటిలో దూతద్వారా చెప్పిన జ్ఞానము కొద్ది

రోజులకే గ్రంథరూపమయినది. అలా వచ్చిన గ్రంథము కలియుగము మొదటిలో చాలా దేశములలో వ్యాపించినది.

భారతదేశమున నడిబొడ్డులో పుట్టిన దైవజ్ఞానము గ్రంథరూపమై చుట్టు ప్రక్కల దేశములలోనికి వ్యాపించినది. వేరువేరు దేశములలో వేరువేరు భాషలుండుట వలన భారతదేశములో పిలిచిన పేరుతో పిలువక, వారి భాషకు అనుకూలమైన శబ్దములతో ఆనాటి దైవగ్రంథమును పిలువడము జరిగినది. భారతదేశములో దైవగ్రంథము తయారయిన తర్వాత దానిని భగవంతుడు చెప్పాడను భావముతో **"భగవద్గీత"** అని అన్నారు. అరబ్‌దేశములలో దైవగ్రంథమునందు మూడు తెలియని ఆత్మల జ్ఞానముండుట వలన, అదే అర్థము వచ్చునట్లు 'మూడు రాత్రుల జ్ఞానము' అని పేరుపెట్టి **"తౌరాతు గ్రంథము"** అని అన్నారు. భారతదేశములోని భగవద్గీత అని పిలువబడు దైవగ్రంథము అరబ్‌దేశములలో తౌరాతు గ్రంథమని పిలువబడినది. అదే విధముగా భారతదేశములో భగవద్గీతను చెప్పినవాడు నల్లగా ఉండుట వలన అతనిని **"కృష్ణ"** అని రంగుకు తగిన పేరుతో పిలిచెడివారు. కృష్ణ అనగా నల్లని అని అర్థము. అరబ్ దేశములో దైవ గ్రంథమును (తౌరాతును) చదివిన తర్వాత అది జ్ఞానమునకు పోతపోసి ముద్రవేసినట్లు ఉండుట వలన, దానిని వ్రాసిన వానిని **"మూస"** అని అన్నారు. 'మూస' అనగా 'పోతపోయు పరికరము' అని అర్థము. భారతదేశములో రంగునుబట్టి 'కృష్ణ' అని పిలువబడినవాడు, అరబ్ దేశములో చెప్పిన జ్ఞానమునుబట్టి 'మూస' అని పిలువబడినాడు. **ఆనాటి చరిత్రను తెలియగలిగితే కృష్ణయే మూస అనియూ, మూసయే కృష్ణ అనియూ తెలిసి పోగలదు. భూతకాలములోని భూతమువద్ద నేడు మనకు తెలియని ఎన్నో విషయములు గలవు. వాటిని తెలియగలిగితే తౌరాతు అంటే భారత**

**దేశములో చెప్పబడిన భగవద్గీతయే అని తెలిసిపోగలదు. అట్లే మూస అంటే భారతదేశములో పుట్టిన కృష్ణుడే అని తెలియగలదు.**

ఇప్పుడు ఖుర్ఆన్ గ్రంథములోని సూరా ఆరు (6), ఆయత్ 91ని చూస్తే **(6-91) "ఏ మానవ మాత్రుని మీద దేవుని జ్ఞానమును అవతరింప చేయలేదు"** అనివుంది. అప్పుడు మిగతా **(3-7)లో చెప్పినట్లు దేవుని జ్ఞానమును దేవుడే చెప్పవలసియున్నది** అని వుండుట వలన మూసమీద అవతరింపజేసిన తౌరాతు గ్రంథములో జ్యోతివుంది, మార్గదర్శకతవుంది అని అంటే మూసా సామాన్యమైన మనిషికాదని తెలిసిపోవుచున్నది. మూసాద్వారా వచ్చిన తౌరాతు గ్రంథమును **"ఎవరు ఇచ్చినట్లు?"** అని ప్రశ్నించి అందులో **'మీ తాత తండ్రులకు తెలియని జ్ఞానముంది'** అని చెప్పి, దానిని **"అల్లాయే ఇచ్చాడు"** అని చెప్పడము జరిగినది. ఈ మాటప్రకారము మూసను ఎవరనాలి? అని మనము ప్రశ్నించుకొని చూస్తే, ఇంతవరకు ఎవరూ అనని మాటనే మనము అనవలసి వస్తుంది. **అల్లాహ్ "మూస" అను మారువేషములో వచ్చాడని చెప్పక తప్పదు.** అల్లాహ్ అల్లాగా రాలేదు, అల్లాహ్ మారువేషములోనున్న మూసాగావచ్చాడని చెప్పవలసివస్తుంది. ఇక్కడే అర్థము, అపార్థము అను మాటకు విలువగలదు. దేవుడు మనిషిని ఇక్కడే సన్మార్గమువైపుగానీ, అపమార్గమువైపుగానీ పంపగలడు. దేవుని జ్ఞానము అర్థమయితే సన్మార్గము, అర్థముకాకపోతే అపమార్గము పట్టగలము. దేవుడు తనకిష్టమైన వారినే తనవైపు నడిపించును. ఇష్టము లేనివారిని తననుండి దూరముగా పంపును.

అర్థాలను అపార్థాలుగా చూస్తే లేక కనిపిస్తే సత్యము మరుగున పడిపోయి అసత్యము బయటికి వస్తుంది. **"అంతిమ దైవ**

www.thraithashakam.org

**గ్రంథమయిన ఖుర్ఆన్ తర్వాత వచ్చిన గ్రంథములతో పనిలేదు"** అని దేవుడు చెప్పియుంటే మనిషి ఖుర్ఆన్ గ్రంథముకంటే ముందువచ్చిన తౌరాతు, ఇంజీలును వదలు కోవాలనుకొన్నాడు. ఖుర్ఆన్ తర్వాత వచ్చినవి ఎన్నో ఉన్నవి. వాటి విషయములో దేవుడు చెప్పగా మనిషి ఖుర్ఆన్‌కంటే ముందువచ్చిన వాటిని అనుకోవడము అపార్థము కాదా? దేవుడు చెప్పిన వాక్యము ప్రకారము **"ఖుర్ఆన్ తర్వాత వచ్చిన వాటిని వదలుకోమనడము అర్థము. ఖుర్ఆన్‌కంటే ముందు వచ్చిన వాటిని వదలుకోవడము అపార్థము"** అని చెప్పవచ్చును. అంతిమ దైవగ్రంథ మనబడు ఖుర్ఆన్‌కంటే ముందువచ్చినవి తౌరాతు, ఇంజీలుకాగా ఖుర్ఆన్ తర్వాత వచ్చినవి హదీసులు. ముహమ్మద్ ప్రవక్తగారు చనిపోయిన తర్వాత, ఖుర్ఆన్ గ్రంథము వ్రాయబడిన తర్వాత 120 సంII మొదలుకొని దాదాపు 200 సంవత్సరముల కాలములో ఆరుమంది పండితులు హదీసులను వ్రాశారు. ఇక్కడ ఖుర్ఆన్ మధ్య వుంటే దానికంటే ముందు మూసా, ఈసా ఇచ్చిన తౌరాతు, ఇంజీలు గ్రంథములుండగా, ఖుర్ఆన్ తర్వాత వచ్చినవి హదీసు గ్రంథములు. 29వ సూరా, 51వ ఆయత్ ప్రకారము అర్థము చేసుకోగలిగితే దేనిని వదలాలో, దేనిని అనుసరించాలో మీరే నిర్ణయించుకోండి.

ఖుర్ఆన్ గ్రంథములో సూరా 5లో, ఆయత్ 48లో ఇలా కలదు చూడండి. **(5-48) "మేము నీవైపు ఈ ఖుర్ఆన్ గ్రంథమును సత్యసమేతముగా అవతరింపజేశాము. ఇది తనకన్నా ముందు వచ్చిన గ్రంథాలను (భగవద్గీత, బైబిలును) సత్యమని ధృవీకరించుచున్నది. నీ వద్దకు వచ్చిన సత్యమును వీడి వారి మనోవాంఛలను అనుసరించకు"**

ఈ వాక్యములో స్వయముగా ఖుర్ఆన్ గ్రంథమే తనకంటే ముందు వచ్చిన తౌరాతు, ఇంజీలు అను ముందు వచ్చిన గ్రంథాల జ్ఞానము సత్యమని ధృవీకరించినట్లు అనగా సాక్ష్యము చెప్పినట్లు కలదు. అంతేకాక **(5-44) "మేము తౌరాతు గ్రంథమును అవతరింపజేశాము. అందులో మార్గదర్శ కత్వము, జ్యోతి ఉన్నాయి. తౌరాతు గ్రంథ ఆధారముగానే ముస్లిమ్లైన ప్రవక్తలు, రబ్బానీలు, ధర్మవేత్తలు యూదుల సమస్యలను పరిష్కరించే వారు."** మరియొకచోట 62వ సూరా, 5వ ఆయత్లో దృఢముగా మరియొక మాట చెప్పబడినది. **(62-5) "తౌరాతు గ్రంథము ప్రకారము ఆచరించాలని ఆదేశించినప్పటికీ దానికి అనుగుణముగా నడువనివారు ఎన్ని గ్రంథములను అనుసరించినా, అటువంటి వారిని ఎన్నో గ్రంథములను వీపుమీద మోయు గాడిదలాంటివారని ఉపమానముగా చెప్పవచ్చును. దేవుని వాక్యమును ధిక్కరించిన వారి దృష్టాంతము ఎంత చెడ్డది. దుర్మార్గపు జనులకు అల్లాహ్ సన్మార్గమును చూపడు."** ఈ విధముగా అల్లాహ్యే స్వయముగా చెప్పియుండగా (29-51) ఆయత్ను అర్థము చేసుకోలేక ఖుర్ఆన్కంటే ముందు వచ్చిన గ్రంథములను వదలుకొమ్మని చెప్పడము దేవునిమాటను ధిక్కరించి ఆయన మాటకు వ్యతిరేఖముగా మాట్లాడినట్లు కాదా! ఇటువంటి వారు భవిష్యత్తులో వస్తారని తెలిసిన అల్లాహ్ (దేవుడు) **(5-48) వాక్యములో చివర 'నీవద్దయున్న సత్యమును వీడి, వారి మనోవాంఛలను అనుసరించకు'** అని ముందే చెప్పాడు. ఖుర్ఆన్ సత్యసమేతముగా తౌరాతు జ్ఞానమునే తెచ్చియుండగా దానిని విడచి తౌరాత్ను వదలమని చెప్పువారి మాటలను వినవద్దని వాక్యము చివరిలో ప్రత్యేకముగా చెప్పియున్నాడు. అంతేగాక (62-5)లో తౌరాతు గ్రంథము ప్రకారము ఆచరించాలని చెప్పినప్పటికీ

దానిని అనుసరించక వదలిన వారిని గాడిదలతో సమానమని చెప్పడమేకాక, దేవుని వాక్యమును ధిక్కరించిన వారికి 'దేవుడు సన్మార్గమును చూపడు' అని కూడా చెప్పాడు. ఇదంతయూ గమనించిన తర్వాత ఖుర్ఆన్ తర్వాత వచ్చిన గ్రంథములను అనుసరించాలో లేక ఖుర్ఆన్‌కంటే ముందు వచ్చిన గ్రంథాలను అనుసరించాలో నీవే గ్రహించుకో. ఈ గ్రంథము చాలదా! అంటే అర్థము ఏమో మీరే చూచుకోండి.

నాకు జ్ఞానమును అందించినవాడు నా సహవాసి. నేను ఏమాత్రము స్వయముగా చెప్పలేదు. వ్రాస్తున్నప్పుడు నాకు తెలిసింది. చదువుతున్నప్పుడు మీకు తెలుస్తుంది. ఇంతే తేడా. ఈ శరీరములో తోలేవాడు తోలుతుంటే, తోలబడేవానిగా నేనున్నాను. మా ఇద్దరికీ సాక్షిగా దేవుడున్నాడు. ఆయన సమాధానము ఇవ్వదలచుకొన్నప్పుడు తప్పక సమాధానము ఇచ్చి తీరుతాడు. ఎవ్వరూ ఎదురాడని జ్ఞానాన్ని ప్రసాదించేవాడు. ఆయన సర్వజ్ఞాని, ప్రశ్న మిగలని జవాబిచ్చేవాడు, సర్వమూ తెలిసినవాడు. సందర్భానుసారంగా తప్పక సమాధానమిస్తాడు. ఇంతటితో ఆగక ముందుకు సాగండి. మతం గురించి పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో ఇంకొన్ని ఆయత్‌లను చూడండి. ఈ ఆయత్‌లను చూచే ముందు ఇస్లామ్ అంటే ఏమిటి? ముస్లీమ్ అంటే ఎవరు? అని అర్థం చెప్పుకుందాము.

ఇస్లామ్ అంటే **"శాంతి"** ముస్లీమ్ అంటే **"విధేయుడు"**

2వ సూరా 140వ ఆయత్‌లో **(2-140) "ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్, యాకూబ్ మరియు వారి సంతానము యూదులుగానో, క్రైస్తవులుగానో ఉన్నారని మీరు అంటున్నారా? ఏమిటి, 'మీకు ఎక్కువ**

**తెలుసా? లేక అల్లాహ్‌కు ఎక్కువ తెలుసా?' అని వారిని అడుగు. అల్లాహ్ అప్పగించిన సాక్ష్యాన్ని దాచిపెట్టే వానికన్నా ఎక్కువ అన్యాయస్థుడు ఎవడు కాగలడు? మీ చేష్టల పట్ల అల్లాహ్ అజాగ్రత్తగా లేడు."**

2వ సూరా 135వ ఆయత్‌లో **(2-135) "మీరు యూదులుగానో, క్రైస్తవులుగానో మారిపోతే సన్మార్గము పొందగలరని వారు అంటారు. (ఓ ముహమ్మద్!) మీరు వారికి స్పష్టంగా చెప్పండి. 'కాదు, ఇబ్రాహీమ్ ధర్మాన్ని అనుసరించే వారే సన్మార్గంపై ఉన్నారు. ఇబ్రాహీమ్ స్వచ్ఛమైన ఏక దైవారాధకుడు (ఏక దైవసిద్ధాంతం), అతను బహు దైవోపాసకుడు కాదు."**

2వ సూరా 132వ ఆయత్‌లో **(2-132) "ఈ ఉపదేశమే ఇబ్రాహీమ్ మరియు యాఖూబ్ తమ సంతానానికి చేశారు, (వారిలా అన్నారు) 'నా బిడ్డలారా! అల్లాహ్ మీ కోసము ఈ (విధేయతా) ధర్మాన్నే ఇష్టపడ్డాడు, కనుక మీరు ముస్లిమ్‌లుగా తప్ప మరణించకూడదు సుమా!"**

**వివరణ :-** ఖుర్‌ఆన్ గ్రంథ ప్రజలను, తౌరాత్ గ్రంథ ప్రజలు, ఇంజీల్ గ్రంథ ప్రజలు "మీరు మా ఇరువర్గాలలోని వర్గంలోకి చేరిపోతేనే సన్మార్గం పొందగలరు" అని అంటున్నారు. జిబ్రయేల్ మాత్రము "మేము ఏ మతము లోకి రాము, ఇబ్రాహీమ్‌గారు అనుసరించిన ధర్మాన్నే అనుసరిస్తామని చెప్పండి" అని అంటున్నారు. పై రెండు గ్రంథ ప్రజలు ఇబ్రాహీమ్‌గారు క్రైస్తవ మతములో ఉన్నారని ఇంజీల్ గ్రంథ ప్రజలు చెప్పగా, యూదు మతస్థులుగా ఇబ్రాహీమ్‌గారు ఉండేవారని తౌరాత్ గ్రంథ ప్రజలు చెబుతున్నారు. ఆయన మా వంశస్థుడని ఒకరు, మా వంశస్థుడని మరొకరు వాదులాడుకుంటుంటే ముహమ్మద్‌గారు మాత్రము "అల్లాహ్ ఆజ్ఞకి

శిరసావహించి మేము ఏ వర్గములో చేరము. ఇబ్రహీమ్‌గారు ఏక దైవారాధకుడు, అల్లా విధేయతా ధర్మాన్నే ఇష్టపడ్డాడు కనుక మరణించినా కూడా ముస్లీమ్‌గానే మరణించమన్నారు ఆయన, ఆయన ధర్మాన్నే మేము అనుసరిస్తాము" అని చెప్పమన్నారు జిబ్రయేల్.

2వ సూరా 44వ ఆయత్ **(2-44) "ప్రజలకైతే మీరు మంచిని గురించి ఆదేశిస్తారు, కానీ మీ స్వయానా మీరే దానిని మరచిపోతారే? చూడబోతే మీరు గ్రంథపారాయణం చేస్తారాయే! మరి ఆ మాత్రము ఇంగిత జ్ఞానము కూడా మీకు లేదా?"** తౌరాత్, ఇంజీల్ గ్రంథ ప్రజలు తమ దగ్గర అవతరించిన గ్రంథాలను ధృవపరుస్తూ మరొక గ్రంథము వచ్చిందని తెలియక, ఆ గ్రంథాన్ని ఇచ్చినవాడే తమ దగ్గర వున్న గ్రంథాలను ఇచ్చాడని గుర్తించక, సృష్ఠి మొదటిలో తెలిపిన ధర్మాలే మళ్ళీమళ్ళీ దేవుడు తెలుపుచున్నాడని గ్రహించలేకపోయారు, పైగా మతాన్ని, వర్గాన్ని, వంశాన్ని అడ్డు పెట్టుకొని "మా వర్గంలోని గ్రంథాన్నే అనుసరించు" అని అంటున్నారు. మళ్ళీ రోజూ గ్రంథపారాయణము చేస్తారు, చూడబోతే దేవుడు చెప్పిన ఒకే ధర్మాన్ని గుర్తించలేకపోతున్నారు. పఠనం చేసినా భావము అర్థము కాలేదు, భావము తెలిసినా స్వలాభము కోసము ఉద్దేశ పూర్వకంగా తప్పు చేస్తున్నారు.

3వ సూరా 71వ ఆయత్ **(3-71) "గ్రంథం కల ఓ ప్రజలారా! తెలిసి కూడా మీరు సత్యానికి అసత్యపు రంగు పులిమి దానిని ఎందుకు అనుమానాస్పదము చేస్తారు? (ఉద్దేశపూర్వకంగా) సత్యాన్ని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు?"**

www.truthsearch.org

2వ సూరా 42 ఆయత్ **(2-42) "సత్యాన్ని అసత్యంతో కలిపి కలగాపులగం చేయకండి, తెలిసి కూడా సత్యాన్ని కప్పిపుచ్చకండి."**

2వ సూరా 75వ ఆయత్ **(2-75) "ఏమిటి, మీరు చెప్పినంత మాత్రాన ఈ యూదులు విశ్వసిస్తారని మీరు ఆశిస్తున్నారా? నిజానికి వారిలో కొంతమంది దైవవాక్కుని విని, అర్థము చేసుకున్న మీదట కూడా ఉద్దేశ పూర్వకంగా దానిని మార్చివేసేవారు."**

2వ సూరా 170వ ఆయత్ **(2-170) "అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్ని అనుసరించండి' అని వారికి చెప్పినప్పుడల్లా, 'మా తాతలు తండ్రులు అవలంబిస్తూ ఉండగా చూచిన పద్ధతినే మేము పాటిస్తాము' అని వారు సమాధానమిస్తారు. వారి పూర్వీకులు ఒట్టి అవివేకులు, మార్గ విహీనులైనప్పటికీ (వీళ్ళు వారినే అనుసరిస్తారన్నమాట!)"**

23వ సూరా 68వ ఆయత్ **(23-68) "ఏమిటీ, వారు ఈ వాక్కు గురించి ఎన్నడూ చింతన చేయలేదా? లేక పూర్వము తమ తాతముత్తాతల వద్దకు రాని విషయము వారివద్దకు వచ్చినందుకా? (ఈ మంకుతనం)"** ఈ విధంగా కొంతమంది తమ తాతముత్తాతల ఆచారాన్నే పాటిస్తూ ఖుర్ఆన్ గ్రంథాన్ని తిరస్కరించారు, కానీ

2వ సూరా 163వ ఆయత్‌లో **(2-163) "మీ అందరి ఆరాధ్య దైవం ఒకే ఆరాధ్యదైవం. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవము లేనేలేదు. ఆయన అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు."**

23వ సూరా 52, 53 ఆయత్‌లలో **(23-52,53) "నిశ్చయంగా మీ ఈ ధర్మము ఒకే ధర్మం. నేనే మీ అందరి ప్రభువును, కాబట్టి మీరు నాకు భయపడండి. అయితే వారంతట వారే (విభేదించుకుని)**

**తమ ధర్మాన్ని ముక్క చెక్కలుగా చేసుకున్నారు. ప్రతి (మత) వర్గము తమ వద్దనున్న దాంతోనే సంబరపడి పోసాగింది."**

3వ సూరా 19వ ఆయత్‌లో **(3-19) "నిస్సందేహంగా ఇస్లామ్ మాత్రమే అల్లాహ్ వద్ద సమ్మతమైన ధర్మము. గ్రంథముకల ప్రజలు తమవద్దకు జ్ఞానము వచ్చేసిన పిదపనే తమలోని పరస్పర అసూయా ద్వేషాల కారణంగా విభేదించుకున్నారు, అల్లాహ్ వచనాలపట్ల ఎవరు తిరస్కార వైఖరిని అవలంబించినా సరే, అల్లాహ్ చాలా తొందరగానే వారి లెక్క తేలుస్తాడు"**

వాళ్ళ గ్రంథాలలోని ధర్మమే ఖుర్‌ఆన్ గ్రంథంలో ఉన్నా, వాళ్ళు గుర్తించలేకపోయారు? ఒకవేళ ఎవరయినా ఖుర్‌ఆన్ గ్రంథాన్ని చదివినా వాళ్ళ మనసులు కపటంతో నిండిపోవడము వల్ల దానిలోని తప్పు, ఒప్పులనే ఎంచేవారుకానీ ఖుర్‌ఆన్ గ్రంథాన్ని వాళ్ళు విశ్వసించలేదు. పైగా ఖుర్‌ఆన్ గ్రంథము తమ దగ్గర ఉన్న గ్రంథాలను ధృవపరుస్తున్నా వాళ్ళకు ఖుర్‌ఆన్ గ్రంథములోని జ్ఞానమే అర్థము కాలేదు, వాళ్ళు అసలు విశ్వాసులే కాదు. వాళ్ళ హృదయాలలో రోగము ఉంది, కానీ విశ్వాసులు మాత్రము విశ్వసిస్తారు.

**అవిశ్వాసులు**

2వ సూరా 101 ఆయత్ **(2-101) "వారివద్దకు, వారి గ్రంథాన్ని నిజమని ధృవీకరించే ప్రవక్త అల్లాహ్ తరఫునుంచి ఎప్పుడు వచ్చినా ఆ గ్రంథ వహులలోని ఒకవర్గమువారు దైవగ్రంథాన్ని అసలు దాని గురించి ఏమీ తెలియనివారుగా వెనుక పడవేశారు"** వారివద్ద ఉన్న గ్రంథాన్ని ధృవపరిచే గ్రంథము, ప్రవక్త వచ్చినా వారు గుర్తుపట్టేవారు కాదు ఎందుకంటే వారు సత్యంతో, అసత్యాన్ని కలుపుకున్నారు.

**విశ్వాసులు** 2వ సూరా 146వ ఆయత్ **(2-146) "మేము ఎవరికి గ్రంథము వొసగామో వారు తమ కన్నకొడుకులను గుర్తుపట్టినట్లే అతన్ని (దైవమును) గుర్తుపడతారు. వారిలోని ఒక సమూహం సత్యాన్ని గుర్తించి కూడా దాన్ని కప్పిపుచ్చుతుంది".** 2వ సూరా 147 ఆయత్ అయితే **(2-147) "ఇది నీ ప్రభువు తరపు నుంచి వచ్చిన స్పష్టమయిన సత్యము (జాగ్రత్త!) నీవు మాత్రం సంశయాల్లో ఊగిసలాడేవారి సరసన చేరకు"** కానీ విశ్వాసులు మాత్రము ఎప్పుడు తన ప్రభువు తరపునుంచి గ్రంథమొచ్చినా, ప్రవక్త వచ్చినా విశ్వసిస్తారు. కానీ ఇక్కడ దేవుడు ఒక హెచ్చరిక చేశాడు, "సత్యము ఎప్పుడు వచ్చినా సంశయాల్లో ఊగిసలాడకు" అని.

చూచారా మతాన్ని దేవుడు ఎక్కడా సమర్థించలేదు, పైగా ముహమ్మద్ (సం) వారిని "నీవు ఏ మార్గముపై మారవద్దు నేను ఏకదైవ సిద్ధాంతాన్నే నమ్ముతాను. ఆయన ధర్మము ఒక్కటే, ఎప్పటికీ మారదు. వాళ్ళ దగ్గరున్న గ్రంథాలను ధృవపరిచే గ్రంథమే నాకు ఇవ్వబడింది" అని చెప్పమన్నాడు. ఇస్లామ్ అంటే శాంతి, ముస్లీమ్ అంటే విధేయుడు. దేవుడు శాంతిప్రదాత కావున ఆ దేవునివద్దకు మరలిపోవడానికి మనము శాంతి మార్గములో నడవాలి అంటే ఇస్లామ్ మార్గములో నడవాలన్నమాట. ముస్లీమ్ అంటే విధేయుడు. మనల్ని సృష్టించి, నడిపించి, మన జీవనా ధారానికి కావలసిన ఉపాధిని ప్రసాదించే దేవుడికి విధేయుడుగా ఉండడమే ముస్లీమ్‌గా ఉండడం కాబట్టి (23-52) ఆయత్‌లో (3-19) ఆయత్‌లో చెప్పినట్లు (ఇస్లామ్) శాంతిమార్గాన నడవడమే అల్లాకు సమ్మతమైనది. దేవునికి విధేయుడు (ముస్లీమ్)గా ఉండడమే సర్వమానవజాతి ధర్మము. ఇప్పటివరకూ మతాలువద్దు, మతములను దేవుడు చెప్పలేదు అని చెప్పి

'ముస్లీమ్‌గా ఉండండి, ఇస్లామ్ మార్గాన్ని నమ్మండి' అని చెబుతున్నామని ఆశ్చర్యపోతున్నారా? మీరు ఆశ్చర్యపోవడం సబబే, మతము అనే పిచ్చి అంత తొందరగా దిగదు. ఎంతో శ్రేష్ఠమైన జ్ఞానము లభిస్తేనే ఈ పిచ్చి తగ్గేది, ఈ మాటలను మతము దృష్ఠితో ఎందుకు చూస్తున్నారు? **ఇందు** అంటే చంద్రుడని, చంద్రుడు జ్ఞానానికి గుర్తు అని మేము జ్ఞానమార్గములో నడుస్తున్నామని ఇందూ మార్గము (ఇందూపథము) అని హిందువులు దేవుడు శాంతిప్రదాత, కావున ఆ దేవుని మార్గాన నడుస్తున్నామని శాంతిమార్గమున (ఇస్లామ్ మార్గము) అని ముస్లీమ్‌లు, క్రీసు అంటే జ్ఞానాభిషేకమని బాప్తిస్మము పొందినప్పుడే జ్ఞానములో యున్నామని క్రైస్తవులు అంటున్నారు. ఇలా ముగ్గరి గ్రంథ ప్రజలకు మూడు మార్గాలుగా దేవుడు చెబితే మనుషలు మూడు మతాలుగా మార్చి వేశారు. మీరు నన్ను నమస్కరించండి. మీరు నాకే విధేయులుగా ఉండండి. నన్ను తప్పించి ఎవరినీ ప్రార్థించకండి. నేనే మీ ప్రభువును అని మూడు గ్రంథములలో తన జ్ఞానాన్నే బోధించాడు.

**భగవద్గీత (తౌరాత్) గ్రంథములో రాజవిద్యా రాజగుహ్య యోగమున 34వ శ్లోకములో**

*శ్లో॥ 34 : మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।*
*మామేవైష్యసి యుక్త్వైవమ్ ఆత్మానం మత్పరాయణః ॥*

*(సాకారము, నిరాకారము)*

**భావము :-** నన్ను నీ దుదృఢ మనస్సున నిల్పుము; నన్ను భక్తిఁ గనుము నను యజింపు; నను నమస్కరింపు; నన్నాశ్రయింపుము; పొందగలవు నన్నె పుణ్యచరిత!

**బైబిలు (ఇంజీల్)లో మత్తయి సువార్త 23వ అధ్యాయము 8, 9, 10 వాక్యములు**

**(8) మీరైతే బోధకులని పిలువబడవద్దు, ఒక్కడే మీ బోధకుడు, మీరందరు సహోదరులు.**

**(9) మరియు భూమి మీద ఎవనికైనను తండ్రి అని పేరు పెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి; ఆయన పరలోకమందున్నాడు.**

**(10) మరియు మీరు గురువులని పిలువబడవద్దు; క్రీస్తు ఒక్కడే మీ గురువు.**

ఇక్కడ దేవుడు మనకు బోధించడానికి ఏముంది? ప్రతి ఒక్కరూ దేవున్నే కదా! పూజించేది, మనల్ని పుట్టించి మన జీవనానికి కావలసిన సర్వమునూ సృష్టించిన సృష్టికర్తనే కదా! అందరూ వేడుకునేది, భాషలు వేరైనా భావము ఒక్కటే అయినట్లు మతాలు వేరైనా అందరూ దేవున్నే కదా ఆరాధించేది, దేవుడికి విధేయులుగా ఉండడమేకదా! మన ధర్మము. క్రొత్తగా మీరు చెప్పేది ఏముంది. నీకు దేవునికి విధేయునిగా ఉండడమే తెలుసు, ఈ సర్వసృష్ఠిలో దేవుడెవరని నీకు తెలుసు! సర్వ సృష్ఠిని సృష్టించిన ఆ సృష్ఠికర్త ఒక్కొక్క దానికి ఒక్కో ధర్మమును నిర్ణయించి పెట్టాడు.

ఖుర్ఆన్ 42వ సూరా 51వ ఆయత్ **(42-51) "దేవుడు ఎవరితోనూ నేరుగా మాట్లాడడు"** అనే కొన్ని ధర్మములను తాను నిర్ణయించి పెట్టాడు. ఆయనకు ఈ ధర్మాలు ఎందుకంటే ఆయన్ని మనము తెలుసుకోవడానికి, తనకు నిర్ణయించి పెట్టుకున్న ధర్మములకు విరుద్ధంగా సర్వసృష్ఠి ధర్మములు నిర్ణయించి పెట్టాడు. తర్వాత జీవులను (అండజ, పిండజ, ఉద్భిజ) మూడు రకాలుగా సృష్ఠించి సృష్ఠిలో వదిలాడు. ఈ

సర్వసృష్టిలో మానవజాతి ఉత్తమమైనది. ఏ జీవరాశికీ లేని బుద్ధికుశలతను, జ్ఞానాన్ని దేవుడు మానవజాతికి ప్రసాదించాడు. అయితే ఈ మానవుడు, ఈ విధేయతను ఎవరికి చూపిస్తాడు? దేవునికి విరుద్ధంగా ఉన్న సృష్టితాలకా లేక దేవునికా!

దేవుడు ఎవరో తెలుసుకోవాలంటే దేవుని ధర్మాలేవో తెలియాలి కదా! అందుకే సృష్టిమొదటే ధర్మశాస్త్రరూపంగా తనను చేరడానికి మానవులకు ఎంత జ్ఞానము అవసరమో, అంతా సంపూర్ణంగా చెప్పబడినది. ఈ ధర్మాలు కాలక్రమేపీ అధర్మాలుగా మారిపోవడము, ముందు చెప్పిన అదే ధర్మాన్నే మళ్ళీ దేవుడు బోధించడం జరుగుతూ వస్తుంది. ఇది దేవుడు చేసి పెట్టిన నిర్ణయము. అంటే (సత్యాన్ని అసత్యంతో కలుపుకోవడం భావలోపంతో జరుగుతుంది) దేవుని ధర్మాలు నీవు దేవున్ని గుర్తించాలనే కానీ ఆయన ఈ ధర్మాలకు కూడా అతీతుడు, ఆయన ధర్మాతీతుడు (గుర్తించబడనివాడు). దేవుడు చెప్పిన ధర్మాలను తన గ్రంథమునుండి గ్రహించి, అనుసరించి దేవునికి విధేయుడిగా నడుచుకోవడమే ముస్లీమ్‌గా ఉండడము. సృష్టితాల నుండి ఆ సృష్టికర్తవైపు మరలే మార్గాన్నే దైవమార్గము అనీ, ఇస్లామ్‌మార్గమనీ, జ్ఞానమార్గమనీ అనవచ్చును. నువ్వు ఏ మతానికి సంబంధించినవాడవైనా నువ్వు ఆ విశ్వేశ్వరుడికి విధేయుడిగా ఉంటే నువ్వు (ఇందువువి) జ్ఞానివి, (ముస్లీమ్‌వి) విధేయుడివి, క్రైస్తవుడివి (విశ్వాసివి). సృష్టితాలవైపు కాకుండా సృష్టితాలను సృష్టించిన సృష్టికర్తవైపు మరలే మార్గాన్నే ఇస్లామ్‌మార్గము (శాంతిమార్గము), ఇందూ మార్గము (జ్ఞాన మార్గము) క్రైస్తవమార్గము (విశ్వాసమార్గము) అనుసరించేవాడివి. దేవుడు ఇబ్రాహీమ్‌గారికి నేర్పిన విధానము **(2-132) ఆయత్‌లో "మీరు ముస్లీమ్‌లుగా తప్ప మరణించకూడదు సుమా!"** అని తన బిడ్డలకు

చెప్పాడు. అదే విధానాన్ని తౌరాత్, ఇంజీల్ గ్రంథాలలో కూడా చెప్పబడినది. దేవుడి ధర్మాలు ఎప్పటికీ మార్పురావు. భావలోపము వల్ల మనము అర్థము చేసుకోవడములో పొరపాటు పడవచ్చును.

దేవుడు తన జ్ఞానముతో నింపిన మూడు గ్రంథాలను మనకు ఇస్తే, వాటిని మూడు మతగ్రంథాలుగా మార్చిన **పాపము ఎవరిది?** మూడు మార్గాలను చూపిస్తే, మూడు మతాలుగా మార్చిన **పాపము ఎవరిది?** దేవుడి జ్ఞానము గ్రహించి దేవున్ని చేరండని ఇచ్చిన గ్రంథాలలో భాషా భేదము చూపించి, పఠించడానికి కూర్చోపెట్టిన **పాపము ఎవరిది?** దేవుని గ్రంథాలు పుట్టిన దేశాలే గొప్ప అని దేశభేదం కలిగించిన **పాపం ఎవరిది?** దేవుని గురించి తెలుసుకుని దానిప్రకారము ఆచరించమని దేవుడు చెప్పితే, తమ మతాచారాలే దేవుడు చెప్పాడని అమాయక ప్రజల కండ్లకు గుడ్డకట్టి గ్రుడ్డిగా నడిపిస్తున్న **పాపము ఎవరిది?** పరధర్మములో మరణించడంకంటే స్వధర్మములో మరణించడము మేలు అని ఇబ్రాహీమ్‌కు దేవుడు నేర్పిన విధానాన్ని తప్పుదోవ పట్టించి మన మతధర్మముకాని వానిని పరమత ధర్మము కలవాన్ని చంపండని, మన మత ధర్మములో ప్రాణత్యాగమైనా దేవుని కోసం చేయవచ్చు అని చెప్పి దేవుని సిద్ధాంతాన్నే తప్పుపట్టించిన **పాపము ఎవరిది?** ఒకే సమాజముగా ఉన్న దానిని వర్గాలుగా, తెగలుగా మార్చిన **పాపము ఎవరిది?** ఇలాంటి వారి కోసమే దేవుడు పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథములో, ఇంజీల్‌లో, తౌరాత్‌లో ఇలా చెప్పించాడు. 2వ సూరా 159వ ఆయత్‌లో **(2-159) "మేము అవతరింపజేసిన నిదర్శనాలను మరియు సన్మార్గాన్ని ప్రజల కొరకు గ్రంథములో విశదపరచిన తరువాత కూడా వాటిని దాచిపెట్టే వారిని అల్లాహ్ శపిస్తాడు. ఇంకా వేరే శపించేవారు కూడా వారిని శపిస్తారు."**

**తౌరాత్ గ్రంథ ప్రజలు :-**

1) వీళ్ళ రంగు కాషాయం. కానీ శాంతికి తెలుపు రంగును గుర్తుగా పెట్టుకున్నారు.
2) వీళ్ళ మూలభాషయిన సంస్కృత ఉచ్ఛారనే గొప్ప. వీళ్ళ దేవతలు సంస్కృతములోనే ఉచ్ఛరిస్తారని ఒక వినికిడి.
3) వీళ్ళ దిక్కు తూర్పు.
4) వీళ్ళ మతపెద్దలు శాఖాహారులుగా ఉంటే ఎక్కువ గౌరవం వాళ్ళకు లభిస్తుంది.
5) దేవుని పేరుమీద శాఖాహారమైన నైవేద్యం గానీ, మాంసాహారమైన బలులు గానీ ఇవ్వాలి. మ్రొక్కుబడులు తీర్చుకోవాలి.
6) ఉపదేశము పొందాలి.

**ఇంజీల్ గ్రంథ ప్రజలు :-**

1) వీళ్ళరంగు శాంతికి గుర్తుగా తెలుపు రంగును పెట్టుకున్నారు. కానీ పసుపుపచ్చని రంగుగల నీరును ప్రత్యేకించుకున్నారు.
2) వీళ్ళ మతపెద్దల ఉచ్ఛారణ మొత్తము ఒకే రకమైన స్వరాలను పెంచడము, తగ్గించడము జరుగుతుంది. పాస్టర్లందరూ ఇంచుమించు అదే ఉచ్ఛారణ ఉపయోగిస్తారు.
3) వీళ్ళ దిక్కు దక్షిణం.
4) వీళ్ళ ప్రభువు యొక్క శరీరము బ్రెడ్‌గా, రక్తం ద్రాక్షరసంగా సేవించడము ఆచారము.
5) చర్చీలలో కానుకలు, దక్షిణ భాగాలు ఇవ్వాలి.
6) "బాప్తిస్మం" పుచ్చుకోవాలి.

## ఖుర్ఆన్ గ్రంథ ప్రజలు :-

1) వీళ్ళరంగు తెలుపే కానీ ఎరుపు, పచ్చవాడతారన్న వినికిడి.
2) వీళ్ళ మూల భాషయిన అరబ్బీ భాష ఉచ్చారనే గొప్ప. ఏడు స్వరాలలోనే ఖుర్ఆన్ ఉచ్ఛరించమని దేవుడు ఆదేశించాడని వినికిడి.
3) వీళ్ళ దిక్కు పడమర.
4) వీళ్ళు మాంసాహారులుగా, శాఖాహారులుగా ఉన్నా ఒక వినికిడి ప్రకారము ఆవుమాంసము తినకపోయినా చిటికెనవేళ్ళన్నా ముంచాలని అంటారు.
5) ఒక జంతువును అల్లా పేరుమీద బలిఇస్తే అది మనల్ని స్వర్గానికి పోయే దారిని దాటిస్తుంది.
6) కలీమా (కల్మా) చదవాలి.

## విశ్వాస ధర్మ ప్రజలు :-

1) 2వ సూరా 138వ ఆయత్ **(2-138) "అల్లాహ్ రంగును స్వీకరించండి. అల్లాహ్ రంగుకన్నా మంచి రంగు ఎవరిది కాగలదు? మేము మాత్రము ఆయన్నే ఆరాధిస్తాము."**

2) 2వ సూరా 148వ ఆయత్‌లో **(2-148) "ప్రతి ఒక్కడూ ఏదో ఒక దిక్కుకు తిరుగుచున్నాడు. కాబట్టి మీరు సత్కార్యాలలో మించి పోయేందుకు ప్రయత్నించండి. మీరు ఎక్కడున్నా సరే అల్లాహ్ మిమ్మల్ని సమీకరిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతి వస్తువుపై అధికారము కలవాడు."**

3) 2వ సూరా 115వ ఆయత్ **(2-115) "తూర్పు పడమరలకు**

www.thraithashakam.org

**అధిపతి అల్లాహ్‌యే** మీరు మీ ముఖాన్ని ఏ వైపుకు త్రిప్పినా, అటు అల్లాహ్ సమ్ముఖం లభిస్తుంది. నిస్సందేహంగా అల్లాహ్ విస్తృతికలవాడు, సర్వమూ తెలిసినవాడు."

4) 55వ సూరా 17వ ఆయత్‌లో : **(55-17) "రెండు తూర్పులకూ ప్రభువు (ఆయనే), రెండు పడమరలకూ ప్రభువు (కూడా ఆయనే)"**

5) 73వ సూరా 9వ ఆయత్ **(73-9) "ఆయన తూర్పు-పడమరలకు ప్రభువు, ఆయన తప్ప వేరొక ఆరాధ్యదైవము లేదు. కాబట్టి నీవు ఆయన్నే నీ కార్యసాధకునిగా చేసుకో."**

6) 30వ సూరా 22వ ఆయత్‌లో **(30-22) "భూమ్యాకాశాల సృష్టి, మీ భాషల్లో రంగుల్లో ఉన్న వైవిధ్యము కూడా ఆయన (శక్తి) సూచనలలోనివే. జ్ఞాన సంపన్నుల కోసము ఇందులో పలు సూచనలు ఉన్నాయి."**

7) 22వ సూరా 37,38వ ఆయత్‌లలో **(22-37,38) "వాటి మాంసం గానీ, రక్తంగానీ అల్లాహ్‌కు చేరవు! అయితే మీలోని భక్తి పరాయణత (తఖ్వా) మాత్రము ఆయనకు చేరుతుంది. ఈ విధంగా అల్లాహ్ ఈ పశువులను మీకు లోబరిచాడు, ఆయన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతగా మీరు ఆయన గొప్పదనాన్ని కొనియాడటానికి! (ఓ ముహమ్మద్!) సదాచార సంపన్నులకు సంతోషవార్త వినిపించు" "నిశ్చయంగా అల్లాహ్ నికార్సయిన విశ్వాసుల నుండి శత్రువులను పారద్రోలుతాడు. విశ్వాస ఘాతకులైన కృతఘ్నులను అల్లాహ్ ఎప్పటికీ ఇష్టపడడు"**

8) 2వ సూరా 168వ ఆయత్‌లో **(2-168) "ప్రజలారా! భూమిలోని**

**ధర్మసమ్మతమైన, పవిత్రమైన వస్తువులన్నిటినీ తినండి. కానీ షైతాన్ అడుగుజాడలలో మాత్రము నడవకండి. వాడు మీకు బహిరంగ శత్రువు."**

9) 2వ సూరా 173వ ఆయత్‌లో **(2-173) "అల్లాహ్ మీ కొరకు నిషేధించినవి ఇవే, చచ్చిన జంతువులు, (ప్రవహించిన) రక్తము, పంది మాంసము ఇంకా అల్లాహ్ తప్ప ఇతరుల పేరు ఉచ్ఛరించబడినది. ఎవరయినా ఉద్దేశ్యపూర్వకంగా కాకుండా, హద్దులను అతిక్రమించ కుండా గత్యంతరము లేని స్థితిలో తింటే పాపముకాదు! నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, జాలి చూపించేవాడు."**

పైన మూడు గ్రంథాల ప్రజలలో, మూడు రకాలుగా తమ ఆచరణలు ఎలా ఉన్నాయో తెలిపాము. వాటిని గురించి దేవుడు తెల్పిన వివరణ కూడా ఆయత్‌ల రూపంగా చూపాము. అన్ని రంగులకన్నా మంచిరంగు అల్లాదేనని 2వ సూరా 138వ ఆయత్‌లో దేవుడు చెప్పడము జరిగింది. మనము పుట్టినప్పటినుండి చనిపోయేవరకూ ఏ దృశ్యమును చూడాలన్నా కంటితోనే చూస్తాము. ఈ కంటికి కనిపించునది వెలుతురు, వెలుతురు సూర్యకిరణముల వలన ఏర్పడుచున్నది. ఒక సూర్యకిరణమును విడదీసిన ఏడురంగులుగా విభజింపబడును. వర్షాకాలము ఇంద్రధనస్సు అను ఏడురంగుల అర్ధవలయమేర్పడుట చూచియే ఉందుము. ఏ రంగును చూడాలన్నా వెలుతురులోనే చూడవచ్చు. ఆ వెలుతురునిచ్చేవాడు సూర్యుడు. సూర్యునికి వేడి, వెలుతురు ఇవ్వడానికి కావలసిన శక్తినిచ్చినవాడు దేవుడే కదా! కళ్ళు మూసుకున్నా రంగులు కనబడతాయి కదా! మనకు వచ్చే కలలో కూడా రంగులుంటాయి కదా! అని అనుకుంటే నువ్వు కళ్ళు మూసుకున్నప్పుడు ఎంతోకొంత అక్కడ వెలుతురు ఉంటేనే కదా! కల

అనేది కనబడుతుంది. కాబట్టి వెలుతురు అంటే శరీరము బయట ఉన్నా, శరీరము లోపల ఉన్నా వెలుతురే కదా! ఆ వెలుతురువల్లే నీకు రంగులు కనిపిస్తున్నవి అని చెబుతున్నాము. ఎన్ని రంగులు, దృశ్యాలు ఉన్నా, చూచే కళ్ళు రెండే కదా! రెండు కళ్ళున్నా చూచే చూపు ఒక్కటే కదా! అన్ని రంగులను సృష్టించినవాడు దేవుడు ఒక్కడే. మా ఆచారము ప్రకారము మాకు గుర్తుగా ప్రత్యేకించి దేవుని జ్ఞానానికి దగ్గరగా ఉండే రంగును పెట్టుకున్నాము అని అనడములో తప్పులేదు. కానీ ఈ రంగునే ధరించాలి, ఈ విధంగానే కట్టు, బొట్టు ఉండాలి, ఇలా చేస్తేనే దేవుడు తెలియబడుతాడు అన్న విధానము తప్పు. ఇది మేము చెప్పునది కాదు. బ్రహ్మవిద్యా శాస్త్రము ప్రకారము తప్పగును. అలాగే 'ప్రత్యేకించి ఒక దిక్కున మొక్కితేనే దేవుడు తెలియబడుతాడు' అని 'మా మతములో ఉన్నవారంతా ఈ దిక్కునే మొక్కాలి వేరే మతమువారి దిక్కును మొక్కకండి' అని అనడము ఎంతవరకు సబబో తర్వాత పేజీలో వివరణ చూచి మీరే తెలుసుకోండి...

1) భూమి గుండ్రంగా ఉంటుంది కాబట్టి మనకు అర్థము కావడానికి ఎనిమిది ప్రాంతాలను 8 రకాల అంకెలతో గుర్తించడము జరిగింది. ఏ ప్రాంతములో తూర్పు, పడమర వస్తున్నవో చూద్దాము. అయితే భూమి తన చుట్టు తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరుగుతుంది అను ధర్మం ప్రకారము.

2) 1 నుండి 8 నంబర్ ప్రాంతాల వారికి వరుసగా తూర్పులు రావడము జరిగింది. అలాగే ఆ నంబర్‌కి వ్యతిరేఖముగా ఉన్న ప్రాంతాల వారికి పడమరలు వరుసగా రావడము జరిగింది. అయితే ఒక్కోప్రాంతము వారికి వరుసగా ముందు, వెనుకగా తూర్పులు రావడము జరిగింది.




భూమికి ప్రతి దిశన తూర్పురావడము జరిగింది. అలాగే ప్రతి దిశ పడమర రావడము జరిగింది.

3) భూమి తనచుట్టూ తాను తిరగడంవల్ల మనకు కాలాన్ని టైంలుగా లెక్కించుకున్నాము.

www.thraithashakam.org

ఈ భూమండలములో నివసిస్తున్న వారు అందరూ జీవులే అయినా కాలానుగుణంగా ఒక్కొక్కరికి ఒక్కో ప్రాంతాన సూర్యుని వెలుతురు తాకినప్పుడు అదే దిశ తూర్పుగా ఉంటే సూర్యుని వెలుతురు తగ్గే దిశ పడమర దిక్కుగా ఉంటే అన్ని దిశ దిక్కులు తూర్పులే అన్ని దిశ దిక్కులు పడమరలే. ప్రతి జీవులకు ప్రాంతాలవారిగా కాలానుగుణంగా దిశని దిక్కుగా నిర్ధారించిన సూర్యుడు ఒక్కడే అయినట్లు, సర్వమానవ జాతికి ప్రాంతాల వారిగా కాలానుగుణంగా ఒకే ధర్మములను తన జ్ఞానరూపములో దిశ, నిర్ధేశాలను నిర్ణయించి పెట్టిన దేవుడు ఒక్కడే. సూర్యుడొక్కడే భూమండలానికంతా వెలుగు, వేడి ఎట్లు ప్రసాదిస్తున్నాడో, అదే విధంగా సర్వ శరీరాలకు దేవుడు శక్తిని, బ్రతకడానికి కావలసిన యుక్తిని ప్రసాదిస్తున్నాడు. సూర్యునినుండి వెలువడిన కిరణాలు ఏ విధంగా చీకటిని ప్రారదోలుతాయో, దేవుని నుండి వెలువడిన జ్ఞానకిరణాలు అజ్ఞానాన్ని ప్రారదోలుతాయి. అజ్ఞానమనే చీకటిలో ఏ వస్తువులు ఎక్కడున్నవో, ఏ దారి ఎటుపోతుందో తెలియకుండా ఉన్నవి. జ్ఞానమనే వెలుగులో ఏ భావము ఎలా ఉందో, ఏ మార్గము దేవున్ని చేరుతుందో ప్రస్ఫుటమవగలదు. సూర్యుడొక్కడే గ్రహాలను తన చుట్టూ తిప్పుకొన్నట్లు, దేవుడొక్కడే సర్వ శరీరాల మధ్య భాగమున ఆత్మరూపములో ఆధారమై యున్నాడు. తన శరీరానికి శక్తిని ప్రసాదించిన దేవుడే, సర్వశరీరాలకు శక్తిని ప్రసాదించినవాడని తెలిసినవారు ఎవ్వరూ భేదాభిప్రాయాలను కలుగజేయరు.

ఏ ప్రాంతములో జీవించేవారు ఆ ప్రాంతానికి అనుసరించి బట్టలు ధరించాల్సి వస్తుంది. ఒక్కో ప్రాంతములో నీళ్ళు దొరకవు (ఎడారి ప్రాంతాలలో), ఒక్కోప్రాంతంలో అతిఉష్ణము (ఆఫ్రికాలో)గా, ఒక్కో ప్రాంతం

అతిశీతలం (మంచుతో కప్పబడి ఉండడం)గా, అతి వర్షాభావ ప్రాంతం (చిరపుంజి)లో ఆ ప్రాంతాల కనుగుణంగా ధరించాల్సి వస్తుంది. అంతేకాని వేషధారణనుబట్టి వీడు దేవునికి విధేయుడు అని నిర్ధారించలేము. ఈ రకంగా వస్త్రధారణ ధరిస్తేనే దేవునికి ఇష్టులు అంటే అది శాస్త్రబద్ధమైన మాటకాదు. మానవులు ఏ రకమైన దుస్తులు ధరించినా అనుభవాలు వేరువేరుగా ఉంటాయి. మన శరీరములో చర్మము స్పర్శజ్ఞానాన్ని కలిగి ఉంది. దానికారణంగా మనము ధరించే గుడ్డ యొక్క స్పర్శ మనకు తెలుస్తుంది. ఈ చర్మము ఆరు స్పర్శలను కలిగి ఉంది. శీతలము, ఉష్ణము, గరుకు, నునుపు, గట్టి, మెత్తని ఆరు స్పర్శలు గలవు. ఒకదానికొకటి వ్యతిరేఖముగా ఉంటూ వాటివాటి ప్రత్యేకతలను తెలియజేసుకొనుచున్నవి. మూడు జతల స్పర్శలను జీవునికి నిత్యము చర్మమువల్ల తెలియుచున్నవి.

"మీ ఆచరణలను ఆయన చూస్తాడు" అంటే ఇక్కడ బయటి ఆచరణలు కావు, నీ హృదయములో ఆయన మీద భక్తి, శ్రద్ధా ధర్మాలను అనుసరించి నడవడము. ధర్మాచరణ బయట అనుసరించేది కాదు. శరీరము లోపల అనుసరించే విధానము. హృదయంలో భక్తి, శ్రద్ధ లేనివాడు, శరీరములో ధర్మాచరణ విధానము తెలియనివాడు, శరీరము బయట ఎన్ని ఆచరణలను అమలు చేసినా దేవునికి వాడు ఇష్టుడు కాదు.

**భగవద్గీత దైవాసుర సంపద్విభాగ యోగము 23వ శ్లోకము...**

*శ్లో॥ 23 : యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।*
*న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥*

*(జీవాత్మ)*

**భావము :-** శాస్త్రవిధుల విడిచి సంచరించుచు నుండు నిచ్చ వచ్చినట్టు

లేనరుండు అట్టివాఁడు సిద్ధి నందఁడు; సుఖములఁ బడయ లేఁడు; గనఁడు పరమపదము.

అలాగే చెవికి సప్తస్వరములను ఏడు శబ్దములు వినిపించుచున్నవి. ఎన్నో రాగములున్ననూ అన్నియూ ఏడు శబ్దముల వలన పుట్టినవే. ఆ ఏడు స,రి,గ,మ,ప,ద,ని అను శబ్దముగా ఉన్నవి. ఫలానా స్వరంలోనే దేవుని మాటలను పలుకవలెనని నియమము ఏమిటి? అన్ని స్వరాలనూ గొంతులో నుంచి పలికించేవాడు ఒక్కడే కదా! మానవులకైతే ఈ స్వరంతో, ఈ భాషలోనే పలకాలని నియమ నిబంధనలు పెట్టవచ్చును. ఆకాశములోని ఉరుములది ఏ స్వరము? జలపాతాల శబ్దము ఏ స్వరము? సముద్రపు హోరు ఏ స్వరము? అన్ని స్వరాలను పుట్టించినవాడు ఒక్కడే. మంచి సంగీత పండితుడి గొంతునుండి పుట్టిన స్వరం ఆయనిచ్చినదే. గాడిద గొంతునుండి పుట్టిన స్వరమూ ఆయనిచ్చినదే. స్వరాలలోని భేదాలను ఎంచక సర్వస్వరాలను సృష్టించినవాడు ఒక్కడేనని తలవండి. శరీరములోని జీవుడు చెవిద్వారా శబ్దములను గ్రహించగలుగుతున్నాడు.

ఇకపోతే ఆహార విషయానికొస్తే ఏ ప్రాంతములో జీవించేవాళ్ళకు ఆ ప్రాంతానికి అనుగుణంగా తిని బ్రతకవచ్చునుగానీ, ఇవి తింటేనే దేవునికి విధేయులని తినకపోతే అవిశ్వాసులని దేవుడు ఎక్కడా నిర్ధారించలేదు. మనకు రుచిని తెలుపు నాలుకకు ఆరు రుచులు గలవు. అవి కూడా మూడు జతలుగా ఉంటూ జతలలో ఒకదానికొకటి వ్యతిరిక్తముగా ఉన్నవి. అవి చేదు, తీపు, ఉప్పు, పులుపు, కారము, వగరు అనునవి నాలుకకు రుచులుగా గలవు. ఈ రుచులనే జీవుడు నాలుకనుండి అనుభవిస్తున్నాడు. మనకు తెలిసిన కోతి శాఖాహారిగా అందరికీ తెలుసు.

అదే కోతి కొన్ని అడవులలో ఆ ప్రాంతపు అవసరాన్నిబట్టి మాంసాహారిగా కూడా ఉన్నది. అది మాంసము తిన్నది, అది కోతిజాతే కాదు అని అనగలమా! మన అవసరాన్నిబట్టి మారేది ధర్మముకాదు, దేవుడి ఆజ్ఞ (శాసనము) అంటే సృష్టి మొదటి నుండి సృష్టి అంతము అయ్యేవరకు ఎప్పటికీ ఒకేలాగా ఉంటుంది. పైగా దేవుడు నిర్ధారించిన ధర్మమును సృష్టిలో ఏ వస్తువు కాదనలేదు. ఉదాహరణకు నిప్పుకి కాలే ధర్మము ఉంది, అది ఎక్కడవున్నా అన్నింటినీ నాశనము చేస్తుంది. ఆ నిప్పు వీడు పసివాడే వీడిని కాల్చవద్దు, వీడు మంచివాడు వీడిని కాల్చవద్దు, వీడు చెడ్డవాడు వీడిని కాల్చివేయాలి అని ప్రేమగానీ, ద్వేషముగానీ ఉండదు. ఎక్కడ అగ్ని వుంటుందో అక్కడ అన్నింటినీ కాల్చివేస్తుంది, అదీ ధర్మమంటే. ఇంకా ఈ అగ్నే మన శరీరములో సూక్ష్మరూపములో జఠరాగ్ని (ఆకలిమంట) ని వెలిగించి అందులో పడ్డ అన్నము, ఏ పద్ధామునైనా కాల్చి నాశనము చేస్తుంది.

**ఇదే సమాచారము భగవద్గీత పురుషోత్తమ ప్రాప్తి యోగము 14వ శ్లోకములో...**

*శ్లో॥ 14 : అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।*
*ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥*

*(ఆత్మ)*

**భావము :-** అన్నిప్రాణులదేహంబులందు నేన యగ్నిదేవుండ నై వాని నాశ్రయించి యలచతుర్విధభక్ష్యంబు లఱుగఁ జేతుఁ బ్రాణము నపానవాయువుల్పరఁగఁ జేసి.

తినే ఆహారము నాలుగు రకాల అధర్మాలకు గుర్తుగా, దానములు, యజ్ఞములు, వేదాధ్యయనములు, తపస్సులు ఉండగా కడుపులోని జఠరాగ్ని మూడు ధర్మాలకు ప్రతీకగా ఉన్నవి.

ఇక నైవేద్యాలు, మ్రొక్కుబడులు, కానుకలు, దక్షిణలు, బలులు ఇవన్నీ ఇస్తే దేవునికి ఇష్టులౌతారని మూడు గ్రంథాలలో ఎక్కడా చెప్పలేదు. దేనిని మీరు నైవేద్యాలుగా, దక్షిణలుగా, కానుకలుగా దేవునికి సమర్పిస్తారో కొంచెము క్రింద చూడండి. ఒక పంట పండి మనకు చేతికి రావాలంటే దేవుని ఆధీనములో ఉన్న పంచభూతాల సాయంలేనిదే మనకు పంట చేతికిరాదు. ఉదాహరణకు మన పంట పెరుగుదలకు భూమి సాయ పడుతుంది. ఎక్కువగా వర్షాలు పడకుండా, వరదలు రాకుండా నీరు సాయపడుతుంది. పంటకు ఏ చీడ, పీడ రాకుండా సూర్యకిరణాల రూపములోవున్న అగ్ని సాయపడుతుంది. తుఫాను గాలులు వీచకుండా గాలి సాయపడుతుంది. పంటకు రోగాలు, తెగుళ్ళను తెచ్చిపెట్టే మేఘము అవసరాన్ని బట్టి పంటకు తెగుళ్ళను రానీయకుండా ఆకాశతత్త్వమే మేఘ రూపములో సాయపడుతుంది. ఒకరైతు కొంత డబ్బును పంటకు వ్యయము (ఖర్చు) చేయగా పంచభూతాలు తనకు కొంతకాలానికి అతను ఖర్చు పెట్టిన డబ్బుకు రెండింతలుగా దేవుని ఆజ్ఞ ప్రకారము ఎంతసాయం చేయాలో ఆ రైతుకు అంతేసాయము చేస్తున్నవి. కాబట్టి వ్యయ+సాయం= వ్యయసాయం కాలక్రమేపీ వ్యవసాయంగా పలకడములో మార్పు సంతరించుకుంది. మీరు చెప్పేది భలే బాగుంది! మేము కష్టపడి, ఎంతో డబ్బు ఖర్చుచేసి, ఎరువులు, మందులు వాడితే కదా! ఆదాయము వస్తుండేది అని అంటే మీరు ఎంత కష్టపడినా, డబ్బు ఎంత ఖర్చు చేసినా, పంట చేతికి వచ్చే సమయానికి ఒక పెద్ద వరదో, అతివర్షపాతమో, తుఫానో

www.thraithashakam.org

వస్తే అంతా వృథాయేకదా! ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగా తన భూతాల ద్వారా సాయం చేసింది దేవుడే కదా! ఈ మాట నేను చెప్పడములేదు, నాకు ఏమీ తెలియదు. ఖుర్ఆన్ గ్రంథములో 57వ సూరా 3వ ఆయత్‌లో **(57-3) "ఆయనే మొట్టమొదటివాడు మరియు చిట్టచివరివాడు మరియు ప్రత్యక్షుడు మరియు పరోక్షుడు ఆయనే మరియు ప్రతి దాని గురించి జ్ఞానముగలవాడు."** వ్యయసాయము చేసేవారికి పంచభూతాలు సహకరిస్తాయి అనవచ్చు. కంప్యూటర్లు, శాస్త్రవేతలకు భూతాలెలా సహాయపడుతున్నాయి అంటే ఉదాహరణకు జ్ఞానము, ఊహ, స్మృతి నా వలననే కల్గుచున్నాయి.

**భగవద్గీత పురుషోత్తమ ప్రాప్తియోగము 15వ శ్లోకమున...**

*శ్లో॥ 15 : సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతిర్ జ్ఞానమపోహనం చ ।*
*వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో వేదాంతకృద్వేదవిదేవ చాహమ్ ॥*
*(ఆత్మ)*

**భావము :-** ఏ నఖిలభూతముల నుందు హృదయపీఠి; నావలనఁ గల్గు స్మృతియు జ్ఞానంబు నూహ; లెఱుకపఱచును వేదంబు లెల్ల నన్నె; వేద ఫలదాతయును వేదవిదుఁడ నేన.

ఇంకా గుణాలలో ఒక గుణమైన ఆశ అను గుణ ప్రేరేపణ వలన, దేవుడా! నువ్వు మాకు ఇది చేసిపెట్టు, నీకు మేము మొక్కుబడి కానుకలు, దక్షిణలు, నైవేద్యాలు అర్పిస్తామని చెప్పడము ఎంత సమంజసమో మీరే ఆలోచించుకోండి. మీరు నన్ను పుట్టించు దేవుడా అంటేనే దేవుడు ఈ సృష్టిలో మిమ్మల్ని పుట్టించాడా! పుట్టించినవాడికి పోషించడము తెలియదా!

అదీ ఒక వయస్సుకు వచ్చిన తర్వాత అడగడము జరుగుతుంది కదా! ఆ వయస్సుకు వచ్చేవరకు సర్వ జీవరాసుల బాగోగులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయనే కదా! చూస్తున్నది. మరి దేవుని మీద సందేహము ఎందుకు? పరమ, పరిశుద్ధ, పవిత్ర జ్ఞానము మీదగ్గర లేనందువలననే ఈ సందేహాలు తలెత్తుతాయి. అందుకే దేవుడు నేనున్నాననీ, మీకేం కాదనీ తన జ్ఞానము చెప్పవలసి వచ్చినది. **భగవద్గీత రాజవిద్యా రాజగుహ్యాయోగము 10వ శ్లోకమున.**

*శ్లో॥ 10 : మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ ।*
*హేతునానేన కౌంతేయ! జగద్విపరివర్తతే ॥*

*(పరమాత్మ)*

**భావము :-** అవని నేను బ్రకృతికధ్యక్షత వహింప జగతిఁ గలుగు భూతజాల మెల్ల; నట్టిహేతువుననె యర్జునా! జగము చ క్రంబువోలెఁ దిరుగఁగలుగు నెపుడు.

**ఇంకా పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథములో ఎలా ఉందో చూడండి.**

10వ సూరా 31వ ఆయత్‌లో **(10-31) "ఆకాశము నుండి, భూమి నుండి మీకు ఉపాధిని సమకూర్చే వాడెవడు? చెవులపై, కళ్ళపై పూర్తి అధికారము కలవాడెవడు? ప్రాణమున్న దానిని ప్రాణము లేని దానినుండీ, ప్రాణము లేని దానిని ప్రాణమున్న దానినుండి వెలికితీసే వాడెవడు? సమస్త కార్యాల నిర్వహణకర్త ఎవరు? అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు అల్లాహ్‌యే" అని వారు తప్పకుండా చెబుతారు. మరలాంటప్పుడు మీరు (దేవుని శిక్షకు) ఎందుకు భయపడరు?"**

34వ సూరా 39వ ఆయత్‌లో **(34-39) "(ఓ ప్రవక్తా!) వారికి చెప్పు, నా ప్రభువు తన దాసులలో తాను తలచినవారికి ఉపాధిని విస్తృతపరుస్తాడు, మరి తాను తలచిన వారికి కుదిస్తాడు. అల్లాహ్ మార్గములో మీరు ఏది ఖర్చు చేసినా ఆయన దానికి (సంపూర్ణ) ప్రతిఫలము ఇస్తాడు. ఆయన అందరికన్నా ఉత్తమ ఉపాధిప్రదాత."**

67వ సూరా 21వ ఆయత్ **(67-21) "ఒకవేళ ఆయనగనుక తన ఉపాధిని నిలిపివేస్తే మరి మీకు ఉపాధిని ఇచ్చేవాడెవడో చెప్పండి? (ఎవరూ లేరు) కానీ వీరు (ఈ అవిశ్వాసులు) మాత్రము తమ తలబిరుసుతనంపై, పలాయనంపై పాతుకుపోయారు?"**

ఈ విధముగా దేవుడు మనకిచ్చిన దానిని మనము విపరీతమైన ఆశలకులోనై కోర్కెలు కోరను మొదలుపెట్టి, మనము సంపాదించిన దాంట్లోంచి దేవుడికి కానుకలు, దక్షిణలు, నైవేద్యాలు ఇలా ఎన్నో రూపములో మేము నీకు ఇస్తున్నాము అనడము ఏమిటి? దేవుడు ఇచ్చేవాడే కానీ పుచ్చుకునేవాడు కాదు. అసలు దేవునికి నువ్వు ఇవ్వడానికి ఇది నాది అనేది ఏమైనా నీ దగ్గర ఉందా! ఇంకా ఆయన ప్రసాదించిన దాంట్లోనుంచి ఆయన మార్గములో ఖర్చు (జకాత్) పెట్టాలి. ఆయన మార్గములో ఖర్చుపెట్టడమంటే దానాలు, బలులు ఇవ్వడము కాదు. ఆయన ఏ జ్ఞానాన్నైతే బోధించాడో, ఏ జ్ఞానము తెలియజేయడానికి తనదగ్గర నుంచి దూతను పంపాడో, ఏ జ్ఞానము ప్రజలు అర్థము చేసుకోవడానికి ప్రవక్తలను పంపాడో ఆ జ్ఞానము ప్రజలందరికీ తెలిసేలా జ్ఞానమార్గములో డబ్బులను ఖర్చు చేయాలి, అంతేగానీ ప్రజలకు దానాలు చేసి, నిరుపేదలయిన ప్రజలకు మాంసము పంచిపెట్టి, దేవుని మార్గములో ఖర్చు పెడుతున్నామని

అనుకోవడము అజ్ఞానము. దానాలు అధర్మాలు కావున కర్మానుసారంగా దానము చేయవలసివస్తే ధర్మాచరణ ప్రకారము దానము చేయమని చెప్పాడు. కానీ దానము చేయడమువల్ల నేను తెలియబడుతాను అని ఎక్కడా చెప్పలేదు. నీతి, న్యాయం, దానం, దయ, ప్రేమ మొదలయినవి అన్నీ ప్రపంచా సంబంధించినవి. జ్ఞానము, అజ్ఞానము, ధర్మము, అధర్మము ఇవన్నీ దేవునికి సంబంధించినవి ఈ రెండిటినీ ఒకదానికొకటి ఎప్పుడూ కలపవద్దు. దీని ఉదాహరణదగా "బ్లేడు, అంపము" అనే కథలో వివరించాము. ఈ రెండింటికీ తేడా కూడా సందర్భానుసారంగా తప్పక తెలియజేస్తాడు దేవుడు. తినే తిండికూడా ధర్మాచరణ ప్రకారమే తినమన్నాడు. అంటే ఈ సంపాదన నాది, నా చేత్తో నా కంచంలో నా ఇష్టప్రకారము నేను తింటున్నాను అనే అహమును వీడి, ధర్మాచరణ ప్రకారము మూలాన్ని గ్రహించి దేవుడు ప్రసాదించిన దాంట్లోంచి దేవుడు కదిలించి నడిపించే శక్తిని ఈ శరీరానికి ప్రసాదించి కర్మానుసారంగా నాకు ఈ తినే తిండియని, నా శక్తి ప్రమేయం ఏమీ లేకుండానే తినిపిస్తున్నాడు. ఆ రుచి నాకు అందించాడు. ఇది ధర్మాచరణ ప్రకారము తినడమే. అంతేకానీ కొన్ని వస్తువులు తినమని కొన్ని వస్తువులు వదలమని దేవుడు ఎక్కడా చెప్పలేదు. దేవుడు చెప్పిన శ్లోకములుగానీ, వాక్యములుగానీ, ఆయత్‌లుగానీ శరీరములోపలకి చూచుకొనువాడే నిజమైన జ్ఞాని, అంతేకానీ శరీరము బయట ధర్మాచరణయని దేవుడు ఎక్కడా చెప్పలేదు. శరీరము బయటి విషయాలు నీతి, న్యాయము, శుభ్రత, అపరిశుభ్రత, మంచి, చెడు, వేషము, వస్త్రధారణ మొదలైనవి అంతా ప్రపంచ సంబంధమైనవి. దేవుడు చెప్పిన శ్లోకాలుగానీ, వాక్యాలుగానీ, ఆయత్‌లుగానీ శరీరము బయటికి ఎవరైనా కల్పించి చెబుతున్నారంటే, అది దేవుని జ్ఞానముకాదను

సూత్రం గుర్తు పెట్టుకొనవలెను. ధర్మాలతో అధర్మాలుకలవటము దేవునికి తెలియదా! అంటే దేవునికి అంతా తెలుసు.

47వ సూరా 3వ ఆయత్‌లో **(47-3) "ఇలా ఎందుకు జరిగిందంటే అల్లాహ్‌ను తిరస్కరించినవారు అసత్యాన్ని అనుసరించగా, విశ్వాసులేమో తమ ప్రభువు నుండి వచ్చిన సత్యాన్ని అనుసరించారు. ఇలాగే అల్లాహ్ మానవులకు వారి స్థితిగతులను తెలియపరుస్తాడు"** ఈ విధానమంతా సృష్టి మొదటనే దేవుడు నిర్ణయించి పెట్టాడు.

ధర్మాలననుసరిస్తే దేవుడు తెలియబడతాడు కానీ, బలులను ఇచ్చి, బలియిచ్చిన పశు వేమనల్ని స్వర్గానికి తీసుకుని పోతుంది అనీ, దీని మాంసము పేదలకు పంచితే దేవుడికి ఇష్టులౌతారని అనుకోవడము అవివేకం. ఇంకా ఈ పశువును మనకు ఆహారంగా దేవుడు ప్రసాదించాడు. ఎవరికి ఏ ఆహారాన్ని ప్రసాదించాలో ఆయనకు బాగా తెలుసు అని ఆ ఆహారాన్ని స్వీకరించడము ధర్మ సమ్మతము.

ఈ విధముగా దేవుడు చెప్పిన అర్థవంతమైన భావాన్ని అపార్థంగా అర్థము చేసుకొని మూడు గ్రంథాల ప్రజలు మూడు భావాలను కలిగి ఉన్నారు. దేవుడు చెప్పినదంతా శరీరములోపలికి చూచుకొనుటయే ధర్మం అని తెలియక శరీరము బయట అంతా చూచుకొని అధర్మంగా జీవిస్తున్నారు.

ఇది బాగుంది మమ్ములను "అధర్మంగా జీవిస్తున్నారు" అని అంటారా! నేను ఏమీ వ్రాయడం లేదు తోలేవాడు తోలుతుంటే, తోలబడే దానిగా నేనున్నాను మా ఇద్దరికీ సాక్షిగా దేవుడున్నాడనీ, మీరు వ్రాస్తూ నేను వ్రాయడం లేదు అనడమేమిటి? మీకు కొంచెం అయినా ఇంగిత

జ్ఞానము ఉందా? చెప్పాల్సినదంతా చెప్పుకుంటూ పోతూ నాకేమీ తెలియదని నాటకమాడుతున్నారా? అని మీరు నన్ను ప్రశ్నించవచ్చు.

దానికి నా సమాధానంగా నేను బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము ప్రకారము ఇప్పటి వరకు మా గురువుగారు అందించిన శాస్త్రబద్ధమేన జ్ఞానము ప్రకారము చెప్పడము జరిగింది. కానీ మీరు ప్రపంచ విధానాన్ని అనుసరించి నన్ను ఈ ప్రశ్నలు అడుగుతున్నారు కాబట్టి మన భారతదేశ చట్టము ప్రకారము భావప్రకటన చేసే హక్కు భారతదేశ ప్రతి పౌరుడికీ ఉంది. కానీ ఇతరులలో భేదాభిప్రాయాలను కలుగజేసేలాగా లేకుండా ఎవరినీ పరోక్షంగానైనా, ప్రత్యక్షంగానైనా, పరువు నష్టానికి గురయ్యే విధానంగా లేకుండా చేయవచ్చు అని విని వున్నాను. నేను ఎటువంటి భేదాభిప్రాయాలను కలుగజేయటంలేదు. కుల,మత,వర్గ,వేష,భాష,దేశ,స్వర, స్వర్గ, ఆచారవ్యవహార, సాంప్రదాయములను ఇంకా దేవుడి గురించి భేదా భిప్రాయాలు వీడండి. 'మన అందరి దైవం ఒక్కటే' అని ఉన్న విషయమునే చెబుతున్నాను కానీ ఎక్కడా ఈ మతము గొప్ప, ఈ గ్రంథము గొప్ప అని ఏ దాని గురించి భేదాభిప్రాయంగా చెప్పడము లేదు, పైగా మీ స్థూలమైన ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు, ఆచరణలు దేవుడి కోసమనిగానీ, దేవుడు తెలియబడతాడనిగానీ మారవద్దు, అవన్నీ దేవుడు చూడడు. దేవుడు మీ హృదయంలోని సూక్ష్మమైన భక్తి, శ్రద్ధలను మాత్రము చూడగలడు. అందువలన ఎక్కడా భేదాభిప్రాయానికి తావీయకుండా చెప్పడము జరిగింది. మిమ్మల్ని ఇదే సత్యము, దీన్నే నమ్మండి అని నేననడం లేదు, నచ్చకపోతే వదలివేయండి కానీ ఒక సలహా, ఉదాహరణకు ఒక కూరను వండినప్పుడు సగంలో రుచి చూడకనే ఇది బాగలేదు అని చెప్పడము సమంజసమైన పనికాదు, పూర్తిగా చదివి అప్పుడు నచ్చకపోతే వదలి వేయండి. ఈ

www.thraithashakam.org

పుస్తకము అందరికీ నచ్చాలని వ్రాయడములేదు నాకు దేవుడు ప్రసాదించిన జ్ఞానం నుండి మదిలో మెదిలే ఊహలను ఇలా తెలపడము జరిగింది.

ఇప్పటి వరకూ మనము చర్చించుకున్న సమాచారమునుబట్టి బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రాన్ని అనుసరించి దేవుడు ఎలా ఉన్నాడు? అంటే హారములో దారము ఉన్నది కానీ కనిపించదు కదా! అట్లే దేవుడున్నాడు కానీ కనిపించడు, కనిపించునదంతయూ ప్రపంచమే, కనిపించనిదే దేవుడు. దేవుడు ఒక వస్తువు కాదు, ఒక పదార్థము కాదు, ఒక ఆకారము కాదు, ఒక పేరుకాదు, ఒక స్థానము కాదు, స్త్రీకాదు, పురుషుడుకాదు పోల్చి చెప్పుటకు ఈ ప్రపంచములో ఏ దానికీ సాటియైనవాడు కాదు. రంగు, రుచి, వాసన, ఆకారము లేనివాడు, ఇంద్రియములైన కంటికి కనిపించు దృశ్యము కాదు, చెవికి వినుపించు శబ్దము కాదు, ముక్కుకు తెలియు వాసనకాదు, నాలుకకు తెలియు రుచికాదు, చర్మమునకు తెలియు స్పర్శకాదు, ఇంద్రియాగోచరుడు అందువలన ఇంద్రియముల సంబంధ మున్న వారికి ఎవరికీ తెలియడు, ఇంద్రియ విషయములకు అతీతునిగా ఉన్నప్పుడే ఇంద్రియాతీతుడైన దేవుడు తెలియును. అందువలన ఇంద్రియ విషయములందే ఎల్లవేళల సంబంధపడి ఉన్న వారికి తెలియడు. పూల హారమునకు ఆధారమై ఉన్న దారమును హారమందే వెదికినా కనిపించినట్లు, ఎల్ల శరీరములకు ఆధారమైన దేవున్ని శరీరములందే వెదికి తెలుసు కొనదగును.

జ్ఞానేంద్రియములలో ఒకటైన ముక్కు అను పరికరము సువాసనను పీల్చగలుగుతున్నది. కానీ ముక్కుకు స్వయముగా వాసన గ్రహించు శక్తిలేదు. వాసన గ్రహించు ఘ్రాణమను తన్మాత్రయను శక్తి మరియొకటి ప్రత్యేకముగా ఉన్నది. అది లేకపోతే ముక్కు వాసనను పీల్చినను అది ఏ వాసనైనది

తెలియకుండా పోవును. అందువలన సువాసన ముక్కు ద్వారా పీల్చినను దానిని గ్రహించుశక్తి మరియొకటున్నదని తెలియవలయును. ముక్కుకు తెలియు వాసనలు రెండే రెండు ఒకటి సువానన రెండవది దుర్వాసన. ఇదే విధంగానే మన శరీరములో బుద్ధి అనునది ఒకటున్నది, అది జీవుని చుట్టూ చుట్టుకొని గుండ్రంగా ఉన్న మొదటి పొర. ఇది మన శరీరములో ఏ విషయాన్నైనా రెండు విధాలుగా ఆలోచిస్తుంది. ఒకే ముక్కు రెండు రకాల వాసనలను చూచునట్లు, ఒకే బుద్ధి రెండు రకాల పనితనమును చేస్తుంది. ఒకటి ప్రపంచ విషయాలను గ్రహిస్తే, రెండు దైవ విషయాలను గ్రహించే స్థోమత కలిగి ఉన్నది. మన శరీరములో ఉండే ఐదు జ్ఞానేంద్రియాల ద్వారా కలిగే ప్రపంచ జ్ఞానాన్ని బుద్ధి మనస్సు ద్వారా గ్రహించి జీవునికి తెలుపగా రెండు జ్ఞానేంద్రియములైన కన్ను, చెవులనుండి దైవ సమాచారాన్ని మనస్సు ద్వారా గ్రహించి బుద్ధి జీవునికి తెలుపును. పంచేంద్రియాలు ఐదు. 1) కన్ను 2) ముక్కు 3) చెవి 4) చర్మము 5) నాలుక. ఈ విధంగా ఒకే బుద్ధి ఇటు ప్రపంచ జ్ఞానాన్ని అటు దేవుని జ్ఞానాన్ని జీవునికి తెలుపును. జీవుడు అంటే నీ శరీరములో నివసించుచున్న నీవే. ఇదే విషయము...

14వ సూరా 52వ ఆయత్‌లో **(14-52) "ఈ ఖుర్‌ఆన్ సమస్త మానవుల కొరకు ఒక సందేశము, తద్వారా వారిని హెచ్చరించటానికి, అల్లాహ్ ఒక్కడే ఆరాధ్యదైవమని వారు గ్రహించటానికి, ఇంకా విజ్ఞులు గ్రహించగలగటానికి (ఇది పంపబడింది)"**

38వ సూరా 29వ ఆయత్‌లో **(38-29) "ఇదొక శుభప్రదమైన గ్రంథము. ప్రజలు దీని వాక్యాలపై చింతన చేసేటందుకు, బుద్ధి జీవులు దీనిద్వారా గుణపాఠం నేర్చుకునేందుకు మేము దీనిని నీవైపు పంపాము."**

35వ సూరా 28వ ఆయత్‌లో **(35-28) "అలాగే మనుషులలో, జంతువులలో, పశువులలో కూడా పలు రంగులు గలవి ఉన్నాయి. అల్లాహ్ దాసులలో జ్ఞానసంపన్నులు మాత్రమే ఆయనకు భయపడతారు, నిశ్చయంగా అల్లాహ్ సర్వాధిక్యుడు, క్షమాశీలి"**

ఈ విధముగా మనుషులందరికీ బుద్ధి ఉంటుంది కానీ అది ప్రపంచ జ్ఞానాన్ని, దేవుని జ్ఞానాన్ని ఇలా రెండు రకాల జ్ఞానాలను జీవునికి అందిస్తుంది. ప్రపంచ జ్ఞానసంపన్నులకు మాత్రమే దేవునిమాట అర్థము అవుతుంది అన్నది అసత్యము. ప్రపంచ జ్ఞానసంపన్నులుగా పెద్దపెద్ద శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు ఇలా ఎంతోమంది ఉన్నా, వారిది ప్రపంచ జ్ఞానము కావున వారి బుద్ధి ప్రపంచ జ్ఞానములో గొప్పగా ఉంది. దేవుని జ్ఞానమునందించు బుద్ధి దైవజ్ఞానమును జీవునికి అందించును. అటువంటి బుద్ధికలవానికే దేవుని జ్ఞానము అర్థమగును. అంతేగానీ బాగా చదువున్న వారికే అర్థము అవుతుంది అన్నమాట తప్పు. ప్రవక్తవారికి వ్రాయను, చదవను అసలురాదు కానీ దేవుడు అయన్ని ఎన్నుకోవడము జరిగింది. ఎందుకంటే ఆయన బుద్ధి దైవజ్ఞానాన్ని అందించేదిగా ఉన్నది.

కొందరు గురువులు, బోధకులు జ్ఞానేంద్రియాలకు అందనివాడిని జ్ఞానేంద్రియాలకు సంబంధించిన విషయాలనే ఆచరణలుగా చెప్పి నడిపిస్తున్నారు. పైగా ఉపదేశము పొందితేనే దేవున్ని చేరుటకు అర్హుడవు అని నియమ, నిబంధనలను పెడుతున్నారు. శరీరము లోపల ఉండే గుణాలనే కల్మషాలనుండి నీవు పరిశుద్ధుడివి కావాలి అని దేవుడు చెబితే, బయటి శుచి, శుభ్రతల గురించి బోధించుచున్నారు. 'దేవునికి నిన్ను నువ్వు సమర్పించుకో' అంటే దేవునికి శరీరము బయట ఉన్న వస్తువులను,

మాంసాలను, కానుకలను సమర్పిస్తున్నారు. ఈ మాటలు మేము చెప్పునది కాదు ఖుర్‌ఆన్ గ్రంథములో...

2వ సూరా 131వ ఆయత్‌లో **(2-131) " '(ఆత్మ) సమర్పణ చేసుకో' అని అతని ప్రభువు అతన్ని ఆదేశించినప్పుడల్లా "సకల లోకాల ప్రభువు సమక్షములో నన్ను నేను సమర్పించుకున్నాను" అని అతను సమాధానము ఇచ్చాడు."** ఇదే సమాచారము **భగవద్గీత(తౌరాత్)లో అక్షర పరబ్రహ్మ యోగము 7వ శ్లోకములో...**

*శ్లో॥ 7 : తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్యచ ।*
*మయ్యర్పితమనోబుద్ధిః మామేవైష్యస్యసంశయః ॥*
*(ఆత్మ, సాకారము)*

**భావము :-** కనుక సర్వకాలముల నీ మనసునందు నన్ను స్మరియించు చుండుము నయచరిత్ర! మనసు బుద్ధియు మత్సమర్పణ మొనర్చి చేరఁగల్గుదు నన్నె నిశ్చింతతోడ.

ఇంకా 24వ సూరా 34వ ఆయత్ **(24-34) "మేము మీ వద్దకు స్పష్టమైన ఆయత్‌లను, మీకు పూర్వము గతించిన వారి ఉదాహరణలను, భయభక్తులు గల వారికొరకు ఉపదేశాన్ని పంపాము."**

74వ సూరా 54,55, ఆయత్‌లలో **(74-54,55) "ముమ్మాటికీ కాదు (వాస్తవమేమిటంటే) ఈ ఖుర్‌ఆన్ ఒక హితబోధిని" కాబట్టి "కోరినవారు దీనిద్వారా ఉపదేశం గ్రహించవచ్చు"**

మూడు గ్రంథాలలో దేవుడు సర్వమానవాళికీ ఇచ్చిన ఉపదేశము అని ఉండగా, ఇక మతగురువుల ఉపదేశము ఎందుకో! మీరే ఆలోచించు

కోండి. ఇప్పుడు మనము ఒక ఉదాహరణ చెప్పుకుందాము. మళ్ళీ ఉదాహరణ ఎందుకు? మామూలుగా చెబితే అర్థము అవుతుంది కదా! అని మీకు ఒక అనుమానము రావచ్చును. కానీ ఉదాహరణలు, ఉపమానాలు, కథలు ఇలా ఎన్నో రకాలుగా వివరించి చెప్పునప్పుడు దైవజ్ఞానము బాగా అర్థమవుతుంది అని మా గురువుగారు నేర్పించారు. ఇదే సమాచారము పవిత్ర ఖుర్ఆన్‌లో చూడండి. 2వ సూరా 26వ ఆయత్‌లో **(2-26) "నిశ్చయంగా అల్లాహ్ దేనినీ ఉపమానంగా చెప్పటానికి సిగ్గుపడడు (కడకు) దోమ అయినా సరే, దానికన్నా అల్పమైన వస్తువు అయినా సరే! విశ్వసించిన వారు మాత్రం ఇది తమ ప్రభువు తరఫు నుంచి వచ్చిన సత్యమని భావిస్తారు. కానీ అవిశ్వాసులు "ఈ ఉపమానముల ద్వారా ఇంతకీ అల్లాహ్ ఏం చెప్పదలచుకుంటున్నాడు?" అని అంటారు. ఈ విధంగా ఆయన దీని ద్వారానే ఎంతో మందిని అపమార్గము పట్టిస్తాడు, మరెంతో మందిని సన్మార్గంపైకి తీసుకు వస్తాడు. అయితే దీని ద్వారా ఆయన అపమార్గానికి లోనుచేసేది అవిధేయులను మాత్రమే".**

ఇప్పుడు మూడు మతాలవారికి దేవుడిచ్చిన మూడు గ్రంథాలలోని కొన్ని విషయాలు ఈ విధంగా ఉన్నాయి చూడండి.

## తౌరాత్ (మూడు రాత్రులు) భగవద్గీత

1. విశ్వవ్యాప్తముగా అందరిలో ఉన్నది త్రైతము అని తెల్పునది తౌరాత్.
2. విశ్వవ్యాప్తిగనున్న అన్ని మతములలో ఇందుత్వము కలదని చెప్పునది తౌరాత్.

3. ఏ మతములోని వారికైనా మత సామరస్యము కలగాలంటే దేవుని జ్ఞానము తెలియాలంటున్నది తౌరాత్.
4. అన్ని మతములను సామరస్యముగా బోధించునది తౌరాత్.
5. అన్నిమతముల సారాంశము కల్గియున్నది తౌరాత్.
6. మంత్రములు, జపములు, ఉపవాసములు, ధ్యానములతో సంబంధము లేకుండా ఇంద్రియాతీత జ్ఞానమును బోధించునది తౌరాత్.
7. జీవునికంటే పెద్దది మరియు దేవునికంటే చిన్నది మరొకటి గలదు. అదేదో తెలుపునది తౌరాత్.
8. హిందూమతముకంటే అతీతమైన ఇందూమతమును గురించి చెప్పి అన్ని మతములవారిచేత నేను ఇందువునని (జ్ఞానినని) చెప్పించునది తౌరాత్.
9. జ్ఞాన విషయము తెలుసుకొంటే ప్రతి ఒక్కరు నేను ఇందువు కావలెనని ఆత్రుతపడులాగున చేయునది తౌరాత్.
10. జ్ఞానము తెలిసేంతవరకు ఏ మతమునకు సంబంధించినదో ఎవరికీ అర్థముకానిది తౌరాత్.
11. అణగారిపోయిన ఆచారములకు, సాంప్రదాయములకు అర్థములను తెలియజేయునది తౌరాత్.
12. శాస్త్రీయతను, అశాస్త్రీయతను తెలుపునది తౌరాత్.
13. గీతాశాస్త్ర ఆధారముతో ఆస్తికుల, నాస్తికుల వాస్తవమును తెలుపునది తౌరాత్.
14. యజ్ఞయాగాదులు, వ్రతక్రతువులు, వేదాధ్యయనములు, తపస్సులు, దైవ సమ్మతముకావని తెలుపునది తౌరాత్.

www.thraithashakam.org

15. నాలుగు కులములు లేవని నాలుగు పద్ధతులు గలవని కుల రహితమును తెలుపునది తౌరాత్.
16. జ్ఞానమును విజ్ఞానసహితముగా వివరించి చెప్పునది తౌరాత్.
17. ప్రజలకు మహాత్యములు అనవసరమని, జ్ఞానము అవసరమని తెలుపునది తౌరాత్.
18. శాస్త్రబద్ధముగాని రామాయణమును, హేతుబద్ధముగాని భాగవతమును వదలి శాస్త్రబద్ధత, హేతుబద్ధత కల్గిన తనను (గీతను) చూడమంటున్నది తౌరాత్.
19. భగవంతునికి, పరమాత్మకు, దేవునికి విడివిడిగా అర్థము, నిర్వచనము తెలుపునది తౌరాత్.
20. మతములలోని విధానమును, సిద్ధాంతములలోని సారమును, శాస్త్రములోని శాస్త్రీయతను వెదకి ఉంటే చూపునది, లేకుంటే ప్రశ్నించునది తౌరాత్.
21. వేరు మతములలోని అపార్థములకు నిజార్థమునిచ్చి జ్ఞానబోధ చేయునది తౌరాత్.
22. ఐదున్నొకటి అయిన ఆరు శాస్త్రములలోని శాస్త్రబద్ధతను చూపించునది తౌరాత్.
23. శాస్త్రముకాని విషయములు శాస్త్రములలో కలిసియున్ననూ వాటిని తీసివేసి శాస్త్రమునకు స్వచ్ఛతను చేకూర్చునది తౌరాత్.
24. శాస్త్రమును గుర్తించలేక అశాస్త్రీయమను వారికి కళ్ళు తెరిపించి శాస్త్రములోని శాస్త్రీయతను తెలుపునది తౌరాత్.
25. అజ్ఞానములోని అంధకారమును, జ్ఞానములోని ప్రకాశమును, విజ్ఞానములోని అనుభవమును వివరించి తెలుపునది తౌరాత్.

26. పూర్వముండి ఇప్పుడు లేకుండా పోయిన విజ్ఞానమును వివరించి తెలుపునది తౌరాత్.

27. శరీరమునందు పిట్యూటరీ గ్లాండ్, మిగతా ఆరు గ్రంథులకు రాజైనట్లు విశ్వమునందు బ్రహ్మవిద్యాశాస్త్రము మిగతా ఐదు శాస్త్రములకు రాజుగనున్నదని తెలుపునది తౌరాత్.

## ఇంజీల్ (బైబిలు) ద్వితీయ దైవగ్రంథము

1. మాయ (సాతాన్) లేక సైతాన్‌ను మరియు దేవుడు అను ఇద్దరిని మాత్రమే తెలుపునది ఇంజీల్.
2. దేవుని జ్ఞానము అర్థము కాకపోవడమే భూమిమీద అన్ని అనర్థములకు కారణమని తెలుపునది ఇంజీల్.
3. హింసతో ఏ మతమునూ, ఏ మనిషినీ మార్చలేమని, దేవుని జ్ఞానముతో ఎవరినైనా మార్చవచ్చని తెలుపునది ఇంజీల్.
4. దేవుడు ఒక్కడేనని అందరికంటే పెద్దయని చెప్పువారు, మా మతమని, మా దేవుడని చెప్పడము తప్పుకాదా అని విమర్శించునది ఇంజీల్.
5. ప్రభువు దేవుడు, శిలువ మాయ అని తెలుపునది ఇంజీల్.
6. సత్యమును ప్రకటించడము, అసత్యమును ఖండించడము ముఖ్యకార్యముగా పెట్టుకొన్నది ఇంజీల్.

## ఖురాన్ (అంతిమ దైవగ్రంథము)

1. నీవు నీ మతములో స్వచ్ఛమైన జ్ఞానివి కావాలని కోరుకొనేది ఖుర్ఆన్.
2. మనుజుల మతాలకతీతమైన జ్ఞానమును తెలుపునది ఖుర్ఆన్.

www.thraithashakam.org

3. దేవున్ని తప్ప ఇతర మాయను ఆరాధించవద్దని తెలుపునది ఖుర్ఆన్.
4. దేవుని జ్ఞానమను ఆయుధముతో దేవుని సైనికునిగా మారి ప్రక్కదారి పట్టిస్తున్న మాయ లేక సాతాన్ మీద పవిత్రయుద్ధము చేయాలి కానీ సాటి మనుషుల మీద కాదని తెలియజేయునది ఖుర్ఆన్.
5. నమ్మకము, మూఢనమ్మకము కావచ్చు జాగ్రత్తగా పరిశీలించమని తెలుపునది ఖుర్ఆన్.
6. మూఢనమ్మకములలో మూఢత్వమును వివరించి ఖండించునది ఖుర్ఆన్.
7. మనుషులందరికీ దేవుడు ఒక్కడే, దైవజ్ఞానము ఒక్కటేనని తెలుపునది ఖుర్ఆన్.
8. హేతువులేని హేతువాదులను, ఆస్తికత్వములేని ఆస్తికులను విమర్శించునది ఖుర్ఆన్.
9. మనిషి ఒక్కడే, దేవుడు ఒక్కడే అయినప్పుడు ఇన్ని మతములు, ఇందరు దేవుళ్ళు ఎందుకని ప్రశ్నించునది ఖుర్ఆన్.
10. మనుషుల నుండి మహాత్ముడు, చెట్లనుండి బదనిక బయటికి వచ్చునట్లు అజ్ఞానుల నుండియే జ్ఞాని పుట్టగలడని తెలుపునది ఖుర్ఆన్.
11. ఆస్తికవాదులకు, నాస్తికవాదులకు, హేతువాదులకు మొదలగు ఎవరికీ తెలియనివాడు దేవుడని తెలుపునది ఖుర్ఆన్.
12. టెలివిజన్‌ను కనుపించు ఏ సంబంధము లేకుండా చేతిలో రిమోట్‌చే నడిపించినట్లు, చెట్టుమీద తీగను కనిపించు ఏ సంబంధము లేకుండా భూమిలోని గడ్డ (దుంప) పెంచునట్లు, మనిషిని కనుపించు ఏ సంబంధము లేకుండా శూన్యములోని దేవుడు పోషించుచున్నాడని తెలుపునది ఖుర్ఆన్.

పైన తెలిపిన విధంగా మూడు గ్రంథాలలో సమాచారము చదివారు కదా! 1) దీంట్లో కొంత ప్రపంచ జ్ఞానము ఉంది, కొంత దైవ జ్ఞానమూ కలిసి ఉన్నది. 2) కొన్ని ఉన్న విషయాలే చెప్పుకోగా చెప్పుకోగా భావము మారిన సమాచారము ఉంది. ఉదా॥ చదువు-చనువుగా 3) కొన్ని ఉన్న సమాచారము కరెక్టుగా ఉన్నా మనకు వేరొక విధంగా భావము అర్థమయ్యే సమాచారము ఉంది.

ఈ విధంగా మూడు గ్రంథాలలో భావ కాలుష్యము ఏర్పడినప్పుడు ఏం జరుగుతుందో క్రింద చూద్దాము. ఈ విధానాన్ని అర్థము చేసుకోవ డానికి కొన్ని పాత్రల ద్వారా ఉదహరిద్దాము.

**1)** **తౌరాత్ గ్రంథ ప్రజలు :-** ఇంజీల్, ఖుర్ఆన్ గ్రంథాలను ఒప్పుకోవడము లేదు.

**2)** **ఇంజీల్ గ్రంథ ప్రజలు :-** తౌరాత్, ఖుర్ఆన్ గ్రంథాలను ఒప్పు కోవడము లేదు.

**3)** **ఖుర్ఆన్ గ్రంథ ప్రజలు :-** తౌరాత్, ఇంజీల్ గ్రంథాలను ఒప్పు కోవడము లేదు.

(పైగా ఒకరి ప్రవక్తలను ఇంకొకరు ఒప్పుకోవడము లేదు.)

**4) సమన్వయకర్త జవాబు :-** సర్వసృష్టికర్త అయిన ఒకే దేవుడు మూడు గ్రంథాలను ముగ్గురి ప్రవక్తల చేత ఒకే ధర్మమును జ్ఞానరూపములో చెప్పి పంపితే, ఒకరి గ్రంథములను ఇంకొకరు ఎందుకు ఒప్పుకోవడము లేదు? పైగా ఒకరి ప్రవక్తలను ఇంకొకరు ఎందుకు తక్కువ భావముతో చూస్తున్నారు? ఇతర ప్రవక్తలపై వారి గ్రంథాలపై ఇంకొకరు దుష్ప్రచారాలు చేస్తూ, వాదులాటకు దిగుతూ, ఒకరినొకరు ఎందుకు కించపరచు కుంటున్నారు?

**1) తౌరాత్ గ్రంథ ప్రజలు :-** సర్వసృష్ఠికీ ఒకే దేవుడని మాకూ తెలుసు కానీ, మా గ్రంథములో బహు దైవారాధన, యజ్ఞాలు, సన్యసించటం ఇలా ఎన్నో వున్నాయి. వాళ్ళ గ్రంథాలలో అవి లేవు. కాబట్టి వాళ్ళ గ్రంథాలు కల్పితాలు అని అంటున్నారు.

**2) ఇంజీల్ గ్రంథ ప్రజలు :-** సర్వసృష్ఠికీ ఒకే దేవుడని మాకూ తెలుసు కానీ, బహు దేవతారాధన గురించి మా గ్రంథములో దేవుడు మాకు చెప్పలేదు. మా పాపాలను తన రక్తంతో కడిగి, మమ్ములను పరిశుద్ధులుగా చేయడానికి దేవుడు తన కుమారుడిని పంపించాడు. అలా వాళ్ళ గ్రంథాలలో లేదు కాబట్టి వాళ్ళ గ్రంథాలు కల్పితాలు అని అంటున్నారు.

**3) ఖుర్ఆన్ గ్రంథ ప్రజలు :-** పై గ్రంథ ప్రజలు సర్వసృష్ఠికీ ఒకే దేవుడని చెప్పి, ఒకరు బహుదేవతారాధన చేస్తే, ఇంకొకరు దేవున్ని వదలి కుమారున్ని పూజిస్తున్నారు. మేము మటుకు ఒకే దేవున్ని పూజిస్తున్నాము అని అంటున్నారు.

**4) సమన్వయకర్త జవాబు :-** తౌరాత్ గ్రంథములో బహుదేవతారాధన చేయమని ఎక్కడా లేదు. ఇంకా యజ్ఞాలు, సన్యసించటము అనే శ్లోకాలు ఉన్న వాటిని వాళ్ళు శరీరము బయట ఆచరించారుకానీ, దేవుడు చెప్పినట్లు శరీరము లోపల ఆచరించలేదు. ఈ గ్రంథ ప్రవక్త కృష్ణమూస స్వయముగా ఎక్కడా యజ్ఞాలుగానీ, బహుదేవతారాధన గానీ, సన్యసించటముగానీ చేయలేదు. ఆయన చేయందే వీళ్ళ ప్రజలకెలా చెప్పారు? ఆయన ఒకటి చెప్తే ఆ గ్రంథ ప్రజలకి ఇంకొక విధముగా అర్థమైంది. పైగా భగవద్గీత అంటే భగవంతుడు గీచిన గీత అని అర్థము. భగవంతుడు గీచిన గీత ఏది? అని అనుకుంటే శరీరము యొక్క హద్దే ఆ గీత చూడండి.

www.thraithashakam.org



శరీర హద్దు

1. **ఇది దేవునిచే గీయబడిన గీత, ఈ గీతదాటి ఏ ధర్మము లేదు.**
2. **ఈ గీతలోనే భగవంతుడు చెప్పిన శ్లోకములన్నియూ ఇమిడి ఉన్నవి.**
3. **ఈ గీతకంటే బయట ఎవ్వరూ, భగవద్గీతలోని ఒక్క శ్లోకమును కూడా చూపలేరు.**
4. **శ్రీ భగవద్గీతయే ఈ గీత, ఈ గీతయే శ్రీ భగవద్గీత.**
5. **దేవుడు సృష్ఠించినదే శరీరహద్దు, భగవంతుడు చెప్పినదే భగవద్గీత.**

దానినే ఖుర్‌ఆన్‌లో **"మూసాకి గీటురాయి ఇవ్వబడింది"** అని అన్నాడు. మనము మన ఊరి హద్దు అని ఊరి చివరన పెట్టే రాయిని చెప్పవచ్చును. ఆ ఊరి సరిహద్దు అని లేక గీటురాయి అని అనవచ్చును. దానినే భగవద్గీత అంటారు. అలాగే వ్యభిచరించవద్దు అనీ, త్యాగివికా అనీ, నైవేద్యము పెట్టు అనీ, పరులను ప్రేమించు అనీ ఇలా ఎన్నో శ్లోకాలను భగవంతుడు గీచిన శరీర హద్దులో చూచుకొనక, శరీరము బయట ఆ శ్లోకాలు చూచుకొనుట వలన సూక్ష్మ అర్థాలు, స్థూలంగా వాళ్ళకు అర్థమయ్యాయి. ఆ గ్రంథములో కల్పితాలు ఉన్నా దేవుని ధర్మములు కూడా ఉన్నవి కదా! పైగా బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రానికి మూలసిద్ధాంతమైన **"క్షర, అక్షర,**

**పురుషోత్తమ"** అను సిద్ధాంతము ఉన్నది కదా! మీ ఇద్దరి గ్రంథప్రజలకు ఎందుకు ఆ విషయము అర్థము కావడం లేదు?

ఇక ఇంజీల్ గ్రంథములో కూడా అదే మూల సిద్ధాంతము **"కుమారుడు, తండ్రి, పరిశుద్ధాత్మ"** అని అక్కడ చెప్పాడు. ఇక ప్రభువు రక్తముతో పాపులు కడగబడతారన్న మాట కూడా వాళ్ళు శరీరము బయట స్థూలముగా అర్థము చేసుకున్నారుకానీ సూక్ష్మంగా శరీరము లోపల రక్తం అంటే జ్ఞానము అనీ, క్రీస్తు అంటే అభిషేకించబడినవాడనీ, దేనితో అభిషేకించబడ్డాడు అంటే ఆత్మతోయనీ, ఆత్మజ్ఞానము ఆయనలో నిండుగా ఉందనీ, ఆ జ్ఞానముతో మనము కడగబడాలేకానీ, స్థూలమైన ఆయన రక్తముతో కాదనీ అర్థము చేసుకోలేక పోయారు.

ఇక ఖుర్ఆన్ గ్రంథములో అదే మూల సిద్ధాంతమైన **"తోలబడేవాడు, తోలేవాడు, సాక్షిగా ఉన్నవాడు"** గా చెప్పించాడు దేవుడు. వీళ్ళు ఒకే దేవుడినే ఆరాధించినా మూల సిద్ధాంతాన్నే అర్థము చేసుకోలేక పోయారు.

**1) ఖుర్ఆన్ గ్రంథ ప్రజలు :-** ఇప్పుడు మేము మూలసిద్ధాంతాన్ని గుర్తించకపోయినా వచ్చిన నష్టము ఏమి? ఒకే దేవున్నే కదా! మేము ఆరాధిస్తున్నాము అని అనవచ్చును.

**1) సమన్వయకర్త జవాబు :-** ఒకే దేవున్ని మీరు ఆరాధించినా మూల సిద్ధాంతాన్ని గుర్తుపట్టకుండా ఉండబట్టే మా దేవుడు వేరు, వాళ్ళ దేవుడు వేరు అని మీకు అర్థము అయింది. అలా అర్థమవబట్టి ఒకే దేవున్ని వేరు వేరు దేవుళ్ళని భేదాభిప్రాయాలు మొదలిడి ఆ భేదాభిప్రాయాలు క్రమంగా మతాలుగా, వర్గాలుగా ఆచార భేదాలుగా, భాషా భేదాలుగా ఇలా ఎన్నో

భేదాభిప్రాయాలవల్ల లోకములో కల్లోలం చెలరేగుతుంది. పైగా మూడు గ్రంథాలలోని జ్ఞానరూపంలో ఉన్న ఆయత్‌లనుగానీ, శ్లోకాలను గానీ, వాక్యాలను గానీ ఒకరినొకరు నిందించుచున్నారు. నిందించుటలో కల్పితమైన వాక్యాలను నిందించినా ఫరవాలేదు, కానీ అసలైన వాక్యాలను కల్పితాలని నిందించుట వలన దేవుని వాక్యాలను భంగపరచినవారౌతారు. దేవుని శిక్షకు అర్హులౌతారని దేవుడు పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో...

3వ సూరా 98వ ఆయత్‌లో **(3-98) "ఓ గ్రంథవహులారా! మీరు అల్లాహ్ ఆయత్‌ల (వాక్యాల)ను ఎందుకు తిరస్కరిస్తున్నారు? మీరు చేసే కర్మలకు అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు."**

2వ సూరా 38,39వ ఆయత్‌లలో **(2-38,39) "మేము వారితో "మీరంతా ఇక్కడి నుంచి దిగిపోండి, నా ఉపదేశము ఎప్పుడు మీవద్దకు వచ్చినా, దాన్ని అనుసరించే వారికి ఎలాంటి భయముగానీ, దుఃఖముగానీ ఉండదు."**

**"కానీ ఎవరయితే దానిని నిరాకరించి, మా ఆయతులను అసత్యాలని త్రోసిపుచ్చుతారో వారే నరకాగ్నిలోకి పోయేవారు, వారందులో కలకాలము పడి ఉంటారు."**

ఈ విధంగా చెప్పాడు. అలాంటప్పుడు ఎవరి గ్రంథాలను వారు చెప్పుకున్నా ఫరవాలేదు కానీ ఇతర గ్రంథాలను, ఇతర ప్రవక్తలను తక్కువ చేసి మాట్లాడుతున్నారు. పైగా మీ గ్రంథాలలో ఉన్నది. మా ప్రవక్త గురించే, మీ గ్రంథాలలో ఉన్నది మా గ్రంథజ్ఞానమే అని చెప్పకుండా, మీకు దేవుడు

www.thraithasakam.org

తెలియబడాలంటే మతము మార్చుకోండి, మా మతములో చేరండని మీరు మత వ్యాప్తిని చేస్తున్నారుగానీ, దేవుని వాక్కును వ్యాప్తి చేయలేదు.

మతము మార్చుకుంటే దేవుడు తెలియబడతాడని ఎక్కడ చెప్పాడు? మీరే జ్ఞానసంపన్నులైతే, దేవుని విధానాన్ని అనుసరించే వారైతే, మీ గ్రంథాలలోనూ దేవుని జ్ఞానమున్నది, "మీకు గ్రంథాలను ప్రసాదించిన దేవుడే మాకూ గ్రంథాన్ని ప్రసాదించాడు. దేవుడు తెలియాలంటే మతమార్పిడులు అవసరము లేదు, మీ గ్రంథములోని కల్పిత జ్ఞానాన్ని వదలి అసలైన జ్ఞానం చదువుకొని అనుసరించండి" అని నిస్వార్థంగా పిలుపునివ్వాలి. ఇదంతా బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రంలో మూలసిద్ధాంతాన్ని వదిలేయబట్టే, మూలసిద్ధాంతము అర్థముకాకే మనస్పర్థలు ఈ విధముగా వచ్చాయి.

**ఖుర్ఆన్ గ్రంథ ప్రజలలో మరోవర్గం :-** మీరు చెప్పిన విధానమంతా వేరే వర్గమువారు చేస్తున్నారు. మేము మాత్రము మిగతా గ్రంథాల జోలికి వెళ్ళడములేదు. పైగా దేవుని ప్రవక్తలను వాళ్ళు తెచ్చిన గ్రంథాలను విశ్వసిస్తున్నాము. మా గ్రంథము మాత్రమే మేము మీరు చెప్పినట్లు అనుసరిస్తున్నాము, ఇక మా వర్గమే దేవుడు చెప్పినట్లు నడుచుకుంటున్న వర్గము. ఈ ధర్మమే గొప్ప ధర్మమని చాటి చెప్పుతున్నాము అని అంటున్నారు.

**సమన్వయకర్త జవాబు :-** 2వ సూరా 91వ ఆయత్‌లో **(2-91) "అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్ని విశ్వసించండి" అని వారితో అన్నప్పుడు "మాపై అవతరింపజేయబడిన దానిని మేము విశ్వసిస్తున్నాము" అని సమాధానమిస్తారు. దాని తర్వాత వచ్చిన దానిని అది సత్యమైనప్పటికీ, తమవద్ద ఉన్న గ్రంథాన్ని అది ధృవీకరిస్తున్నప్పటికీ వారు తిరస్కారిస్తారు**

(సరే! అలాగైతే) వారిని ఈ విధంగా అడుగు (మునుపటి గ్రంథాలపై) మీకు నమ్మకముంటే, మరి పూర్వము వచ్చిన దైవప్రవక్తలను ఎందుకు హత్య చేశారు?"

2వ సూరా 89వ ఆయత్‌లో (2-89) "వారివద్ద (ముందునుంచే) ఉన్న దైవ గ్రంథాన్ని (భగవద్గీతను) ధృవీకరించే గ్రంథము అల్లాహ్ వద్దనుంచి వచ్చినప్పుడు, తెలిసి కూడా వారు దానిని తిరస్కరించ సాగారు. మరి చూడబోతే దీనిరాకకు మునుపు తమకు అవిశ్వాసులపై విజయము చేకూరాలని వారు స్వయంగా అభిలషించేవారు. ఇటువంటి తిరస్కారులపై అల్లాహ్ శాపము పడుగాక"

3వ సూరా 72వ ఆయత్‌లో (3-72) "గ్రంథవహులలోని ఒక వర్గము ఇలా అన్నది. విశ్వసించినవారిపై అవతరించిన దానిని ఉదయము విశ్వసించి, సాయంత్రము తిరస్కరించండి. బహుశా ఇలాగయినా వారు మరలి పోతారేమో!"

2వ సూరా 41వ ఆయత్‌లో (2-41) "మీవద్దనున్న గ్రంథాలకు ధృవీకరణగా నేను అవతరింపజేసిన ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్)ను విశ్వసించండి. దీనిపట్ల అందరికంటేముందు మీరే తిరస్కారులు కాకండి. ఇంకా నా ఆయతులను కొద్దిపాటి ధరకు అమ్ముకోకండి, నాకు మాత్రమే భయపడండి."

2వ సూరా 14వ ఆయత్‌లో (2-14) "విశ్వాసులను కలుసుకున్నప్పుడు వారు, "మేమూ విశ్వసించిన వారమే" అని అంటారు. కానీ తమ షైతానుల (అంటే తమ పెద్దల లేక సర్దారుల) వద్దకు పోయినప్పుడు, "మేము మీతోనే ఉన్నామండీ. కాకపోతే వాళ్ళతో పరిహాసమాడుతున్నామంతే" అని పలుకుతారు."

www.thraithashakam.org

2వ సూరా 98,99 ఆయత్‌లలో **(2-98,99) “ఎవరు అల్లాహ్‌కు, ఆయన దూతలకు, ఆయన ప్రవక్తలకు, జిబ్రయేల్ మరియు మీకాయిల్‌కు శత్రువులుగా ఉంటారో అటువంటి అవిశ్వాసులకు అల్లాహ్ శత్రువుగా ఉంటారు.”**

**“ఓ ప్రవక్తా! స్పష్టమైన సూచనలను మేము నీపై అవతరింపజేశాము. అవిధేయులు తప్ప వేరెవరూ వాటిని త్రోసిపుచ్చరు.”**

పైన తెలిపిన విధంగా ఖుర్‌ఆన్‌లో ఆయత్‌లనుబట్టి ముందు వచ్చిన గ్రంథాలను ప్రజలు ఒప్పుకున్నా, మేము విశ్వసించాము అని అన్నా, అదే జ్ఞానమున్న గ్రంథము వేరొక ప్రవక్త తెచ్చినప్పుడు దీనిని మేము ఒప్పుకోము, మా దగ్గర ఉన్న గ్రంథాన్నే ఒప్పుకుంటాము అని అంటున్నారు. కొందరయితే మేము వీటిని విశ్వసించాము అని నోటితో ఉదయము పలికి సాయంత్రము మరచిపొమ్మంటున్నారు. ఈ విధంగా ఖుర్‌ఆన్ గ్రంథమును ముందువచ్చిన గ్రంథాల ప్రజలు ఒప్పుకోవడములేదు. మీరు నన్ను ఒక ప్రశ్న అడగవచ్చు. చూచారా! ఖుర్‌ఆన్‌ను ఆ గ్రంథ ప్రజలు ఒప్పుకోవడము లేదుకదా! మరి తప్పు ఎవరిది అని? మరి ఖుర్‌ఆన్ గ్రంథ ప్రజలు కూడా అదే తప్పు చేస్తూన్నారనే మేము చెప్పేది. ఖుర్‌ఆన్‌కంటే ముందు వచ్చిన గ్రంథాలను మీరెందుకు విశ్వసించడములేదు. (2వ సూరా 136వ ఆయత్‌లో) దేవుడు చెప్పినట్లు మూడు గ్రంథాలను, మూడు గ్రంథాల ప్రవక్తలను విశ్వసించండి అంటే అందులో మిగిలిన రెండు గ్రంథాలను ఇద్దరు ప్రవక్తలను విశ్వసించాము అంటూనే ఆ గ్రంథాలను ముట్టను కూడా ముట్టుకోకండి అని ప్రజలను ఎందుకు శాసిస్తున్నారు? మీరే విశ్వసించినట్లయితే ఎందుకు చదవరు? అందులో కల్పితాలున్నా దేవుడు తెలిపిన జ్ఞానము కూడా ఉంది కదా! ఆ జ్ఞానాన్ని వారికి విడమరచి

www.thraithashakam.org

చెప్పవచ్చును కదా! విడమరచి చెప్పడము కాదు కదా! మా గ్రంథాన్నే విశ్వసించండి అని మతమార్పిడులకు పిలవడము ఏమిటి? స్థూలంగా ఉన్న న్యాయస్థానము 100 మంది దోషులు తప్పించుకున్నా ఫరవాలేదు ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు అని చెప్పడము విన్న మనము పది (10) కల్పితాలు కలిసి ఉన్నా ఫరావలేదు కానీ సూక్ష్మంగా దేవుని వాక్యానికి విరుద్ధంగా, అగౌరవంగా పలకకూడదనే సత్యం మీరు గ్రహించి ఉంటే ఆ గ్రంథాలలో మిగిలి ఉన్న దైవవాక్కులను మీరు తాకకండి, చదవకండి అని చెప్పి ఉండేవారు కాదు కదా!

**ఖుర్ఆన్ గ్రంథ ప్రజలలో మరోవర్గము :-** మీరు చెప్పేది మేము ఒప్పుకున్నా, మీరు నీతి ధర్మము కాదు, న్యాయము ధర్మముకాదు అని చట్ట విరుద్ధమైన మాటలు చెబుతున్నారు. అంటే అందరినీ, నీతి న్యాయంగా బతకవద్దనా చెప్పేది? అని అంటున్నారు.

**సమన్వయకర్త జవాబు :-** మేము నీతి, న్యాయంగా బ్రతకవద్దని చెప్పలేదు కానీ నీతి, న్యాయాలనే ధర్మాలనుకొని దేవుని ధర్మాలను విస్మరిస్తారని చెప్పాము. నీతి, న్యాయానికి, దేవుని ధర్మాలకు కొంత తేడా చూడండి.

| నీతి<br>న్యాయము, అన్యాయము | ధర్మము<br>జ్ఞానము, అజ్ఞానము |
|---|---|
| 1) మాటలు, వ్రాతల రూపంలో ఉన్నదానిని నీతి అంటారు.<br>2) నీతిననుసరించి నడిచితే న్యాయముగా నడుచుకున్నారు అంటారు. | 1) మాటలు, వ్రాతల రూపములో ఉన్న దానిని జ్ఞానము అంటారు.<br>2) ఈ జ్ఞానము రెండు రకాలుగా ఉంది 1. ప్రపంచజ్ఞానము 2. దేవునిజ్ఞానము, దేవుని జ్ఞానం |

www.thraithashakam.org

| | |
|---|---|
| | ప్రకారము నడిచితే ధర్మాన్ననుసరించి నడిచాడు అంటారు. |
| 3) నీతికి విరుద్ధముగా నడిచితే అన్యాయంగా నడుచుకున్నాడు అంటారు. | 3) దేవుని జ్ఞానానికి విరుద్ధంగా నడుచుకుంటే అధర్మంగా నడుస్తున్నాడు అంటారు. |
| 4) ఇది మంచి పనులు, చెడు పనులుగా ఉంటుంది. | 4) పని చేసే విధానాన్నిబట్టి కర్మ అకర్మగా ఉంటుంది. |
| 5) ఇది స్థూలము. | 5) ఇది సూక్ష్మము |
| 6) చట్టము నిర్ణయిస్తుంది. | 6) ఎవని సాధన, బోధనను బట్టి ధర్మం నిర్ణయిస్తుంది. |
| 7) ఈ తీర్పు శరీరము మీద పడుతుంది. | 7) ఈ తీర్పు శరీరములో నివసిస్తున్న జీవుని మీద పడుతుంది |
| 8) ఏ ప్రభుత్వం అయితే చట్టం తెలియజేస్తుందో ఆ ప్రభుత్వం 'తన చట్టము ఇది' అని తెలియ జేయాలి. | 8) ఏ దేవుడైతే ధర్మమును నిర్ణయించాడో ఆ దేవుడే తన ధర్మమిది అని తెలియజేయాలి. |
| 9) దేశానికో చట్టము ఉంటుంది. | 9) సర్వసృష్టికీ ఒకే దేవుని ధర్మం. |
| 10) ప్రభుత్వ చట్టము ప్రభుత్వానికి తెలుసు. | 10) దేవుని ధర్మము దేవునికే తెలుసు. |
| 11) ప్రభుత్వం ద్వారానే చట్టము బయటికి రావాలి. | 11) దేవుని ద్వారానే ధర్మము బయటికి రావాలి. |

www.thraithashakam.org

ఈ విధంగా ఎన్నో తేడాలు నీతి, న్యాయానికీ, ధర్మానికీ గలవు ఇప్పుడు మనకు అర్థము కావడానికి ఒక కథ చెప్పుకుందాము.

ప్రపంచ దేశాలయందు ఒక దేశములో ఆడవారికి విలువ ఇవ్వాలని, ఆడ పిల్లలను ఆదుకోవాలని ఆ దేశము ఒక చట్టము తెచ్చింది. అదేమంటే ఎవ్వరయినా ఒకే పెళ్ళి చేసుకోవాలి, ఆ భార్య పేరు మీద తనకున్న దాంట్లో ఒక ఇంటిని నిర్మించి ఇవ్వాలి, తను విడాకులు ఇవ్వదలిస్తే కొంతనగదు భరణంగా ఆమెకి ఇచ్చి వేరే పెండ్లి చేసుకొనవచ్చును. ఇది ఆ దేశపు చట్టం. ఆ దేశములోని పౌరులందరూ అదే విధంగా బ్రతుకుతుండగా వేరే దేశస్థుడు ఒకడు తన కుటుంబ సమేతంగా ఆ దేశానికి వలస వచ్చాడు కానీ, ఆ దేశపు చట్టము విని కేర్‌మని ఏడ్చాడు అదేమిటంటే! మీ దేశపు చట్టము ప్రకారము మీరు ఏకపత్నీవ్రతులుగా ఉంటే, మా దేశపు చట్టము ప్రకారము నేను బహు భార్యత్వాన్ని కలిగి ఉన్నాను. ఇప్పుడు నాకు పదిమంది భార్యలు. ఒక భార్యకైతే ఇల్లు కట్టవచ్చు కానీ పదిమంది భార్యలకు ఇల్లు కట్టి ఇవ్వడానికి నాదగ్గర అంత డబ్బులేదు.

ఈ విధంగా ఒక దేశానికి సంబంధించిన నీతి, న్యాయం, చట్టము వేరే దేశానికి సరిపడదు. మన దేశములో చిన్న పిల్లలను కొట్టొచ్చు, వేరే దేశములో అది చట్టరీత్యా నేరం. కానీ దేవుని చట్టము ఆ విధంగా కాదు. సర్వ జీవరాశులకూ ఒకే చట్టము, ఒకే దేవుని ధర్మము, ఒకే దేవుడు. మీరు ఎంతసేపూ ప్రపంచ పరంగా ఆలోచిస్తున్నారు. ప్రపంచ పరంగా ప్రపంచానికి సంబంధించిన శాస్త్రాల ప్రకారము దేవుడు తెలియబడుతాడను కుంటే దేవుడు తెలియబడడు. కానీ బ్రహ్మవిద్యాశాస్త్రము ప్రకారము ఎవడు దేవునికి విధేయుడు (విశ్వాసి) అయితే వానికి దేవుడు తెలియబడును.

ఇదే సమాచారము పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో 18వ సూరా 109వ ఆయత్‌లో...

**(18-109) (ఓ ప్రవక్తా!) "ఈ విధంగా చెప్పు, ఒకవేళ నా ప్రభువు మాటలను వ్రాయటానికి సముద్రం సిరాగా మారిపోయినా సరే, నా ప్రభువు మాటలు పూర్తికాక ముందే అది అయిపోతుంది" మేము మళ్ళీ దానివంటిదే (మరో సముద్రము) దాని సహాయార్థం తెచ్చినా సరే"**

ప్రపంచ సంబంధ నాలుగు శాస్త్రాలతో దేవుని గురించి వ్రాయ పూనితే సముద్రజలం అంతా, మరో సముద్ర జలం అంతా సిరాగా మార్చి వ్రాసినా దేవుడు తెలియబడడు, ఈ నాలుగు శాస్త్రాలు ఇంకా తెలియబడుతూ ఉంటాయి. ఇవి ఎప్పటికీ అసంపూర్ణం. అదే బ్రహ్మ విద్యాశాస్త్రము ప్రకారము మనిషి విశ్వాసి అయితే దేవుడు తెలియబడుతాడు. ఇది సంపూర్ణంగా దేవుడే సృష్టి ఆదిలో చెప్పాడు మళ్ళీమళ్ళీ అదే గుర్తుకు తెస్తాడు.

**ఖుర్ఆన్ గ్రంథ ప్రజలలో మరోవర్గం :-** మీరు చెప్పేది భలేవుంది! మా ఖుర్ఆన్‌లోని వాక్యాలను తీసుకొని మా మీదే ప్రయోగాలు చేస్తున్నారా! 23 సంవత్సరాలపాటు సందర్భానుసారంగా వచ్చిన ఆయత్‌లను మీ సందర్భాలలో ఇరికించి ఎలా వ్రాస్తారు?

**సమన్వయకర్త జవాబు :-** మీది ఖుర్ఆన్ గ్రంథము అనిగానీ లేక ఇతర రెండు గ్రంథాలలో అయినా ఇది ఒక్క మతానికి సంబంధించిన గ్రంథము అనిగానీ ఎక్కడయినా ఉందా? ఒకే దేవుడిచ్చిన మూడు గ్రంథాలను మూడు మత గ్రంథాలుగా మార్చివేసినదికాక, ఇది మా ఖుర్ఆన్ అని ఎలా చెప్పగలుగుతున్నారు? సర్వమానవులకు అని ప్రతి గ్రంథము చెబుతుంటే దేవుని మాటను ధిక్కరిస్తూ ఎలా మాట్లాడగలుగుతున్నారు? దేవునిమాట

అగ్నితో సమానమైనది, అది ఎక్కడ వేస్తే అక్కడ అజ్ఞానాన్ని కాల్చుకుంటూ పోతుంది. తన జ్ఞానము ఎక్కడ ఉంటే ఆ అగ్నిని తనలో కలుపుకొని ప్రజ్వరిల్లుతుంది. మూడు గ్రంథాలలోని దేవుడు చెప్పిన వాక్యాలు శాస్త్రబద్ధతతో కూడుకొన్నవి అవి ఒకసారి నెరవేరి మరోసారి నెరవేరనివి కావు. ఉదా॥ పుట్టిన ప్రతి జీవికీ మరణము తప్పదు, అని చెప్పితే అది ఎప్పటికీ మారేది కాదు, ఈ విధంగా దేవుని శాసనాలు, ధర్మాలు ఉంటాయి కానీ, ఒక కాలానికి నెరవేరి వేరేకాలానికి మార్పు చెందే మాటలు దేవుడు చెప్పినటువంటివి కావు. అవి మనమే సృష్టించుకొన్నవి. దేవునికి మాటలు భూత, వర్తమాన, భవిష్యత్తు కాలాలలో ఎప్పటికీ ఒకేలాగా ఉండును. ఉదా॥ రవి అన్నము తింటున్నాడు అని చెపితే అది ఆ కాలములో కరెక్టుగా ఉన్నా, ఇదే వాక్యం రవి అన్నము తినేశాడు-భూతకాలము, రవి అన్నము తింటున్నాడు- వర్తమాన కాలము, రవి అన్నము తింటాడు-భవిష్యత్తుకాలము, ఈ విధముగా ఒకే వాక్యము మూడు కాలాలలో మారుతూ వస్తుంది. కానీ దేవుని వాక్కు ఎప్పటికీ మారదు.

17వ సూరా 9వ ఆయత్‌లో **(17-9) "నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ అన్నింటి కంటే సవ్యమైన మార్గాన్ని చూపిస్తుంది. మంచి పనులు చేసే విశ్వాసులకు గొప్ప పుణ్యఫలముందన్న శుభవార్తను అది వినిపిస్తుంది."** ఇక్కడ ఖుర్ఆన్ మాత్రమే చూపిస్తుంది అని స్థూలంగా ఆలోచిస్తే తప్పు. దేవుని ధర్మాలను గ్రంథరూపము చేసి దానికి ఆ పేరు పెట్టబడినది తప్ప సృష్టి మొదటినుండి ఉన్న ధర్మాలే అందులో ఉన్నాయి, ఇదే సమాచారము.

www.thraithashakam.org

2వ సూరా 53వ ఆయత్‌లో **(2-53) ఇంకా "మేము మూసాకు, మీ మార్గదర్శకత్వం నిమిత్తము గ్రంథాన్నీ, గీటురాయినీ ప్రసాదించాము."**

తౌరాత్ గ్రంథములో కూడా మార్గదర్శకత్వం ఉందంటే అవే ధర్మాలు అందులోనూ ఉన్నాయి, తౌరాత్ ఎప్పుడో వచ్చింది. అది ఇప్పుడు మార్గదర్శకత్వానికి పనికిరాదు అని అన్నవాడు దైవవాక్కును తులనాడినట్టే. దైవవాక్కుకు భూత, భవిష్యత్తు, వర్తమానాలు వర్తించవు. అవి ఎప్పటికీ ఒకేలాగా ఉండును. ఒక కాలములో నెరవేరి ఒక కాలములో నెరవేరని మాటలు శాస్త్రము కాదు. అవి ప్రపంచ సంబంధమైన నీతి మాత్రమే. **"దేవుడు అన్నింటికీ మూలాధారము"** అన్న ధర్మము ఎప్పటికీ అలాగే ఉండును కానీ, ఏ కాలములో అయినా నెరవేరకపోవడమన్న సందేహమే వలదు. ఇదే దేవుని మాటకు, మానవుల మాటకు తేడా. ఇదే సమాచారము ఇంజీల్ (బైబిలు)లో ***"ఆకాశము, భూమి గతించిననూ దేవునిమాట గతించదు."***

ఇదే సమాచారము, పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో 2వ సూరా 23, 24 ఆయత్‌లలో **(2-23,24) "మేము మా దాసునిపై అవతరింపజేసిన దాని విషయములో ఒకవేళ మీకేమన్నా అనుమాన ముంటే అటువంటిదే ఒక సూరానైనా (రచించి) తీసుకురండి. మీరు సత్యవంతులే అయితే (ఈ పనికోసము) అల్లాహ్‌ను తప్ప మీ సహాయకులందరినీ పిలుచుకోండి."**

**"ఒకవేళ మీరు గనుక ఈ పని చేయకపోతే ఎన్నటికీ అది మీవల్లకాని పనే (దీన్ని సత్యమని ఒప్పుకుని) మానవులు, రాళ్ళు ఇంధనము కాగల ఆ అగ్ని నుండి (మిమ్మల్ని మీరు) కాపాడుకోండి. అది సత్య తిరస్కారులకోసం తయారు చేయబడింది."**

పైన చెప్పిన ఆయత్‌లలో దేవుడు సర్వమానవులకు సవాలు విసురుతున్నాడు. అదేమంటే దీనివంటి ఒక్క ఆయత్ (వాక్యము)ను రచించి తీసుకుని రండి అని. అయితే ఖుర్ఆన్ అవతరించిన ఆ కాలములో అరబ్బులలో కవులు ఎక్కువగా ఉండేవారు, కానీ కవిత్వము అంటే లేనిపోని ఊహలను అందంగా చిత్రీకరించే సన్నివేశాలు ఇలా ఎన్నో అభూత కల్పనలు అన్నీ కలిపి, కవిత్వాలుగా కథలుగా, నవలలుగా, నాటికలుగా ఎన్నో విధాలుగా ఉంటాయి. అవి శాస్త్రబద్ధమైన మాటలు కావు. కానీ ఆరు శాస్త్రాలు నెరవేరునవై ఉన్నవి. అవి 1) గణితశాస్త్రము 2) ఖగోళశాస్త్రము 3) రసాయనికశాస్త్రము 4) భౌతికశాస్త్రము 5) జ్యోతిష్యశాస్త్రము 6) బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము ఇలా ఉన్నవి ప్రపంచ సంబంధమైన ఐదు శాస్త్రాలు మానవుని కృషి చేత తెలుసుకున్నా, బ్రహ్మవిద్యాశాస్త్రము మటుకు దేవుడే తెల్పితే తెలుసుకోవాల్సింది తప్ప ఏ మానవమాత్రుడు చెప్పలేడు. కవులు, మానవులు, శాస్త్రవేత్తలు తెలుపలేనిది బ్రహ్మ (పెద్ద) విద్యాశాస్త్రము. ఇదే సమాచారము 3వ సూరా 7వ ఆయత్‌లో ఇలా ఉంది **(3-7) "నీపై గ్రంథాన్ని అవతరింపజేసినవాడు ఆయనే, అందులో సుస్పష్టమైన (ముహ్కమాత్) వచనాలున్నాయి. అవి గ్రంథానికి మూలము. మరికొన్ని బహు విధ భావంతో కూడిన (ముతషాబిహాత్) వచనాలున్నాయి. హృదయాలలో వక్రత ఉన్నవారు అందులోని బహువిధ భావ వచనాల (ముతషాబిహాత్) వెంటపడి (ప్రజలను) భ్రష్టు పట్టించటానికి ప్రయత్నిస్తారు. తమ ఉద్దేశాలకనుగుణంగా తాత్పర్యాలు తీస్తారు. నిజానికి వాటి వాస్తవికత అల్లాహ్‌కు తప్ప వేరెవరికీ తెలియదు. అయితే జ్ఞానములో పరిపక్వత పొందినవారు మాత్రము "మేము వీటిని విశ్వసించాము, ఇవన్నీ మా ప్రభువు తరఫునుంచి వచ్చినవే" అని అంటారు. వాస్తవానికి బుద్ధి,**

**జ్ఞానము కలవారు మాత్రమే హితబోధను గ్రహిస్తారు.**" చూచారా! దేవుని గురించి దేవునికే తెలుసు కనుక దేవునికి సంబంధించిన ధర్మశాస్త్రమును దేవుడే చెప్పగలడు కానీ వేరెవ్వరూ ఆ శాస్త్రాన్ని చెప్పలేరు, కానీ దేవుని శాస్త్రము ఎవరయినా చెబితే విశ్వసించగలరు కానీ చెప్పలేరు. అందుకే దేవుడు ఇటువంటి ఒక్క ఆయత్ (వాక్యము) ను రచించి తీసుకుని రండి అని సవాలు విసిరాడు. ఇప్పుడు మీకొక సందేహం రావచ్చు మీరు ఇన్ని విషయాలు చెబుతున్నారు మీకెవరు చెప్పారని అడుగవచ్చును. దానికి జవాబు ఏమనగా! నాకు మా గురుదేవులయిన **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గారు** చెప్పగా విన్నాను. నాకు నమ్మకం కుదిరింది కనుకనే నేను విశ్వసిస్తున్నాను. ఆయన చెప్పిన జ్ఞానమునే అనుసరిస్తున్నాను తప్ప నాకేమీ తెలియదు. ఆయన మొదటిసారి చెప్పిన జ్ఞానాన్ని విని మళ్ళీ మీకు చెబుతున్నాము, కాబట్టి దేవుని వాక్యాలు ఎప్పటికీ నెరవేరునవే. మానవుల మాటలు ఒకసారి నెరవేరి వేరొకసారి నెరవేరక నిలిచి పోవును. మరో ఆయత్ చూడండి. ఇది జిబ్రయేల్, ముహమ్మద్ గారికి చెప్పినా నేరుగా మీకే ప్రశ్నవేసినట్లుంది చూడండి. ఆయన 1400 సంవత్సరాల క్రితం చెప్పినది, ఇప్పటికీ జీవమున్న దానిలా ఉంటుంది చూడండి.

54వ సూరా 17వ ఆయత్ **(54-17) "నిశ్చయంగా మేము ఖుర్ఆన్‌ను అర్థము చేసుకోవటానికి, జ్ఞాపకము ఉంచుకోవటానికి సులభతరం చేశాము. మరి (దీని ద్వారా) హితబోధను గ్రహించే వారెవరైనా ఉన్నారా?"**

**ఖుర్ఆన్ గ్రంథ ప్రజల మరోవర్గం :-** మీరు చెబుతున్నది మేము వింటున్నాముగానీ పై రెండు గ్రంథ ప్రజలు కల్పితాలను తమ గ్రంథములో

కలుపుకుని ఉన్నారని ఖుర్ఆన్ గ్రంథములో దేవుడే చెప్పాడు కదా! అలాంటి గ్రంథాలను చదివితే మేము కూడా అయోమయంకి గురికామా! వాటి మూల గ్రంథాలు కూడా లేవు, మా ఖుర్ఆన్ మూలగ్రంథము మాత్రము భద్రంగా ఉంది, ఇప్పుడేమంటారు? అని అంటారు.

**సమన్వయకర్త జవాబు :-** ఈ విషయము సులభంగా అర్థం అవ్వడానికి ఒక ఉదాహరణ చెప్పుకుందాము. ఒక అడవిలో ఎన్నో తెగలవాళ్ళు నివసిస్తుండేవారు. అందులో ఒక తెగవారు తమ కులదైవమైన మూషిక రాజును పూజిస్తుండే వారు. వాళ్ళ ఆచారము ప్రకారము ఒక మేలుజాతి ఎలుకను తెచ్చి, దాని చుట్టూ ఒక గదిని నిర్మించి, దానికి కావలసిన ఆహారాన్ని అందిస్తూ ఉండేవారు కానీ, సంవత్సరానికొకసారే దాన్ని చూచేవారు, ఆ ఎలుక మటుకు తనకు దేవుడిచ్చిన ధర్మము ప్రకారము గుంటలు, సొరంగాలు తోడే శాసనానికి లోబడి తన భౌతిక ధర్మాన్ని అనుసరించి ఆ గదినుండి సొరంగాన్ని నిర్మించుకుని ఎప్పుడో అడవిలోకి పారిపోయింది. వీళ్ళుమటుకు స్థూలమైన ఆ గదిని చూచుకొని సంతోషపడే వారు. తమజాతి ఎలుక తమ దగ్గరే ఉందని భ్రమించేవారు, అది ఎప్పుడో పోయింది కదా!

ఇదే విధంగా దేవుడు సృష్టి ఆదిలో నిర్ణయించిపెట్టిన శాసనము ప్రకారము ధర్మాలు ఒకమారు తెలియబడితే, కాలక్రమేపీ అవి అధర్మాలుగా మారిపోతాయి. మొదట చెప్పిన ధర్మాలే మళ్ళీ తెలియబడతాయి. ఈ విధంగానే వ్రాత రూపంలో, గ్రంథరూపములో మనకు మూడు గ్రంథాలు వచ్చాయి. వ్రాతరూపంలో అంటే లిపులు లేనప్పుడు కూడా దేవుడు తన ధర్మాలను తెల్పాడు. అప్పుడు అవి గ్రంథస్థం కాలేదు. నోటి మాటలుగానే

ఒకరికొకరు చెప్పుకునేవారు, వ్రాతరూపములో ఉన్న మూడు గ్రంథాలలో ప్రథమ గ్రంథము తౌరాత్‌గా, ద్వితీయగ్రంథము ఇంజీల్‌గా, అంతిమ గ్రంథము ఖుర్ఆన్‌గా ఉంది. ప్రథమ దైవగ్రంథము చెప్పిన వారు ప్రథమ ప్రవక్తకాగా, ద్వితీయ దైవగ్రంథము చెప్పినవారు ద్వితీయ ప్రవక్తకాగా, అంతిమ దైవగ్రంథాన్ని చెప్పినవారు అంతిమ ప్రవక్త అయినారు. (ఆఖరీ ప్రవక్త) కాబట్టి 5వ సూరా 3వ ఆయత్‌లో **(5-3) "ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను, ఇంకా ఇస్లామ్‌ను (శాంతిమార్గాన్ని) మీ ధర్మముగా సమ్మతించి ఆమోదించాను"** అని చెప్పడమైనది. ఎవ్వరైనా మూడు గ్రంథాలను కలిపి చదివితేనే ధర్మమును పూర్తిగా తెలిసినట్టు. కాబట్టే దేవుడు ఒక గ్రంథాన్ని ధృవపరుస్తూ, ఇంకో గ్రంథాన్ని ఆ రెండు గ్రంథాలను ధృవ పరుస్తూ, మరో గ్రంథాన్ని పంపాడు. కాబట్టి మూడు గ్రంథాలను విశ్వసించమన్నాడు. ముగ్గురు ప్రవక్తలను విశ్వసించండి అన్నాడు. మూడు గ్రంథాలను చదివి అర్థము చేసుకున్నప్పుడే కదా! ముగ్గురి ప్రవక్తలను విశ్వసించగలము. ఒక్క గ్రంథాన్ని, ఒక్క ప్రవక్తని విశ్వసించమని దేవుడు ఎక్కడా చెప్పలేదు. దేవుడు చెప్పినప్పుడు మూడు గ్రంథాలను చదివి విశ్వసించాలంటే పై రెండు గ్రంథాలలో కల్పితాలు ఏర్పడినవి వాటిని చదివితే మాకు అయోమయ పరిస్థితి ఏర్పడదా? అన్న మీ ప్రశ్న సమంజసమయినా దేవుని వాక్కును ఎవ్వరూ మార్చలేరు, మీరు నిజమైన దేవుని విశ్వాసులు, విధేయులైతే, ఏ కాలములో అయినా ఆయన వాక్కులను (వాక్యాలను) గుర్తు పట్టగలరు. "ఫుర్‌ఖాన్" అంటే సత్యాసత్యాలు, ధర్మాధర్మాల భేదాన్ని ప్రస్ఫుటం చేసి చూపే వస్తువు అని భావము. ధార్మిక

www.thraithashakam.org

జ్ఞానాన్ని దేవుడు నీకు ప్రసాదిస్తాడు. దీని పేరు ఖుర్‌ఆన్‌లో 25వ సూరాకి పెట్టబడింది.

ఇప్పుడు సత్యము అంటే ఏమిటో తెలుసుకుందాము. ఎప్పటికీ నిలచి ఉండేదేదయితే వుందో అదే సత్యము అని అనవచ్చు. కానీ చాలామంది సత్యాన్ని 'నిజం' అని భ్రమిస్తారు. నిజము అంటే ఒక కాలానికి వర్తించి, ఒక కాలానికి వర్తించకుండా పోతుంది. ఉదా॥ ఒకరి ఇంటికి వనిత అనే ఆమె వచ్చిందనుకోండి. అక్కడ లలిత అనే పాప గం.8.30 ని॥ ఆడుకుంటుందనుకోండి. అది చూచిన వనిత రామయ్య వాళ్ళింటికి వెళ్ళి కూర్చుందనుకోండి. మరోసారి కవిత అనే ఆమె గం.8.33 ని॥లకు లలిత అన్నం తింటున్నప్పుడు వచ్చిపోయి రామయ్య ఇంటికి పోయిందను కోండి. రామయ్య గం.8.36 ని॥లకు వచ్చి లలిత ఏం చేస్తుంది? అన్నప్పుడు, వనితేమో ఆడుకుంటుందని, కవితేమో అన్నం తింటుంది అని చెప్పినప్పుడు ఇద్దరూ ఆ మాటలను విని వాదులాడుకోవచ్చు. వనిత చూచినది నిజము, కవిత చూసినది నిజము కానీ, కాలానుగుణంగా ఒకసారి నిజమైనది, మరొసారి అబద్ధంగా మారుతుంది. కానీ సత్యము అలా కాదు కాలానుగుణంగా మారదు. ఎప్పటికీ అలాగే మార్పు లేకుండా నిలిచి ఉంటుంది. ఉదా॥ మనము ఇంటిముందు వేసుకున్న చెట్లు ఒక కాలములో మొలకెత్తుతాయి, ఒక కాలములో పెరిగి పెద్దదవుతాయి. ఒకకాలములో చనిపోయి లేకుండా పోతాయి. అలాగే సర్వ జగతి మార్పు చెందుతూ, ఒక కాలములో సత్యము అనిపించినా, వేరేకాలములో అసత్యంగా గోచరిస్తుంది. కానీ సర్వసృష్ఠికీ విరుద్ధంగా తన ధర్మాలను నిర్ణయించిన దేవుడు, ఎప్పటికీ మార్పు చెందక సృష్ఠి పుట్టక ముందు ఎలా ఉన్నాడో ఇప్పటికీ అలాగే ఉండును. ఆయన వాక్కు కూడా ఎప్పటికీ

అలాగే ఉండును. దేవునిమాటలు ఏవి కాకుండా ఉంటాయో, అవి కాలానుగుణంగా మారుతూ ఉంటాయి ఉదా॥ మన జీవన ఆచారాలు, సాంప్రదాయాలు, ఆహార, వస్త్ర, వేష, ఆరాధన తీరులు కాలానుగుణంగా మారుతుంటాయి. ఇవి దేవుని వాక్కులు కావు, మంచి మాటలు. ఇదే సమాచారము పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో చూద్దాము.

24వ సూరా 25వ ఆయత్ **(24-25) "ఆరోజు అల్లాహ్ వారికి న్యాయబద్ధంగా పూర్తి ప్రతిఫలాన్ని (శిక్షను) ఇస్తాడు. అప్పుడు అల్లాహ్‌యే సత్యమనీ, (ఆయనే సత్యాన్ని) స్పష్టపరచేవాడనీ వారు తెలుసుకుంటారు."**

6వ సూరా 115 ఆయత్ **(6-115) "సత్యంరీత్యా, న్యాయంరీత్యా గానీ నీ ప్రభువు వాక్కు సంపూర్ణమైనది. ఆయన వాక్కులను మార్చగల వాడెవడూ లేడు. ఆయన ప్రతీదీ వినేవాడు, ప్రతీదీ తెలిసినవాడు."**

21వ సూరా 18వ ఆయత్ **(21-18) "అదీ కాదు. మేము సత్యాన్ని అసత్యంపై విసిరికొడతాము. అది అసత్యము యొక్క మాడు బద్దలు కొడుతుంది. దానితో అది (అసత్యము) అంతమైపోతుంది. మీరు కల్పించే మాటలన్నీ మీ పాలిట వినాశకరంగా పరిణమిస్తాయి సుమా!"**

17వ సూరా 81వ ఆయత్ **(17-81) "ఇంకా ఈ విధంగా ప్రకటించు సత్యము వచ్చేసింది. అసత్యము సమసిపోయింది. నిశ్చయంగా అసత్యము సమసిపోవలసిందే."**

22వ సూరా 62వ ఆయత్ **(22-62) "ఇంకా అల్లాహ్‌యే సత్యం. అల్లాహ్‌ను వదలి వారు మొరపెట్టుకొనే వారంతా అసత్యం. ముమ్మాటికీ అల్లాహ్‌యే సర్వోన్నతుడు, గొప్పవాడు."**

www.thraithashakam.org

34వ సూర 49వ ఆయత్ **(34-49) "(ఇంకా ఇలా చెప్పు) సత్యం వచ్చేసింది. అసత్యము ఇంతకుముందు కూడా ఏమీ చేయలేక పోయింది. ఇక మీదట కూడా ఏమీ చేయజాలదు."**

41వ సూరా 42వ ఆయత్ **(41-42) "అసత్యము జ్ఞానము దరిదాపులలోకి రాదు. దానిముందు నుండిగానీ, దాని వెనుక నుండికానీ రాజాలదు. (ఎందుకంటే) అది మహా వివేకవంతుడు ప్రశంశనీయుడైన అల్లాహ్ తరఫున అవతరింప చేయబడినది."**

47వ సూరా 3వ ఆయత్ **(47-3) "ఇలా ఎందుకు జరిగిందంటే అల్లాహ్‌ను తిరస్కరించిన వారు అసత్యాన్ని అనుసరించగా, విశ్వాసులేమో తన ప్రభువునుండి వచ్చిన సత్యాన్ని అనుసరించారు. ఇలాగే అల్లాహ్ మానవులకు వారి స్థితి గతులను తెలియపరుస్తాడు."**

34వ సూరా 38,45 ఆయత్‌లు **(34-38) "మరి ఎవరైతే మా ఆయత్‌లను లొంగ తీసుకొనే ప్రయత్నాలు చేస్తారో వారు శిక్షకు హాజరు పరుచగలుగుతారు."**

**(34-45) "వారి పూర్వీకులు కూడా మా బోధలను త్రోసిపుచ్చారు. మేము వారికి ప్రసాదించిన దానిలో పదవ వంతుకు కూడా వీరు చేరుకోలేదు. మొత్తానికి వారు నా ప్రవక్తలను ధిక్కరించారు. మరి నా శిక్ష ఎంత (కఠినంగావుందో చూడు)"**

పైన చెప్పిన ఆయత్‌ల ప్రకారము దైవగ్రంథములో ఎన్ని కల్పితాలు ఉన్నా అవి విశ్వాసుల హృదయాలను మార్చలేవు. సత్యమును ఎప్పటికీ అసత్యము మభ్యపరచలేదు. ఖుర్ఆన్ స్థూలంగా ఉన్నదానిలో సూక్ష్మమైన భావానికి భావ కాలుష్యం "హృదయం" అనే పదానికి ఎలా ఏర్పడిందో

అలానే ఖుర్ఆన్‌లో కూడా దేవుడు ముందు చేసిపెట్టిన నిర్ణయం ప్రకారము భావకాలుష్యము ఏర్పడగలదు. ఆ భావ కాలుష్యాన్ని తొలగించడానికి మళ్ళీ దేవుడు తన దూతను పంపి ఆ కాలుష్యాన్ని తొలగించును. దేవుని దూత భావ కాలుష్యాన్ని తొలగించి దేవుని ధర్మాలను తెలిపినప్పుడు, దేవునికి విధేయులుగా ఉన్నవారు మేము వీటిని విశ్వసించాము అని నోటితో చెప్పి మనస్ఫూర్తిగా విశ్వసించును. అంతేకానీ భావ కాలుష్యానికి గురైన గ్రంథాలనుండి ధర్మము ఏదో ఆధర్మము ఏదో సత్యము ఏదో, అసత్యము ఏదో ఏ మానవమాత్రునికీ తెలియబడదు. ఇక ఏ దూత వచ్చినా మూడు గ్రంథాలను అనుసరించి చెప్పవలసిందే అని ముహమ్మద్‌గారు ఆఖరి ప్రవక్తే నని, ఇంకా ఏ గ్రంథము రాదు కాబట్టి అంతిమ దైవగ్రంథమని దేవుడు చెప్పించాడు కానీ, తన దూత రాడు అని ఎక్కడా చెప్పలేదు. ఎందుకంటే ఆయన సృష్ఠికి ముందే నిర్ణయించినట్లు ధర్మాలు అధర్మాలుగా కాలక్రమేపీ మారుతూ ఉంటాయి. మళ్ళీ దేవుని దూత వచ్చి అధర్మాలను వేరుగా ధర్మాలు వేరుగా వేరుపరచి తెలుపుతూ ఉంటాడు. ఇది ఆయన నిర్ణయించి పెట్టిన నిర్ణయం.

**ఖుర్ఆన్ గ్రంథ ప్రజలు మరోవర్గము :** మీరు ఏం మాట్లాడుతున్నారో మీకు అర్థం అవుతుందా! 'దానము-ధర్మముకాదు' అంటున్నారు. మీకు ఇలా నూరిపోసిన ఆ గురువుకు 'దానము-ధర్మము కాదు' అని ఎవరు చెప్పారు?

**సమన్వయకర్త జవాబు :-** మీరు చెబుతున్నట్టు మా గురువుగారు "నన్ను గురువు" అని పిలవకండి అంతేకాదు **"గురువు"** అని ఎవ్వరినీ పిలువకండి అని చెబుతారు. గుర్తించబడినవాడు గురువుకాదు, గురువు ఎప్పటికీ గుర్తించ

బడదు అని చెబుతారు. బ్రహ్మవిద్యాశాస్త్రము ప్రకారము మేము కూడా దీనినే విశ్వసిస్తాము. కానీ ప్రపంచ పరంగా విద్య నేర్పిన వారిని గురువు అని చెప్పినట్లు మేము కూడా 'గురువుగారు' అని అనవలసివచ్చినది. పైగా ఆయన ఏ సమాచారము చెప్పినా "నాకు తెలియదు, నా పొరుగువాడు చెబితేనే, నేను మీకు చెబుతున్నాను" అని అంటుంటారు. కాబట్టి మా గురువు గారి పొరుగువాడు ఆయనకు 'దానము-ధర్మము కాదు' అని చెబితే, ఆయన మాకు చెబితే, మేము విని మీకు చెబుతున్నాము కానీ మాకూ తెలియదు. మేము ఈ సమాచారాన్ని విశ్వసించాము అంతేకాని మిమ్మల్ని కూడా విశ్వసించమని మేము చెప్పడము లేదు. అది మీ ఇష్టము. కానీ సమాచారము విని ఇది ఎంతవరకు నికార్సయిన మాటో మీ బుద్ధితో ఆలోచించి ఒక నిర్ణయము తీసుకోండి.

దానము, ధర్మము అనునవి అందరము విన్న పదములే. దాన ధర్మము చేయండను జంట పదములను వినుట కూడా సహజమే. ఇక్కడ మనము ముఖ్యముగా తెలుసుకోవలసింది దానము అంటే ఏమిటి? దాన ధర్మమను జంట పదము ఎందుకున్నదను విషయము. దానము అన్న పదము క్రొత్తది కాదు, అందులో ఏ పెద్ద రహస్యము లేదు. దానమంటే తనవద్ద ఉన్నదానిని ఉదారముగా ఇతరులకివ్వడము. ప్రతిఫలము తీసుకోకుండా ఉచిత రీతిన ఇవ్వడము దానమని మనకు తెలిసిన విషయమే. ఇవ్వడము ఒక వ్యక్తికి ధనధాన్యమైనా కావచ్చు లేక ఏ వస్తువులైనా కావచ్చు కానీ, ఇక్కడ ముఖ్యముగా వచ్చిన సమస్య ఏమిటంటే దానమడిగేవాడు ధర్మము చేయండని అడగడమూ, దానం ఇచ్చినవాడు ధర్మం చేశాడను పదము వాడడము చూస్తే దానమునకు ధర్మమునకు తేడా లేనట్లు, దానమే ధర్మమన్నట్లు తెలియుచున్నది. కానీ శాస్త్రబద్ధంగా ధర్మమనగా దైవ

సిద్ధాంతములను తెల్పునది. భగవద్గీతయందు, ఇంజీల్‌యందు, ఖుర్‌ఆన్‌యందు తెల్పినవి ధర్మములని ఉన్నది. దానము అనగా అనుభవరీత్యా మనకు తెలిసినది, ఒక పదార్థమును మరొకరికి ఇవ్వడము. అటువంటప్పుడు దానము-ధర్మము వేరు వేరు అర్థములలో ఇమిడి ఉందని సులభముగా తెలిసిపోవుచున్నది. నేడు దానమును దానమని పలుకక ధర్మమని పలుకుట చాలాచోట్ల ఉన్న విషయమే ఉదా॥ పది మంది భక్తులకు అనుకూలముగా ఉండునట్లు ఒక దేవాలయమునకు ఫ్యానును దానముగా ఇచ్చి దానిమీద ఫలానా వారు ఇచ్చారన్న గుర్తుగా వారి పేరును వ్రాయడము తెలిసిన విషయమే. అయితే అక్కడ వెంకయ్య అనువారు ఇచ్చారనుకుందాము. వెంకయ్య దానము అని ఫ్యానుమీద వ్రాయడములేదు. వెంకయ్య ధర్మమని వ్రాసివుండును. ఇట్లు అనేక దానములు కనపడినా అవి ఇచ్చిన వారిపేరు మీద ధర్మమని కనిపించుట నేటికాలములో సహజము. దానము-ధర్మము సూత్రప్రాయముగా వేరువేరైనప్పుడు, దానము చేసి ధర్మము చేశామనుకోవడము ఒక ఘోరపాటేనని తెలియుచున్నది. దీనిని జ్ఞానరీత్యా శాస్త్రబద్ధముగా తెలుసుకోవడము ఎంతైనా అవసరము. ఇక్కడ పాఠకులకు ఒక మనవి, మా వ్రాతలు ఒకరికి చెడు ఉద్దేశ్యముతో వ్రాయుచున్నవని మాత్రము అనుకోవద్దండి. తెలియని సత్యమును తెలియచెప్పవలయునను తపన తప్ప మరేమీలేదని గ్రహించుదురని కోరుచున్నాము. అన్వేషణ దృష్టితో ముందుకు చదవండి. ఇట్లు అనేక విధముల దాన ధర్మములకు భేదములు ఉన్నవి. అన్ని విధములా దానముకంటే ధర్మమే గొప్పగా ఉన్నది. అందువలన తెలిసిన పెద్దలు దానముకంటే ధర్మమే శ్రేష్ఠమైనదని తెలిసి "ధర్మం శరణం గచ్ఛామి" అన్నారు కానీ 'దానం శరణం గచ్ఛామి' అనలేదు.

www.thraithashakam.org

ఇన్ని తేడాలుండుటవలన దానమును ధర్మముగా పోల్చు కోకూడదు ఇచ్చిన దానము మీద ఫలానావారి ధర్మమని వ్రాయకూడదు. ఇతరులకిచ్చు దానమును సహితము ఈ దానమునకు వీడు తగునా! తగడా!! అని యోచించి పాత్రాపాత్ర దానము చేయమన్నారు పెద్దలు. తీసుకొనువాడు తగునా తగడా అని తెలియవలయునంటే, వానివెంట మనము తిరగవలసి వస్తుంది. అది జరగనిపని కావున ఎదుటివాని విషయము తెలియనప్పుడు, వానికి దానము చేయవలసి వచ్చినపుడు, దానివలన కర్మ అంటకుండుటకు ధర్మబద్ధముగా చేయమన్నారు. అట్లు చేయుట వలన కర్మ అంటదు. ధర్మబద్ధమనగా ఎలాంటిదను అనుమానము మనకు కలుగవచ్చును. దాన గుణము వలన జరుగు కార్యము కర్మ కారణము చేతనే జరుగుచున్నదనీ, జీవాత్మ అయిన తాను దీనికి కారణముకానని సత్యము తెలిసి, అహంకారమును అణచివేసి ఇవ్వడమే ధర్మబద్ధమైన పని. ఈ ధర్మము ప్రకారము ఏ దానము జరిగినా, ఏ కార్యము జరిగినా అందులోని కర్మ అంటదని భగవద్గీతలోని కర్మయోగ సిద్ధాంతము తెలియజేస్తున్నది.

దానము చేయువారందరూ కర్మయోగ సిద్ధాంతమును తెలిసిన జ్ఞానులు కావలయునంటే అదీ కష్టమే. దాతలందరూ కర్మయోగ సిద్ధాంతమును ఆచరించలేరు. అటువంటప్పుడు దానము చేసేది మానుకోవాలా? అను సంశయమేర్పడును. అట్లు మానుకోవలసిన పని ఏమీ లేదు. దానికి ఒక ఉపాయము తెల్పుచూ మన పెద్దలు దానధర్మ అను జంట పదములను ఉపయోగించారు. దీనిలో అర్థమేమంటే నీవు దానము చేస్తే ధర్మబద్ధముగా చేయి, లేకపోతే ధర్మము కొరకు చేయి అని తెల్పుచు దానధర్మములన్నారు. ధర్మబద్ధముగా అంటే దేవుడు తెల్పిన

కర్మయోగ సిద్ధాంతము తెలిసిన జ్ఞానులై ఉండాలి. అట్లు కానపుడు ధర్మము కొరకు అన్నారు. ధర్మము కొరకు అంటే ఎలా అని కూడా అనుమానము రావచ్చును. దానికి సమాధానమేమనగా! ప్రపంచ సంబంధము కాకుండా దేవుడు తెల్పిన విధానములకు ఉపయోగించుటకు ఇవ్వబడిన దానిని ధర్మము కొరకని అర్థము. దేవుడు తెల్పిన జ్ఞానము కొరకు ఆ జ్ఞానము అందరికీ తెలియుట కొరకు, జ్ఞానము నశించిపోకుండుట కొరకు, తగిన విధానముగా చేయు దానమును దేవుని ధర్మము కొరకు చేసినదని తెలియు చున్నది. దానమునకు ధర్మమునకు కొన్ని తేడాలను చూడండి.

| **దానము** | **ధర్మము** |
|---|---|
| 1) ఒకరికిచ్చునది. ఇచ్చినది ఏదైనా తీసుకొన్న వాని దగ్గర కొంత కాలమునకు తరిగి పోగలదు. | 1) ఒకరికి తెల్పునది. తెల్పిన విషయము శాశ్వతముగా నిలిచి పోవును. |
| 2) ధన,కనక,వస్తు,వాహన రూపము లో యుండవచ్చును. | 2) ఆత్మ సంబంధ విషయము మాత్రముగానే ఉండును. |
| 3) చేయువారు ప్రపంచ ధనికులై ఉందురు. | 3) తెలుపువారు జ్ఞానధనులై ఉందురు. |
| 4) చేయుట వలన క్రొత్తకర్మ సంభవించును. | 4) ఆచరించడము వలన ఉన్న కర్మ నశించి పోవును. |
| 5) చేయుట వలన ప్రపంచములో కీర్తిప్రతిష్ఠలేర్పడును. | 5) ఆచరించుట వలన ప్రపంచ మునకతీతమైన మోక్షమేర్పడును. |
| 6) చేసిన దానము వలన తీసుకొన్న వానికి కష్టనష్టాలు కలుగవచ్చు | 6) తెలుసుకొన్న వారికి సుఖ దుఃఖములనుండి బయటపడు |

| | |
|---|---|
| లేక సుఖసౌఖ్యములు కలుగ వచ్చును. | విధానము కలుగును. |
| 7) ఆశ అను గుణమునకు వ్యతిరిక్తమైనది. | 7) గుణముకాదు, దేవుని తెల్పు శాసనము. |
| 8) చేయుట వలన పుణ్యము లభించును. | 8) ఆచరించుట వలన మోక్షము లభించును. |

**ఖుర్ఆన్ గ్రంథ ప్రజల మరోవర్గం :-** ప్రశ్న : మీరు మా ఖుర్ఆన్ గ్రంథ వర్గముల వారినే ప్రశ్నించుచున్నారు కానీ, ఇతర దైవగ్రంథవర్గములకు ఎందుకు చెప్పడము లేదు? ఇక ప్రవక్తలు రారు అని దేవుడు చెప్పాడు కానీ దూత వస్తానన్నాడు. ఆ దూత ఎందుకు వస్తాడు?

**సమన్వయకర్త జవాబు :-** మీరు అన్నట్లు ఖుర్ఆన్ మీ వర్గమునకే గ్రంథముకాదు. అది సర్వమానవాళికీ గ్రంథము. మీరు మరోసారి మా ఒక్కరిసొత్తు ఖుర్ఆన్ అని ఎప్పుడూ చెప్పకండి. అది అందరి సొత్తు. ప్రత్యేకించి మేము ఒక ముస్లీమ్‌గా ఇస్లాం వర్గములో ఉన్నందున, ఇస్లామ్ సమాజానికి మా గురువు గారు తెల్పిన విధానమును తెల్పాలి అను తపన తప్ప వేరే ఏ ఉద్దేశ్యము మాకు లేదు. ఈ ఒక్క సమాజానికి చెప్పినా మిగతా రెండు సమాజాలకు కూడా ఇది వర్తించగలదు. ఎందుకంటే దేవునివాక్కు ప్రతి సమాజానికి వర్తించగలదు. ఇక “దూత వస్తాడు” అని మేము ప్రత్యేకించి చెప్పడములేదు. మూడు మూల గ్రంథాలలోనే దేవుడు ఇలా చెప్పాడు చూడండి ఒకసారి...

**పరమ పవిత్ర పరిశుద్ధ (తౌరాత్) భగవద్గీత జ్ఞానయోగమను అధ్యాయము లో 8వ శ్లోకములో...**

www.thraithashakam.org

*శ్లో॥ 8 :* *పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్।*
*ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥*
*(సాకారము)*

భావము :- సాధుజనుల నెల్ల సంరక్షణముసేయ దుష్ట జనులఁబట్టి ద్రుంచివైవ, సకలధర్మములను సంస్థాపన మొనర్ప యుగయుగంబునందు నుద్భవింతు.

పరిశుద్ధ (ఇంజీల్) బైబిలు గ్రంథములో యోహాను సువార్త 14వ అధ్యాయము 25, 26 వచనములు.

**25) "నేను మీయొద్ద ఉండగానే ఈ మాటలు మీతో చెప్పితిని"**

**26) "ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును."**

పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో 89వ సూరా 21, 22వ ఆయత్‌లలో "దేవుడు అవతరిస్తాడు" అని ఉన్నది చూడండి...

**(89-21) "భూమిని ఎడాపెడా దంచి తుత్తునియలుగా చేయటం జరిగినప్పుడు మీ ప్రభువు అవతరిస్తాడు"**

**(89-22) "దేవదూతలు బారులు తీరియుండగా దేవుడు అవతరిస్తాడు."**

పైన తౌరాత్ గ్రంథములో **'దేవుడు తన ధర్మాలను తెల్పుటకు ఏ యుగమందైనా వస్తాను'** అని అన్నాడు. ఇంజీల్‌లోనూ **'ఆదరణకర్త వస్తాడు'** అని అన్నాడు. ఖుర్ఆన్ గ్రంథములోనూ **'దేవుడు అవతరిస్తాడు'** అని

ఉన్నది. ఇంకా 15వ సూరా 9వ ఆయత్‌లో **(15-9) "మేమే ఈ ఖుర్ఆన్‌ను అవతరింపజేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము"** అన్నాడు. ధర్మాలను రక్షించడానికి ఏ మానవమాత్రుడు యోగ్యుడు కాదు. ధర్మాలనుసరించి నడవడానికే మానవులు అర్హులు. కాబట్టి దేవుడు ఖుర్ఆన్ గ్రంథాన్ని మేమే రక్షిస్తాము అని అన్నాడంటే, స్థూలముగా కాదు సూక్ష్మముగా తన ధర్మాలకు ఏర్పడిన భావకాలుష్యాన్ని, కల్పితాలను వేరుపరచి తేట తెల్ల బరుచుటే ఖుర్ఆన్ గ్రంథములోని ధర్మాలను దేవుడు కాపాడినట్టు. ఇక్కడ ఇంజీల్‌లో 'ఆదరణకర్త' వస్తాడు అంటే ముహమ్మద్ ప్రవక్తగారు అని అందరూ పొరపాటుపడినారు. 'వేటిని వినునో వాటినే బోధించును' అంటే జిబ్రయేల్ చెప్పినది ప్రవక్త విని చెప్పడమే అని పొరపాటుపడినారు. ప్రథమ ప్రవక్త కృష్ణమూస తనకు ఎవరూ చెప్పనిదే తనకు తానుగా బోధించెను. ద్వితీయ ప్రవక్త ఈసా తనకు ఎవరూ చెప్పనిదే తనకు తానుగా బోధించెను. కానీ ముహమ్మద్ ప్రవక్త తనకు తానుగా బోధించక జిబ్రయేల్ చెప్పినది బోధించెను. ఇక్కడ గమనించవలసినది ఏమనగా! ఇద్దరు ప్రవక్తలు తనకు తానుగా బోధించినవారు ప్రవక్తలే అయినా, వాళ్ళు ప్రవక్తలు కాదు, దేవుని దూతలు. కానీ అంతిమ దైవగ్రంథమును బోధించుటవలన ముహమ్మద్ ప్రవక్త అంతిమ ప్రవక్త అయ్యారు. ఇక దేవుని దూతవస్తే ఆ మూడింటి గ్రంథాలలోనిదే బోధించును కనుక 'వేటిని వినునో వాటినే బోధించును' అనే వాక్యము నెరవేరును. ఒక ఉదా॥గా ఒక తండ్రికి ముగ్గురు కొడుకులు ఆపదలో చిక్కుకుంటే ఆ తండ్రి ముగ్గురినీ కాపాడును గానీ ఒకరిని రక్షించి మరొకరిని వదలివేయునా!

అదే విధంగా 'దేవుడు ఖుర్ఆన్‌ను రక్షిస్తాను' అని అన్నాడంటే, వేరే గ్రంథాలను నేను పట్టించుకోను అని అన్నట్టా! పై రెండు గ్రంథాలలో

నేను ఈ గ్రంథాలను పట్టించుకోను అని అన్నట్టు ఎక్కడైనా శాస్త్రబద్ధమైన ఆధారము ఉందా! పిల్లి కళ్ళుమూసుకొని పాలను తాగుతూ నన్ను ఎవరూ చూడటం లేదు అని అనుకున్నట్లు, ఒక గ్రంథమైన ఖుర్ఆన్‌లోని ఒక ఆయత్‌ని పట్టుకుని వేరే గ్రంథాలలో ఏముందో తెలియకనే ఖుర్ఆన్ గ్రంథమునే దేవుడు కాపాడుతాడు అని ఎలా ఒక్క గ్రంథ ప్రజలే నిర్ణయం తీసుకుంటారు. ప్రథమ దైవగ్రంథములో నేను ప్రతి యుగములో ధర్మాలను కాపాడుటకు వస్తాను అని అంటే, ఆ వాక్కుకు వ్యతిరేకంగా మా అంతిమ గ్రంథాన్నే దేవుడు కాపాడుతానన్నాడు అని ఎలా చెప్పగలరు? సృష్ఠి ఆదిలో నుండి ఒకే ధర్మమే నేను మీకు చెబుతున్నాను. ఒక గ్రంథానికి ధృవీకరణగా మరో గ్రంథాన్ని పంపుతున్నాను, ప్రతి గ్రంథాన్ని ప్రతి ప్రవక్తని విశ్వసించండి అని చెబితే, 'ఈ ఒక్క గ్రంథాన్నే దేవుడు కాపాడుతాడు, ప్రళయం వరకూ ఇక ఎవ్వరూ రారు' అని దేవుని మాటనే మభ్యపరుస్తున్నారు. ప్రజలను మా గ్రంథమే ఆఖరీ గ్రంథము, మా ప్రవక్తే ఆఖరీ ప్రవక్త, మా మతాన్ని స్వీకరిస్తేనే దేవుడు తెలియబడతాడు అని మతమార్పిడిని ప్రోత్సహిస్తున్నారు. ప్రజలకు శరీరము బయటనున్న ఆచరణలు చెప్పి భేదాభిప్రాయాలను సృష్ఠిస్తున్నారు. గ్రంథాలలో కల్పితాలు ఉన్నా, సత్యాలను ఎవ్వరూ అసత్యంగా మార్చలేరని ఎన్నో ఆయత్‌లలో చెప్పినా కూడా వాళ్ళ గ్రంథాలలో కల్పితాలు ఏర్పడ్డాయి. మూలాలు లేవు అనీ, సత్యము ఎప్పటికీ అసత్యంగా మారిపోయి అలానే ఉంటుందని అనుకున్నారు.

పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో 8వ సూరా 8వ ఆయత్ **(8-8) "అపరాధులకు ఎంతగా సహించరానిదయినా సరే సత్యము సత్యంగా, అసత్యం అసత్యంగా నిగ్గుతేలాలన్నది (ఆయన అభిమతం). ఇలా దేవుడు**

**ఎక్కడా తన సత్య వాక్కుపై అసత్యాల అధికారము చలామణి కానివ్వడు. కొంతకాలం సత్యం, అసత్యంగా ఉన్నా మళ్ళీ యధావిధిగా తన ధర్మాలను పునరుద్ధరిస్తాడు దేవుడు."**

2వ సూరా 253వ ఆయత్‌లో **(2-253) "వీరిలో కొందరికి మరికొందరిపై మేము ప్రాధాన్యతనువొసగాము. వీరిలో కొందరితో అల్లాహా సంభాషించాడు. కొందరి తరగతులను ఉన్నతం చేశాడు. ఇంకా మేము మర్యమ్ కుమారుడగు ఈసాకు స్పష్టమైన సూచనలు ప్రసాదించాము. పరిశుద్ధాత్మ ద్వారా అతనికి తోడ్పాటునందించాము. ఒకవేళ అల్లాహాయే గనుక తలిస్తే వీరి తర్వాత స్పష్టమైన నిదర్శనాలు చూసిన ప్రజలు పరస్పరం తగవులాడుకునే వారు కాదు. కానీ వారు విభేదాల్లో పడిపోయారు. వారిలో కొందరు విశ్వసించగా, మరికొందరు అవిశ్వాసులుగా ఉండిపోయారు. అల్లాహా గనుక కోరితే వీరు పరస్పరం కలహించుకునే వారు కారు, కానీ అల్లాహా మాత్రము తాను తలచిందే చేస్తాడు."**

ఈ ఆయత్‌లో ఒక ప్రవక్తపై మరొక ప్రవక్తకు ప్రాధాన్యత నొసగాను అంటే అర్థం అందరూ ప్రవక్తలే కానీ, తాము వినినది చెప్పకుండా సొంతంగా ఏ ప్రవక్త అయితే చెపుతున్నాడో, ఆ ప్రవక్త వ్యక్తి కాదు. దేవుని దూత కాబట్టి అందరి ప్రవక్తలపై సొంతంగా బోధించే దేవుని దూత ఎవరుంటారో ఆయనదే ప్రవక్తలందరిపై ప్రాధాన్యతను సంతరించుకున్న వాడు. సొంతంగా బోధించే దేవుని దూతలు ఎందరు వచ్చినా అందరూ వేర్వేరు పోలికలతో ఉన్నా ఒక్కరే. ఉదా॥ నీరు ఒక్కటే అయినా అది మేఘంలో అదృశ్యరూపములో ఉంటుంది. నేలపై ద్రవరూపములో, అతి

శీతలంలో గడ్డగా ఉంటుంది. కానీ అంతా నీరే కానీ వేర్వేరు రూపాలుగా వుంది. అలాగే ఒకే దేవుని దూత ధర్మాలను పునరుద్ధరించడానికి ఏ రూపాలలో వచ్చినా వాడు ఒక్కడే. కాబట్టి ప్రవక్తలందరిమీద అతనిదే పై చేయి.

చాలామంది ధర్మాన్ని రక్షించితే ధర్మమే మిమ్ములను రక్షించు తుందని పెద్దలు చెప్పుచున్నారు. ధర్మమంటే ఏమిటని తెలిసినప్పుడు కదా! మేము దానిని రక్షించేదని కొందరడుగుచున్నారు. ధర్మమనునది ఫలానాయని సూచించుటలో చాలా గ్రంథములు ఉన్నవి. ఆ గ్రంథముల వలన తెలుసుకున్నవి ధర్మములా కాదా! అను ప్రశ్న కూడా మానవునియందు ఉద్భవించినది. ఈ విధముగా ఈ దినము మానవునిలో ధర్మమంటే ఏమిటో తెలియని స్థితి ఏర్పడినది. దీనినే భగవద్గీతయందు 'ధర్మగ్లాని' అని భగవంతుడన్నాడు. మానవునికి ధర్మములు తెలియనప్పుడు 'ధర్మగ్లాని' ఏర్పడుతుందని, ధర్మముల స్థానములో అధర్మములు తిష్టవేస్తాయని తెలిసిన మన పెద్దలు, ధర్మములు మానవునియందు చెరగని విధముగా ఉండ వలెయునని యోచించి, ధర్మములను మన కట్టుబొట్టు ఆచరణలయందు కూడా చొప్పించి ఉంచారు. పెద్దలు చేసిన ఈ అమోఘమైన యోచన చాలా ప్రశంసనీయమైనది. చాలామంది తమబోధలో ధర్మాన్ని రక్షించండి ధర్మమే నిన్ను రక్షించుతుందియని విన్నవారు, తన్ను తాను రక్షించుకోలేని ధర్మము మమ్ములనెట్లు రక్షించునని అనడము జరుగుచున్నది. కానీ ధర్మములకు ముప్పుకల్గినప్పుడు, అవి తెలియకపోయినపుడు నేనే వచ్చి వాటిని తెలియబరచి వాటిని రక్షించుతానని దేవుడు గీతయందు చెప్పాడు. దీనినిబట్టి ధర్మములనునవి ఏవో దేవునికొక్కనికే తెలుసు, ఆయనే వాటిని రక్షింపగలడని పూర్తిగా తెలియుచున్నది. ఇదే సమాచారము పవిత్ర ఖుర్ఆన్

www.thraithashakam.org

గ్రంథములో 'దీనిని మేమే కాపాడుతాము' అని చెప్పారు. ధర్మములను మానవుడు రక్షించలేడు, మానవుడు ధర్మములను ఆచరించడమే కర్తవ్యము, ధర్మములను నీవు ఆచరించుట వలన ధర్మములు నిన్ను కర్మనుండి రక్షించ గలవనుట సత్యమైనమాట. మానవుని చేత ధర్మము రక్షింపబడేటట్లయితే దేవుడు భగవంతునిగా పుట్టనవసరము లేదు. ధర్మరక్షణ కోసము దేవుడే దూతగా అవతరించుచున్నాడు. కావున నీవు ధర్మాన్ని రక్షించలేవు. ఆయన ఇవి ధర్మములు అని తెలిపితే విశ్వసించగలవు.

**మీకు దేవుడు దూతగా ఎప్పుడు వస్తాడు? అని అనుమానముంటే**

1) ఎప్పుడైతే ధర్మాలు అధర్మాలుగా మారిపోతాయే అప్పుడు దేవుడు దూతగా అవతరిస్తాడు.

2) ఎక్కడైతే ఏకదైవ సిద్ధాంతము బోధించబడుతుందో అక్కడే దేవుని దూత వచ్చినట్లు.

3) ఎక్కడైతే తోలబడేవాడు, తోలేవాడు, సాక్షిగా ఉన్నవాని గురించి విపులముగా తెలియబడుతుందో అక్కడే దేవుడు అవతరించినట్లు.

4) ఎక్కడయితే బయటి ఆచరణలు తెలుపక శరీరములోనే ఆచరణలు తెలుపబడుతున్నవో అక్కడే దేవుని దూత వచ్చినట్లు.

5) ఎక్కడైతే, కుల,మత,భేదములు లేకుండా, మతమార్పిడుల ప్రసక్తే లేకుండా, జ్ఞానము బోధించబడుతుందో అక్కడే నిజమైన జ్ఞానము బోధించ బడినట్లు.

6) ఎక్కడైతే ఏ ఆయత్‌గానీ, శ్లోకముగానీ, వాక్యముగానీ శరీరం బయట తెలుపక, శరీరములోపలే దాని అర్థాన్ని తెలుపబడుతుందో అక్కడే నిజధర్మము తెలుపబడుతున్నట్లు.

www.thraithashakam.org

7) ఎక్కడైతే మాయ, మంత్రాలను చేసి చూపక నిజ జ్ఞానాగ్ని యొక్క నిరూపణ జరుగుతుందో అక్కడే నిజజ్ఞానము వెలువడినట్లు.

8) ఎక్కడైతే "ఈ భూమిమీద ఎవ్వరూ గురువులు కాదు, గుర్తించబడినవాడు గురువుకాదు, గుర్తించబడనివాడే గురువు, ఆయనే దేవుడు" అని ఆదేశించినప్పుడే దేవుని ఆదేశం అక్కడే పొందినట్లు.

9) "ఎక్కడైతే దేవుడు, దేవుని దూతగా వస్తాడుకానీ, దేవుని దూత దేవుడు కాదు అని చెప్పబడుతుందో అక్కడే దేవుడు అవతరించినట్లు" అని సూత్రప్రాయముగా మాకు మా గురువుగారు చెప్పారు. అని సమన్వయకర్త చెప్పడము జరిగింది.

ఇప్పటిదాకా ఒక ఉదాహరణగా కొన్ని కల్పితాల పాత్రలను ఉపయోగించి నీకు జ్ఞానము బాగా అర్థమవడానికి చెప్పాను దీన్ని నువ్వు సత్యమని విశ్వసించితే విశ్వసించు లేకపోతే వదలిపెట్టు. నువ్వు నాకు అర్థమవ్వడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను అని చెప్పితే దానికి నేను సమాధానము ఇంతవరకూ చెప్పాను అని ఒక గురువుగారు చెప్పారు.

KHUDA ISLAMIC SPIRITUAL SOCIETY
K.I.S.S

# యోగీశ్వరుల వారి ఉద్దేశ్యము

దేవుని సృష్ఠిలో ప్రతి జాతియందు ఆడ, మగ అను తేడా ఉండడము అందరికీ తెలిసినదే. మనుషులయందేకాక, పశు, పక్షి, మృగాదులందు కూడా ఆడ, మగ తెగలను దేవుడు తయారు చేశాడు. తన సృష్ఠియంతయూ ప్రకృతి పరమాత్మల శక్తితో నిండియున్నదని అందరికీ తెలియునట్లు భూమిమీద ఆడ, మగ శరీరములను దేవుడు తయారు చేశాడు. ప్రకృతి పురుషుల సంబంధముతోనే జగతిలోని ప్రతి జీవరాశి జన్మించుచున్నదని, భగవద్గీతలో గుణత్రయ విభాగయోగమను అధ్యాయమున మూడు, నాలుగు శ్లోకములలో చెప్పడమైనది. తన సృష్ఠి విషయము అందరికీ తెలియునట్లు అదే నమూనానే దేవుడు భూమిమీద ప్రతిష్ఠించాడు. దేవుడు తనను పురుషుడనీ, ప్రకృతిని స్త్రీయనీ గీతయందే చెప్పాడు. స్త్రీ అయిన ప్రకృతి, పురుషుడయిన దేవుని బీజము చేత గర్భము ధరించి జీవులనబడు సంతతిని తయారు చేయుచున్నదని, భూమిమీద పుట్టిన ప్రతి మనిషి, ప్రతి జంతువు, ఏ జీవరాశి అయినా దేవుని సంతతేనని భగవద్గీతయందే తెలుపబడినది. అందువలన నేడు భూమిమీద పుట్టిన ప్రతి మనిషి దేవుని సంతతేనని చెప్పకనే తెలిసిపోవుచున్నది.

మనుషులలో నేడు ఎన్నో మతములున్నవి. ప్రతి మతము ప్రత్యేకమైన షరియత్‌ను (సాంప్రదాయమును) పాటించుచూ మాది ప్రత్యేకమైన జ్ఞానమనీ, మా దేవుడు వేరనీ అంటున్నారు. తెలిసో తెలియకో ఎవరు ఎట్లు మాట్లాడినా, ఏ మనిషి మాట్లాడినా వాడు ప్రకృతికి, పరమాత్మకు పుట్టినవాడేయగును. అప్పుడు వానికి ప్రకృతి తల్లియగును, పరమాత్మ (దేవుడు) తండ్రియగును. ఉదాహరణకు ఇద్దరు హిందువులలో ఒకరు శివభక్తుడుకాగా, మరొకడు రామభక్తుడుగా యున్నాడనుకొనుము.

శివభక్తుడు శివుడే దేవుడని చెప్పినా, రామభక్తుడు రాముడే దేవుడని చెప్పినా వారి ఇద్దరికీ పరమాత్మయే (తండ్రి) దేవుడు అగును. అలాగే ప్రకృతి తల్లి యగును. రామభక్తుడు నా దేవుడు రాముడనినా, శివభక్తుడు నా దేవుడు శివుడే అనినా, వారు ఒకరికి పుట్టి మరొకరిని తండ్రియని చెప్పినట్లగు చున్నది. భాషరాని మూగ జంతువులు కూడా మందలో కలిసిపోయిన తమ తల్లిని గుర్తించగలుగుచున్నాయిగానీ, భాష తెలిసిన మనిషి తన తండ్రియైన దేవున్ని తెలియక ఇతర దేవుళ్ళ పేరు చెప్పుకొంటున్నాడు. ఇది ఒక హిందూ సమాజములోని సమస్యేకాదు. ప్రతి మతమునందు గల సమస్యేయని చెప్పవచ్చును. ఉదాహరణకు ఒక ముస్లీమ్‌ను నీ దేవుడు ఎవరని అడిగితే, అతను మా దేవుడు అల్లాయేనని జవాబు చెప్పును. హిందువులవలె ఇద్దరు ముగ్గురు పేర్లు చెప్పక ఒకే దేవున్ని చెప్పడము జరుగుచున్నది.

ముస్లీమ్‌లుగా యున్నవారు హిందువులకంటే శ్రేష్ఠమైన జవాబును చెప్పినా, వారు గ్రుడ్డిగా చెప్పడమేగానీ తెలిసి చెప్పినట్లు కాదు. దేవుని విషయములో దాదాపు ముస్లీమ్‌లందరూ గ్రుడ్డిగా ముందుకు పోవడము తప్ప, చూపుకలిగి ముందుకు సాగుచున్నారని చెప్పలేము. వారికి స్వయంగా దేవుని జ్ఞానము ఏమీ తెలియకపోయినా, వారి పెద్దలు చెప్పు మాటలను బట్టి వారు మాట్లాడుచున్నారే తప్ప, దేవుడు చెప్పిన జ్ఞానమును తెలిసి మాట్లాడలేదని తెలియుచున్నది. వారు నడుస్తున్నది సరియైన మార్గమే అయినా, ఆ మార్గమును గురించి ఏమాత్రము తెలియకున్నా, ఇతరులు చూపిన మార్గమున నమ్మకముతో నడుస్తున్నారు. నడిచే దారి సక్రమమే అయినా ఎక్కడయినా, ఎవరయినా ప్రశ్నించితే దానికి జవాబు చెప్పలేని స్థితిలో నిలిచిపోగలరు. ఒకవేళ తనలోపలే ప్రశ్న వచ్చినా జవాబు

తెలియని స్థితిలో నిలిచిపోగలడు. ఎందుకనగా! దేవుడు అందించిన జ్ఞానమును తాను స్వయముగా తెలియకుండా, ఇతరుల నమ్మకము మీద వారి మాటలను విని ముందుకు పోవుచుండుట వలన, తను వినిన వరకే జవాబు చెప్పగలడు గానీ, వినని ప్రశ్నకు జవాబును చెప్పలేడు.

దేవుడు తన ముస్లీమ్ సమాజమునకు ఇచ్చిన దైవగ్రంథములోని జ్ఞానమును పూర్తి తెలియకున్నా, అందులో కొంత జ్ఞానమును విని దేవుడు ఒక్కడే, దేవుడే ఆరాధ్యదైవము, ఇతరులను ఆరాధించకూడదు అను ముఖ్య సూత్రమును చెప్పుచున్నాడు. అది అంతయూ వాస్తవమే అయినా, వాస్తవమునకు సంబంధించిన వివరము తెలియకుండా పోయిన దానివలన, అనగా! దేవుడిచ్చిన ఖుర్ఆన్ గ్రంథములోని పూర్తి వివరము తెలియక పోవడమువలన, దేవుడు ఒక్కడే ఎందుకు పూజింపదగినవాడు? అని అడిగినా, దేవుడే నిన్ను సృష్టించాడని ఎలా చెప్పగలవు? అని ప్రశ్నించినా దానికి తగిన వివరమును చెప్పలేకపోవుచున్నాడు. ముస్లీమ్‌లందరూ అందరికంటే విశ్వాసములో ముందుయున్నా, తాను ఆచరించునది సత్యమే అయినా, దానికి తగిన వివరమునుగానీ, అర్థమునుగానీ తెలియకయున్నా రని చెప్పవచ్చును. ఉదాహరణకు ఇక్కడ ఒక విషయమును చెప్పు కొందాము. "నీ తండ్రి ఎవరు?" అను ప్రశ్నకు 'మా అమ్మ భర్త' అని సమాధానము చెప్పవచ్చును. ఎవరికయినా అమ్మమొగుడే తండ్రియను మాట సత్యము. దానిని కాదని ఎవరూ చెప్పలేరు. అయితే చెప్పేవాడు చెప్పినది సత్యమే అయినా, అడిగేవాడు రెండవ ప్రశ్నగా "మీ అమ్మ ఎవరు?" అని అడిగితే నాకు నాన్న వరకే తెలుసు, అమ్మ విషయము తెలియదు అని జవాబు చెప్పారనుకోండి, అప్పుడు అమ్మే తెలియకుండా నాన్నను గురించి ఎలా చెప్పుచున్నాడను ప్రశ్నరాగలదు. అతని నాన్న ఫలానావాడని

www.thraithashakam.org

ఇతనే మీ అమ్మకు భర్తయని ఇతరులు చెప్పియుండు మాటను విశ్వసించి చెప్పినా, ఆ మాట సత్యమయినా, పూర్తి వివరము తెలియనప్పుడు అది ప్రశ్నార్థకమగును. మీ నాన్న ఫలానావాడని చూపినా చూచిన వానికి కూడా అది ప్రశ్నేయగును.

మధ్య దైవగ్రంథమయిన బైబిలులో ఉన్న ఒక వాక్యములో **"దేవుడు ఎదురాడని జ్ఞానమును అందించును"** అని చెప్పాడు. లూకా సువార్త 21వ అధ్యాయము 15వ వచనములో ఈ విధముగా ఉన్నది చూడండి. **"మీ విరోధులందరూ ఎదురాడుటకును, కాదనుటకును వీలుకాని వాక్కును, జ్ఞానమును నేను మీకు అనుగ్రహింతును."** ఈ మాటనుబట్టి దేవుడు తన జ్ఞానములో ఎక్కడగానీ ప్రశ్నకు తావులేని విధముగా చెప్పాడని తెలియుచున్నది. దేవుడిచ్చిన మూడు గ్రంథములలో ప్రతి ప్రశ్నకు జవాబున్న మాట వాస్తవమే అయినా, ముస్లీమ్ సమాజము "విధేయత" అను పదమును అడ్డము పెట్టుకొని దేవుడు చెప్పిన జ్ఞానముతో మాకేమి పని?యన్నట్లు జ్ఞానమును పూర్తి తెలియకుండా వదలివేసినది. అమ్మ భర్త తండ్రి అయినా, మొదట అమ్మ తెలియనిదే తండ్రిని ఫలానావాడని చెప్పినా, అది ప్రశ్నార్థక మగును మరియు సంశయాత్మకమగును. **ఎక్కడ సంశయమున్నదో అక్కడ జ్ఞానము లేనట్లే, అట్లే ఎక్కడ జ్ఞానమున్నదో అక్కడ సంశయము లేనట్లే.** అందువలన సృష్టికర్తే దేవుడు అని చెప్పినా సృష్టి అంటే ఏమిటో మొదట తెలిసియుండాలి కదా! సృష్టిని గురించి తెలియనప్పుడు సృష్టికర్తను గురించి చెప్పడము 'అమ్మ ఎవరో తెలియదు నాన్న మాత్రము తెలుసు' అన్నట్లుంటుంది. అలా చెప్పడము మంచిదికాదను ఉద్దేశ్యముతోనే తన ద్వితీయ దైవగ్రంథములో ప్రత్యేకమయిన వాక్యము ద్వారా "నేను మీకు ఇతరులు ఎదురాడని జ్ఞానమును అందించానని" దేవుడు చెప్పాడు. దేవుడు

ఎక్కడ చెప్పినా అది మనుషుల కొరకే, కావున మనిషి అయిన ఏ మతస్థుడుగానీ ఆ మాటను ఆలకించి తీరవలసిందే. ఈ మాట మా గ్రంథములోనిది కాదు, మా దేవుడు చెప్పలేదు అనుటకు వీలులేదు. మూడు గ్రంథములలో ఎక్కడ చెప్పినా అది సర్వమానవులకు వర్తించునదిగా ఉండును.

ప్రథమ దైవగ్రంథమందు **"ఎవడు ఎక్కడ పుట్టినా వానికి తల్లి ప్రకృతి, తండ్రిని నేను"** అని గుణత్రయ విభాగయోగములో నాల్గవ శ్లోకమున చెప్పిన మాటను మరువకూడదు. భూమిమీద మనిషియైనవాడు క్రైస్తవుడయినా, ముస్లీమ్ అయినా, హిందువయినా ముగ్గురికీ దైవ గ్రంథములోని వాక్యము వర్తించును. అందువలన ద్వితీయ దైవ గ్రంథములో చెప్పినట్లు ఇతరులు ఎదురాడని, ఎవరూ ప్రశ్నించని జ్ఞానమును ప్రతి మనిషి కలిగియుండవలెను. అంతేకాక నేను దైవ జ్ఞానిని అనువాడు, నేను విశ్వాసిని అనువాడు, నేను దేవునికి విధేయున్ని అనువాడు తప్పక దేవుని సమాచారమును తెలిసియుండవలెను. నేడు మూడు మతములలోని మనుషులలో గ్రుడ్డి జ్ఞానము తప్ప చూపున్న జ్ఞానము లేకుండా పోయినది. హిందువులకేమో దేవుని మీద నమ్మకమున్నది, అయితే ఆ దేవుడెవరో తెలియక దేవుడు కానివారిని దేవుడు అనుకోవడము జరుగుచున్నది. క్రైస్తవులలో దేవుడు ఒక్కడే అను నమ్మకముండినా వారి గ్రంథము ప్రకారము దేవుడు పరిశుద్ధాత్మయా లేక తండ్రియా లేక కుమారుడా అను సంశయమున్నది. కుమారుడయిన ఏసును ఒకమారు దేవుని కుమారుడు అనడము, మరొకమారు మనుష్యకుమారుడు అనడము జరుగుచున్నది. అట్లే తండ్రి పరిశుద్ధాత్మ అను ఇద్దరిలో ఒకమారు తండ్రియనువాడే దేవుడు అని చెప్పడమూ, మరియొకమారు పరిశుద్ధాత్మయే దేవుడు అని

చెప్పడము జరుగుచున్నది. కావున "ఎవరు దేవుడు?" అనునది ప్రశ్నార్థకము గానేయున్నది. ఈ విధముగా హిందూ, క్రైస్తవులలో ఉండగా మూడవ దయిన ఇస్లామ్ మతములో ప్రతి ఒక్కరూ అల్లానే దేవుడని చెప్పినా, అల్లానే సృష్ఠికర్త అని చెప్పినా అల్లాహ్ అంటే ఎవరో, సృష్ఠి అంటే ఏమిటో తెలియని స్థితి కలదు. కొందరికి నమాజ్, జకాత్ తప్ప ఖుర్ఆన్‌లోని జ్ఞానము తెలియదు. అంతిమ దైవగ్రంథములో ఎంతో అద్భుతమైన జ్ఞానమున్నా, అందులో ఒక్క వాక్యమునకు కూడా సరియైన అర్థము తెలియనివారు ముస్లీమ్‌లలో చాలామందియున్నారు. చివరికి ఖుర్ఆన్ విషయము తెలియనివారు, ఖుర్ఆన్‌ను జిబ్రయేల్ చెప్పిన విషయము తెలియనివారు కూడా కలరు.

ఖుర్ఆన్ గ్రంథము 23 సంవత్సరములు జిబ్రయేల్ ముహమ్మద్ ప్రవక్తగారికి హీరా గుహలలో చెప్పాడను విషయము కూడా తెలియని ముస్లీమ్‌లు దాదాపు 80 శాతము గలరు. ఈ విధముగా ఈ మతము, ఆ మతము అనుటకు అవకాశము లేకుండా అన్ని మతముల వారు మేము తెలిసినవారమనుకొనుచున్నా, వారికి వారి గ్రంథ జ్ఞానమే పది శాతము కూడా తెలియదని చెప్పవచ్చును. అయితే తమ తప్పును కప్పిపుచ్చు కొనుటకు, తాము తెలిసిన వారమనిపించుకొనుటకు, ప్రతి మతములోనూ దైవ గ్రంథములకు సంబంధములేని స్వంత జ్ఞానమును తయారు చేసుకొని దానికి ఒక్కొక్కరు ఒక్కొక్క పేరు పెట్టుకొన్నారు. హిందువులు పురాణము లను, వేదములను తయారు చేసుకోగా, క్రైస్తవులు ఏసు జీవితమునకు ముందు వెనుక ఆదికాండము, అంత్యకాండము అనునవి వ్రాసుకొన్నారు. ముస్లీమ్‌లలోనికి వస్తే ప్రవక్త చనిపోయిన తర్వాత వంద సంవత్సరముల నుండి రెండు వందల సంవత్సరములవరకు ఆరుమంది పండితులు

హదీసులను వ్రాశారు. అందులో ఇద్దరు 1) బుఖారి, 2) ముస్లీమ్ గార్లు వ్రాసిన హదీసులే ఎక్కువ ప్రచారములో ఉన్నాయి. హిందూ మతములో భగవంతుడయిన కృష్ణుడు చెప్పిన భగవద్గీతకు మనిషి అయిన వ్యాసుడు చెప్పిన వేద, పురాణములకు ఏమాత్రము సంబంధముండదు. వేదములలో, పురాణములలో జ్ఞానము, ధర్మము, దేవుడు అను పదములు ఉపయోగించ బడినా అందులోని విషయములు దేవునికి, దేవుని ధర్మమునకు ఏమాత్రము సంబంధముండవు. అట్లే బైబిలు విషయానికి వస్తే అందులో ఏసు చెప్పిన జ్ఞానము మాత్రము నాలుగు సువార్తలుగాయున్నది. మిగతాదంతా వేరు పేరుమీదయున్నా, ఏసు చెప్పిన జ్ఞానముతో సంబంధము ఉండు లాగున వ్రాసినా, ఏసు మాటలతో అవి కలువవు. ఏసు మాటలకు సరి తూగవు. ఇకపోతే ముస్లీమ్‌ల విషయానికి వస్తే దేవుడు ప్రత్యేకముగా జిబ్రయేల్ ద్వారా అంతిమ దైవగ్రంథమును ఇస్తే అది చాలదని ప్రత్యేకముగా ప్రవక్త పేరు చెప్పి, ప్రవక్తకు తెలియకుండా, ప్రవక్త ఆజ్ఞ లేకుండా, ప్రవక్త లేని సమయములో ఇవన్నియూ ప్రవక్తగారు చెప్పినవే యని హదీసుల పేరుతో గ్రంథమును వ్రాసుకొన్నారు. ఈనాడు ఖుర్‌ఆన్ కంటే హదీసులే ఎక్కువగా చదివి షరియత్ అను సాంప్రదాయముతో ఖుర్‌ఆన్ వాక్యమును కూడా లెక్కచేయకున్నారు. ఈ విధముగా మూడు మతముల వారు వారివారి దైవ గ్రంథములను వదలి సాంప్రదాయ గ్రంథములను అనుసరించడము వలన దైవజ్ఞానమునకు దూరమైనారని తెలియుచున్నది.

మనిషికి రెండు రకముల ధనములు కలవు. అందులో ఒకటి ప్రపంచ ధనము, రెండవది పరమాత్మ జ్ఞానధనము. ప్రపంచ ధనము స్థూలమైనది, పరమాత్మ జ్ఞానధనము సూక్ష్మమైనది. మనిషివద్ద కనిపించు ప్రపంచ ధనము ఎంతయున్నా తనవద్ద ధనము లేదని, పేదవానివలె

www.thraithashakam.org

మాట్లాడు మనిషి, తనవద్ద కోట్ల ధనమున్నా ఏమాత్రము లేదని చెప్పుకొను మనిషి, జ్ఞానధనము యొక్క విషయములో విచిత్రముగా ప్రవర్తించు చున్నాడు. తనవద్ద ఏమాత్రము జ్ఞానము లేకున్నా, జ్ఞానధనము లేకున్నా ఎంతో ధనమున్న వానిలాగా, ఎంతో జ్ఞానసంపన్నునిలాగా బయటికి చెప్పు కొనుచుండును. ఉన్న డబ్బును లేదని చెప్పడము, లేని జ్ఞానధనమును ఉ న్నదని చెప్పుకోవడము మనిషికి వెన్నతో పెట్టిన విద్యలాగా అలవాటై పోయినది. ఇది ఒక మతమునందే కాదు, మనిషి అయిన ప్రతి మతస్థుడు జ్ఞానహీనుడైనా జ్ఞానసంపన్నుడినని చెప్పుకోవడము జరుగుచున్నది. హిందువులకు భగవద్గీత జ్ఞానము తెలియకున్నా అన్యదేవతారాధన చేయు వ్యక్తి "నేను జ్ఞానిని, జ్ఞాన సంపన్నుడిని" అని చెప్పుకొనును. అలాగే ఏసు చెప్పిన వాక్యములకు భావము తెలియని క్రైస్తవుడు ఆదికాండమును చదివి 'నేను జ్ఞానిని, నాకు జ్ఞానము తెలుసు' అంటున్నాడు. ఇస్లామ్ మతములోనికి వస్తే నాలుగు హదీసులు, రెండు షరియత్‌లు తెలిస్తే చాలు 'నేను జ్ఞానిని' అంటున్నాడు. నాకు ఖుర్‌ఆన్ గ్రంథములోని జ్ఞానము ఎంతవరకు తెలియును అని ఆలోచించలేకపోవుచున్నాడు. పైగా 'హదీసులు తెలిస్తే చాలు ఖుర్‌ఆన్ తెలియకున్నా ఫరవాలేదు' అంటున్నాడు. 'ఖుర్‌ఆన్‌కంటే ఎక్కువగా తెలియవలసినది హదీసులనే' అని చెప్పు కొంటున్నాడు.

ఈ విధముగాయున్న ముస్లీమ్‌లకు ఖుర్‌ఆన్ జ్ఞానము తెలియకుండా పోయినది. ముస్లీమ్ అయినందుకు 'జీవితాంతము దేవునికి విధేయునిగా వుండి, చివరివరకు నమాజ్ చేయాలని' అంటున్నాడు. ముస్లీమ్ యొక్క పని అంతే అయితే దేవుడు జిబ్రయేల్ చేత 23 సంవత్సరములు ప్రవక్తగారికి జ్ఞానవాక్యములను చెప్పవలసిన అవసరమేలేదు కదా! "నేను చెప్పు జ్ఞానము సమస్త మానవాళికి అని చెప్పినా, అందులో ప్రత్యేకించి ముస్లీమ్‌లు

ఖుర్ఆన్ తమ గ్రంథమని చెప్పుకొంటున్నా, అందులోని జ్ఞానమును తెలియక పోతే దేవుడు జ్ఞానమును ఖుర్ఆన్ గ్రంథరూపములో ముస్లీమ్‌లకు ఇచ్చి ప్రయోజనము లేదని చెప్పవచ్చును.

ఖుర్ఆన్ జ్ఞానమును మేము సంపూర్ణముగా తెలుసుకొన్నాము అను వారిని **సూరా 6, ఆయత్ 91** యొక్క వివరమును అడిగితే ఏమాత్రము చెప్పలేరు. అలాగే అక్కడేయున్న **95వ ఆయత్** (వాక్యము)ను గురించి అడిగితే చెప్పలేము అనకుండా ఏదో ఒకటి చెప్పి ఇంతే కదా! అంటున్నారు. దేవుడు ఖుర్ఆన్ గ్రంథములో తన జ్ఞానమును ఎంతో ఉన్నతముగా చెప్పియుంటే దానిని ఏమాత్రము తెలియకపోగా 'కాకి రెట్టవేసింది, గుర్రము మూత్రము పోసింది' అను సమాధానము చెప్పుచున్నారు. **"సజీవమునుండి నిర్జీవమైనది వస్తుంది"** అను 95వ వాక్యమునకు 'కాకి, గుర్రము సజీవమైనవి రెట్ట, మూత్రము నిర్జీవమైనవి కదా!' అని అంటున్నారు. దేవుడు ఆత్మ జ్ఞానమును చెప్పితే, దానిని దేనికీ ఉపయోగపడని ప్రపంచ విషయములను చెప్పి 'ఇదే అర్థము' అంటున్నారు. ఇటువంటి సమాధానములను చెప్పి తాను ఖుర్ఆన్ విషయము ఏమీ తెలియనివాడనని బయటపడినా, "మా జ్ఞానము మాకు తెలుసు మీకేమి తెలుసు?" అని బుకాయిస్తున్నారు. ఏమాత్రము జ్ఞానధనము లేనివాడు నేను జ్ఞానధనములో మిక్కిలి సంపన్నుడనని చెప్పినట్లున్నది. దేవుని జ్ఞానము ఎంతో గొప్పది. అందువలన **దేవుని జ్ఞానమును దేవుడు చెప్పితేనే తెలియగలమని దేవుడే చెప్పాడు.**

ప్రతి మనిషి ప్రాథమికముగా చిన్నవయస్సులోనే మొదట తన తల్లిని, తర్వాత తండ్రిని తెలియును. కొంత వయస్సు వచ్చిన తర్వాత మిగతా విషయములను తెలియగలుగును. ప్రతి మనిషి తన జీవితములో

మొదట తనవారిని గుర్తించగలిగి తర్వాత తనకు సంబంధించిన విషయము లను గుర్తించగలుగును. అలాగే మనిషి ఆధ్యాత్మిక జీవనములో మొదట ప్రకృతిని తర్వాత పరమాత్మను తెలియవలెను. ఇంకా వివరముగా అర్థము కావాలంటే ఒక ఉదాహరణను చెప్పుకొందాము. ఒక ఉత్తరమును (జాబును) వ్రాసి పంపితే దానికి **ఫ్రమ్ అడ్రస్** (From Address), **టు అడ్రస్** (To Address) ఉంటాయి. అనగా ఎక్కడినుండి పంపుచున్నామో, ఎక్కడికి పంపుచున్నామో రెండు అడ్రస్‌లు వ్రాయుటకు ఉత్తరము మీద సూచనలుండును. వ్రాసి పంపిన జాబు ఎక్కడికి చేరవలసినది, ఎక్కడినుండి పంపినది ఉండుట వలన, ఒకవేళ ఆ ఉత్తరము చేరవలసిన చోటికి చేరకపోతే తిరిగి పంపిన చోటికే, పంపిన వానికే వచ్చి చేరును. అందులో పంపిన వారి అడ్రసు లేకపోతే తిరిగి అది పంపిన వారికి చేరదు. ముఖ్యమైన విషయమైతే అది చేరినట్లు తెలియుటకు తప్పనిసరిగా పంపిన వారి అడ్రస్ వ్రాసి పంపుట అందరికీ తెలిసిన విషయమే.

ఒక ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకొన్నప్పుడు తప్పనిసరిగా ఎవరికి ఉద్యోగము కావలసియుందో వాని చిరునామా వ్రాసి పంపుతాము. అలా దరఖాస్తు పంపువాని అడ్రస్ వ్రాయకపోతే, దరఖాస్తు చేయువానికి వాని అడ్రస్ వానికి తెలియకపోతే, దరఖాస్తు చేసి ప్రయోజనముండదు. ఒకవేళ ఉద్యోగము వచ్చినా అది ఎవరికి? అనునది ప్రశ్నార్థకమగును. జీవితములో బ్రతుకుతెరువుకు కావలసిన చిన్న ఉద్యోగమునకు కూడా నీవు ఎవరో, నీవు ఎక్కడున్నావో, నీవు ఏమి చేయుచున్నావో, నీవు ఏ పేరుతోయున్నావో, నీవు ఎవరి కొడుకువో, నీ పొడవెంతో, నీ బరువెంతో, నీ వయసెంతో, నీ తల్లితండ్రులెవరు, నీ పుట్టిన తేదీ, నీ కులమేదో, నీ మతమేదో, నీకున్న పని అనుభవమెంతో, నీ ప్రస్తుత చిరునామా ఏదో, నీ

శాశ్విత చిరునామా ఏదో, నీవు ఏమి చదివావో, ఎంతవరకు చదువు కున్నావో, ఎక్కడ చదువుకున్నావో, చదివిన చదువులో ప్రావీణ్యత ఎంతో, నీకున్న ప్రత్యేక నైపుణ్యములేవో, ఆరోగ్యస్థితి, అనారోగ్యస్థితి మొదలగు ఎన్నో వివరములు వ్రాయవలసియుండును. ఒక పదివేల రూపాయల జీతముగల ఉద్యోగమునకే ఇంత వివరము నీకు తెలిసియుండి వ్రాసి పంపాలి. అలాంటప్పుడు పెద్ద ఉద్యోగమయిన మోక్షము కొరకు ప్రయత్నము చేయునప్పుడు **"మోక్షము"** అను ఉద్యోగము (పై యోగము) కొరకు ప్రయత్నించు ప్రతి ఒక్కడు తెలుసుకోవలసినది దేవున్ని అయినా, ముందు నీ విషయము నీకు తెలిసియుండాలి. ఉద్+యోగము=ఉద్యోగము అని కలదు. ఉద్ అనగా 'పైనగలదని', యోగమనగా 'కలయిక' అని అర్థము గలదు. దీనిప్రకారము "ఉద్యోగము" అనగా "పైనగల దానితో కలియుటకు" అని అర్థము. **మనిషి జీవితములో నిజమైన ఉద్యోగము, చివరికి పొందవలసిన ఉద్యోగము దైవములో చేరిపోవడమే.** అందువలన మోక్షము కొరకు ప్రయత్నించువాడు నిజమైన ఉద్యోగము (మోక్షము) కొరకు ప్రయత్నించినట్లేయగును. నేడు భూమిమీదగల జ్ఞానులందరూ దేవున్ని తెలియాలను ఉద్దేశ్యముతోనే దేవుని జ్ఞానమును తెలియుటకు ప్రయత్నించు చున్నారు.

దేవుని జ్ఞానమును తెలియుటకు ప్రయత్నించువారందరూ మొదట 'తమ అడ్రస్‌ను తాము తెలిసియుండాలి' అన్నట్లు ప్రతి మనిషి అనగా ఏ మతస్థుడయినా గానీ, ముందు తాను ఎవరు? తాను ఎక్కడినుండి వచ్చి పుట్టాను? ఇక్కడే ఎందుకు పుట్టాను? పురుషునిగానే లేక స్త్రీగానే ఎందుకు పుట్టాను? చనిపోయిన తర్వాత ఎక్కడికి పోతాను? నిజమైన తల్లితండ్రులు ఎవరు? నా అసలు పేరు ఏది? నా అసలు అడ్రస్ ఏది? నేను అవిటి

వాడినా కాదా? ఇలా ఎన్నో తనకు సంబంధించిన విషయములకే తాను జవాబు తెలిసియుండి అప్పుడు దేవుని కొరకు అర్థించాలి. నీ ఫ్రమ్ అడ్రస్ (From Address) అంతా తెలిసియుంటే దేవుని టు అడ్రస్ (To Address) ఏదో వెదకుటకు ప్రయత్నించ వచ్చును. ఫ్రమ్ (From) అడ్రస్ లేనివానికి టు (To) అడ్రస్‌తో పనే లేదు.

'సృష్టికర్త'ను విభజించి చూస్తే అందులో 'సృష్టి' మరియు 'కర్త' అను రెండు పదములు గలవు. సృష్టికర్తను తెలియాలని చెప్పు మనిషి సృష్టిని వదలివేసి, కర్తను మాత్రము తెలియుటకు ప్రయత్నిస్తే, అతడు సృష్టికర్తను తెలిసినవాడు కాదు. ఇక్కడ అసలు విషయానికి వస్తే ప్రతి ముస్లీమ్ "నేను సృష్టికర్తకు విధేయుడనైయున్నాను" అని అంటున్నాడు. అయితే అతనికి సృష్టిని గురించి ఏమీ తెలియదు, దాని కర్తను గురించి ఎలా తెలియగలడు? అందువలన నోటితో చెప్పునది ఆచరణలో లేదని చెప్పవచ్చును. ఇక్కడ కొందరు ముస్లీమ్‌లు ఒక ప్రశ్నను అడుగవచ్చును. "మాకు సృష్టితో పనిలేదు దానికర్త అయిన దేవునితోనే మాకు పని. ఆయన్నే మేము ఆరాధింతుము" అని అడుగవచ్చును. దానికి మా జవాబు ఈ విధముగాకలదు. సృష్టికర్త అను పదములో రెండు శబ్దములు కలవని చెప్పుకొన్నాము కదా! అందులో సృష్టి అనునది స్థూలముగాయున్నది. సృష్టికి కర్తగాయున్నవాడు దేవుడు మాత్రము సూక్ష్మముగాయున్నాడు. ప్రస్తుతానికి మనిషి అయిన హిందువుగానీ, ముస్లీమ్‌గానీ స్థూలముగా యున్నాడు. స్థూలముగాయున్న మనిషి సూక్ష్మముగా యున్న దేవున్ని ఆరాధించాలి. ఒక ముస్లీమ్ స్థూలముగా కనిపించే శరీరముతోయుండి, కనిపించని దేవున్ని ప్రార్థిస్తూ స్థూలముగా యున్న సృష్టితో నాకు పనిలేదు, సూక్ష్మముగాయున్న దేవునితోనే నాకు పని అంటే నీది 'ఫ్రమ్ అడ్రస్‌లేని

జాబు' అగును. ఆరాధింపబడేవాడు సూక్ష్మమయిన దేవుడే అయినా, ఆరాధించేవాడు స్థూలముగానున్న సృష్ఠిలోని ఒక భాగమే అని మరచి పోకూడదు. సృష్ఠిని తెలియకుండా దానికర్తను మాత్రము ఆరాధిస్తానంటే దేవుడు కూడా ఒప్పుకోడు.

ఎందుకు ఒప్పుకోడు? అని మీరు అనుకోవచ్చును. దానికి మా జవాబు ఏమనగా! కనిపించే తల్లితండ్రులను చూచి నాకు తండ్రే ముఖ్యమైన వాడు. రేపు తండ్రి ఆస్తినే నేను అనుభవిస్తాను. అందువలన తల్లితో నాకు పనిలేదు, తండ్రితో మాత్రమే నాకు పని. నేను తల్లిని పోషించను, తండ్రిని మాత్రము పోషిస్తాను అని అంటే ఏ తండ్రీ ఒప్పుకోడు. నీవు నాకు ఒక్కనికే పుట్టావా? మా ఇద్దరికీ పుట్టావు కదా! నిన్ను కనింది నీ తల్లే, నీవు చూచింది ముందు నీ తల్లినే, తర్వాత నన్ను చూచావు. నీ తండ్రి ఎవరో తెలియాలంటే నీ తల్లి ద్వారానే నీకు తెలియాలి. నీ తల్లి నేను కలిసి కాపురము చేసియుంటే నీవు, నీకంటే ముందు పుట్టినవారు, నీకంటే వెనుక పుట్టినవారు పుట్టారు. మా ఇద్దరి ప్రమేయము లేనిది మీరు లేరు. అటువంటి మమ్ములను నీవు విడదీయగలవా, నీవు నన్ను మ్రొక్కు, నన్నే ఆరాధించు అయితే నీ తల్లి ద్వారానే నీవు నన్ను మ్రొక్కాలి. నన్ను మ్రొక్కిన వాడు తల్లిని మ్రొక్కకపోయినా ఫరవాలేదు. నేను మ్రొక్కించుకొనే దానికే యున్నాను. నీ తల్లి అయిన ప్రకృతి లేక సృష్ఠి మ్రొక్కించే దానికేయుంది. తండ్రిని ఇలా గౌరవించాలని, తండ్రిని ఇలా ఆరాధించాలని తన బిడ్డకు తల్లే నేర్పుచున్నది. అందువలన **తల్లి అయిన ప్రకృతి సహకారము లేనిదే ఎవడుగానీ తండ్రి అయిన దేవున్ని ఆరాధించలేడు మరియు తెలియలేడు.**

మేము ప్రకృతిని (సృష్ఠిని) ఆరాధించమని చెప్పలేదు. ప్రకృతి సహకారముతో పరమాత్మయిన దేవున్ని (అల్లాహ్‌ను) ఆరాధించమని చెప్పుచున్నాము. ఎందుకనగా నీవు దేవున్ని ఆరాధించవలసినది నీ మనస్సుతో, నీ బుద్ధితో, మనస్సు దేవున్ని జ్ఞాపకము చేయనిదే, బుద్ధి దేవున్ని గురించి యోచించనిదే, ఎవడుగానీ దేవున్ని ఆరాధించలేడు. శరీరములో ముఖ్యపాత్ర పోషించు మనస్సు, బుద్ధి రెండూ నీ శరీరములోని భాగములే, అనగా సృష్ఠిలోని భాగములే. ప్రకృతిలోని ఆకాశము, గాలి రెండూ కలిసి మనస్సు తయారయినది. అలాగే ఆకాశము, అగ్ని రెండూ కలిసి బుద్ధి తయారయినది. 1) ఆకాశము+గాలి=మనస్సు, 2) ఆకాశము+అగ్ని= బుద్ధి. ఆకాశము, గాలి, అగ్ని ఈ మూడుతో తయారయిన బుద్ధి, మనస్సు అందరి శరీరములలో ఉన్నవి. ఏ ముస్లీమ్ అయినా వాని బుద్ధితోనూ, మనస్సుతోనూ కాకుండా దేవున్ని ఆరాధించ గలడా? బుద్ధి, మనస్సు లేనివాడు దేవున్నిగానీ, దేవుని జ్ఞానమునుగానీ తెలియగలడా? తెలియలేడని చెప్పవచ్చును. ఇది నేను చెప్పుమాట కాదు ఖుర్ఆన్ గ్రంథములో **"ఆలి ఇమ్రాన్"** అను మూడవ సూరాలో ఏడవ ఆయత్‌నందు **"బుద్ధి, శ్రద్ధగలవాడు మాత్రమే దేవుని జ్ఞానమును గ్రహించగలడని కలదు."** ఈ వాక్యమునుబట్టి దేవుడు స్వయముగా జ్ఞానమును తెలియజెప్పినా అది నీలోని ప్రకృతి సహాయము లేనిది నీకు తెలియదని చెప్పుచున్నాము.

ఇక్కడ కొందరికి ఒక ప్రశ్న వచ్చి ఇలా అడుగవచ్చును. దేవున్ని ఆరాధించే దానికి మనస్సు, బుద్ధి అవసరము అను మాట సత్యమైనదే. అయితే మనస్సు, బుద్ధి యొక్క సహకారమును మనిషి ఎలా పొందాలో మాకు తెలియదు. ప్రకృతి యొక్క సహాయమును మేము ఎలా పొందాలి?

అని అడుగవచ్చును. దానికి మా జవాబు ఇలా కలదు. సూక్ష్మమైన దేవున్ని తెలియుటకు స్థూలమైన ప్రకృతి సహాయము తప్పని సరియైనప్పుడు ప్రకృతికి నమూనాగాయున్న దానిని గౌరవించితే ప్రకృతిని గౌరవించి నట్లగును. భూమిమీద ప్రకృతికి నమూనాగా స్త్రీని, పరమాత్మకు (దేవునికి) నమూనాగా పురుషున్ని దేవుడే తయారు చేసి ప్రకృతి పరమాత్మలకు జగతిలోని జీవరాసులు పుట్టుచున్నవని తెలియునట్లు, స్త్రీ పురుషులకు సంతతి కలుగునట్లు చేశాడు. మనిషికి కావలసినది ప్రకృతి యొక్క సహకారము, కావున ప్రకృతికి నమూనాగా (గుర్తుగా) యున్న స్త్రీని గౌరవించితే ప్రకృతిని గౌరవించినట్లగునని పెద్దలు తలచి సమాజములో స్త్రీని గౌరవముగా చూడుటకు మొదలు పెట్టారు. స్త్రీని గౌరవించుటలో భాగముగా **"ఇంటికి దీపము ఇల్లాలే"** యను నానుడిని ఉంచారు. స్త్రీని గౌరవించవలెనని భావితరాలకు కూడా తెలియులాగున శాశ్వితముగా ఒక పద్ధతిని ఏర్పరచారు. ఆ పద్ధతి ప్రకారము ముందు స్త్రీని చెప్పి తర్వాత పురుషున్ని చెప్పునట్లు చేశారు. అందులోని భాగముగా మొదట ప్రకృతిని తర్వాత పరమాత్మను అందరూ ఉచ్ఛరించునట్లు **"సృష్ఠికర్త"** అను పేరును చెప్పడము జరిగినది. **"సృష్ఠికర్త అను శబ్దములో సృష్ఠి ప్రకృతికాగా, కర్త పరమాత్మయనీ"** తెలియవలెను. దీనిప్రకారమే ప్రకృతి పురుషులని చెప్పారు. ఇక్కడ ప్రకృతిని ముందు చెప్పి వెనుక పురుషున్ని (దేవున్ని) చెప్పడమైనది.

ప్రపంచములో ఎక్కడ స్త్రీ పురుషులను పిలిచినా ముందు స్త్రీని తర్వాత పురుషున్ని పిలుచునట్లు శాసనము చేశారు. ఆ శాసనము దేవుడే మనుషుల చేత చేయించుట వలన అది శాశ్వితముగా నిలిచిపోయినది. ఈ విధానము తెలియని వాడు కూడా తనకు తెలియకనే ముందు స్త్రీ

పేరు చెప్పి తర్వాత పురుషున్ని చెప్పడము జరుగుచున్నది. అలా పిలువబడు చున్న వాటిలో కొన్నిటిని ఇక్కడ గుర్తు చేసుకొందాము. తల్లి తండ్రి = ముందు స్త్రీ అయిన తల్లి చెప్పబడి తర్వాత పురుషుడయిన తండ్రి చెప్ప బడినాడు. పార్వతీ పరమేశ్వరుడు, లక్ష్మీ నారాయణ, సీతా రాముడు, గోపీ కృష్ణ, భార్య భర్త, ఆలు మగలు ఈ విధముగా ఎన్నో పదములు ఉండడమేకాక పెళ్ళి అయిన స్త్రీని ముందు ఆమె పేరును చెప్పి తర్వాత భర్త పేరు చెప్పడము జరుగుచున్నది. జమున అనే స్త్రీ, కాంతారావు అనే పేరుగల వ్యక్తిని పెళ్ళి చేసుకొన్న తర్వాత ఆమె తన పేరు జమున అని చెప్పక 'జమున కాంతారావు' అంటున్నది. జమున తర్వాతే కాంతారావు అన్నట్లున్నది కదా! ప్రకృతి తర్వాతే పురుషుడన్నట్లు ఈ వాక్యములున్నవి. ఇవన్నీ చూచిన తర్వాత ఇంగిత జ్ఞానమున్న ప్రతి ఒక్కడూ స్త్రీని గౌరవించాలనుకొనును. మాకు తెలిసిన వరకూ నేడు సమాజములో స్త్రీలు అణచివేతకు గురియగుచున్నారు. అంతేకాక స్త్రీలను ఆటబొమ్మల లాగా, ఆహ్లాదవస్తువులలాగా చూస్తున్నారు. దీనితో ప్రకృతికి కోపము వచ్చి మనుషులకు జ్ఞానమే తెలియకుండా పోయినది. స్త్రీని గౌరవించని వారు ఎప్పటికీ జ్ఞానములో ముందుకు పోలేరు. అందువలన స్త్రీలు ఎక్కువగా అణచివేతకు గురి అయిన ముస్లీమ్ సమాజములో, ముస్లీమ్‌లందరికీ అంతిమ దైవగ్రంథములోని దేవుని జ్ఞానము తెలియుటకు, ముస్లీమ్‌లందరూ దైవమార్గములో ముందుకు పోవుటకు, ప్రకృతి సహకారమును ఆశించి, దానికి అనుగుణముగా ప్రకృతికి నమూనాగా యున్న స్త్రీలచేతనే దేవుని జ్ఞానమును చెప్పించాలనుకొన్నాము. మా కోర్కెను నెరవేర్చుటకు 33 సంవత్సరముల వయస్సున్న సామాన్య ముస్లీమ్ మహిళతో తన జ్ఞానమును వ్రాయించి, నేను అనుకుంటే ఏమయినా చేయగలనని దేవుడు నిరూపించు కొన్నాడు. **"అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు"** అను

www.thraithashakam.org

గ్రంథమును ఎంతో జ్ఞాన అనుభవమున్న వారు వ్రాసినట్లు, మొదటిమారు ఏ అనుభవము లేని ఆడకూతురు వ్రాసిందంటే ఎవరూ నమ్మలేరు. కొన్ని సందర్భములలో ఆమె వ్రాసిన వ్రాతకు మేము ఎంతో ఆశ్చర్యపోయాము. స్త్రీలు అణచి వేతకు ఎక్కువగా గురి అయిన ముస్లీమ్ సమాజములోని ఒక స్త్రీ, దేవుడు అన్ని మతములకు సంబంధించినవాడనీ, దేవున్ని ఒక మతమునకు పరిమితి చేయకుండా, ఖుర్ఆన్‌లోని వాక్యములనే వివరిస్తూ వ్రాసిన విధానము ముస్లీమ్ సమాజములోని స్త్రీలందరూ గర్వించదగ్గ విషయము. ఒక ముస్లీమ్ సమాజ స్త్రీలకే కాదు ప్రపంచములోని స్త్రీలందరికీ, 'మేము ఎంతటి జ్ఞానమునయినా చెప్పగలము' అను ధైర్యమును కలుగజేయును. షేక్ షమీరాలాగా స్త్రీలందరూ జ్ఞానమార్గములో ముందుకు పోవాలని, వారి సహకారముతోనే పురుషులందరూ దైవమును చేరగలరని ఆశిస్తూ ముగిస్తున్నాము.

ఇట్లు

# యోగీశ్వర్

**ఒక విషయమును సమర్థించుటకు శాస్త్రము ఎంత అవసరమో, అట్లే ఒక విషయమును ఖండించుటకు శాస్త్రము అంతే అవసరమగును.**

**అసత్యమును వేయిమంది చెప్పినా అది సత్యము కాదు,**
**సత్యమును వేయిమంది కాదనినా అది అసత్యము కాదు.**

**ఎక్కడ సంశయమున్నదో అక్కడ జ్ఞానము లేనట్లే,**
**ఎక్కడ జ్ఞానమున్నదో అక్కడ సంశయము లేనట్లే.**

www.thraithashakam.org